# వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

గురువారం 2, నవంబర్ 2023 | 16 పేజీలు




## కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలి

**మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు**



*ప్రభాతవార్తప్రతినిధి- హన్మకొండ:* కార్యకర్తలు సమన్వయంతో పనిచేసి బిఆర్‌ఎస్ పార్టీ జెండాను ఎగుర వేయాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. బుధ వారం మండలంలోని మహబూ బ్‌నగర్, గణేష్‌కుంటతండా, రాగన్నగూడెం, సన్నూరు, వెంకటేశ్వరపల్లి...

16లో..

## ఎన్నికల నేపథ్యంలో మావోయిస్టులపై...

# ప్రత్యేక నిఘా

**-గ్రేహౌండ్స్ అడిషనల్ డీజీ విజయ్ కుమార్**





వివరాలు 2లో..


*ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి*

**అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో మావోయిస్టులపై ప్రత్యేక నిఘా కొనసాగించి, ఎన్నికలను అవంతరాలు లేకుండా, ప్రశాం తంగా నిర్వ హించా లని గ్రేహౌండ్స్ అడిష నల్ డీజీ విజయ్ కుమార్ ఏపిఎస్ పేర్కొన్నారు. బుధవారం జయశంకర్ భూపా లపల్లి జిల్లా కేంద్రంలోని కేటిపిపీ గెస్ట్ హౌజ్‌లో జయశంకర్ భూపాలపల్లి, ములుగు జిల్లాల ఎస్పీలు కిరణ్ ఖరే, గౌష్ ఆలంతో పాటు ఇరు జిల్లాల మావోయిస్ట్ ప్రభావిత ప్రాంతాల పోలీస్ అధి కారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు.**

ఈసందర్భంగా భూపాలపల్లి, ములుగు జిల్లాలో నెలకొన్న పరిస్థితి గురించి ఎస్పీలు కిరణ్ ఖరే, గౌస్ ఆలం అదనపు డీజీ, ఐజీలకు వివరించారు. అనంతరం అదనపు డీజీ విజయ్ కుమార్ మాట్లాడుతూ..మావోయిస్టులపై నిరంతరం నిఘా పెట్టి, సరిహద్దు రాష్ట్రాల అధికారులతో సమాచార మార్పిడి చేసుకోవాలని అన్నారు. తద్వారా మావోయిస్టులు హింసాత్మక ఘటనలకు పాల్పడకుండా కట్టడి చేయవచ్చని, ప్రశాంతంగా ఎన్నికల నిర్వహణ జరిగేలా చేయవచ్చని పేర్కొన్నారు. ప్రభావిత ప్రాంతంలో కూంబింగ్ నిర్వహించాలని, పోలీసులతో నిరంతర తనిఖీ చేపట్టాలన్నారు. అలాగే మావోయిస్ట్ టార్గెట్లకు రక్షణ కల్పించాలని అన్నారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల వద్ద అదనపు బలగాలను ఏర్పాటు చేసి పటిష్ట భద్రతా చర్యలు చేపట్టాలన్నారు. నామినేషన్ నుంచి మొదలు పోలింగ్ అయ్యే వరకు ఎక్కడ ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా అప్రమత్తంగా విధులు ఉండాలని, కేంద్ర పాలమెంటరీ దళాలను ఉపయోగించి పటిష్ట భద్రత చేపట్టాలని అదనపు డీజీ అన్నారు. ఎస్ఐబి ఐజి ప్రభాకర్ రావు మాట్లాడుతూ..మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల పోలింగ్ కేంద్రాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ఎన్నికల నేపథ్యంలో మావోయిస్టుల కదలికలపై తీసుకోవాల్సి న ముందస్తు చర్యల గురించి వివరించారు. ఈసమావేశంలో జయశంకర్ భూపాలపల్లి, ములుగు జిల్లాల ఎస్పీలు కిరణ్ ఖరే, గౌస్ ఆలం, ములుగు, భూపాలపల్లి ఓఎస్‌డి అశోక్ కుమార్, ఏటురునాగారం ఏఎస్‌పి సంకీర్త్, ఎస్ఐబి...

- ఖరారైన కాంగ్రెస్ అగ్రనేత పర్యటన
- ఏర్పాట్లలో నిమగ్నమైన కాంగ్రెస్ నేతలు

2లో..



# అంబట్‌పల్లికి నేడు రాహుల్ గాంధీ రాక

*కాటారం, నవంబర్ 1, ప్రభాతవార్త*

**జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలంలోని అంబట్‌పల్లిలో కాంగ్రెస్ అగ్రనేత పర్యటన ఖరారు అయ్యింది. అంబట్ గ్రామంలో నిర్వహించే మహిళా సాధికారత కార్యక్రమంలో రాహూల్..**

గాంధీ పాల్గొని ప్రసగించనున్నట్లు సమాచారం. దీంతో కాంగ్రెస్ నాయకులు ఏర్పాట్లు చేయడంతో పాటు మహిళలను సమీకరిస్తున్నారు. ఏఐసిసి కార్యదర్శి, మాజీమంత్రి, మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు అంబట్‌పల్లి గ్రామానికి చేరుకొని...

# మండలాన్ని సస్యశ్యామలం చేస్తా

**-ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి ఎమ్మెల్యే సీతక్క**



16లో..

*కన్నాయిగూడెం ప్రభాతవార్త:* కన్నాయి గూడెం మండలంలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే సీతక్క ప్రచారంలో పాల్గొన్నారు. ప్రజలను ఉద్దేశించి ఆమె మాట్లాడుతూ..మండలానికి గోదావరి ద్వారా సాగునీరు అందించి రెండుపంటలే పండే విధంగా చర్యలు తీసుకుంటా మని మండలాన్ని సస్యశ్యామలం చేస్తమని ములుగు

సీతక్క అన్నారు. మంగళవారం సీతక్క కన్నాయిగూడెం మండలంలో వివిధ గ్రామాల్లో పర్యటించి గ్రామాల్లో పర్యటించి హస్తం గుర్తుకే ఓటేయ్యాలని ప్రజలకు సూచించారు. భూపతిపూర్, గూరేవుల, ముప్పనపల్లి గ్రామాల బిఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. అలాగే కన్నాయిగూడెం మండల కేంద్రంలో కన్నాయిగూడెం కాంగ్రెస్ పార్టీ మండల కార్యాలయాన్ని సీతక్క చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అప్సరపాషా, మండల ఇంచార్జి

# నామినేషన్ ప్రక్రియ సజావుగా సాగేందుకు చర్యలు



౯వ పేజీలో...

# పోస్టల్ బ్యాలెట్ ప్రతిపాదనలు సకాలంలో సమర్పించాలి



2లో..

**-జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి భవేష్ మిశ్రా**

**-పోస్టల్ బ్యాలెట్ అంశంపై సమావేశం నిర్వహించిన కలెక్టర్**

*ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి*

అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో విధులు నిర్వహించే అధికారులు సిబ్బంది అత్యవసర సేవ విభాగంలో విధులలో ఉన్న సిబ్బందికి పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు వినియోగించుకునేందుకు ప్రతిపాదనలు సకాలంలో

# నిజ నిర్ధారణలు తేల్చేదెవరు

**-నిండు ప్రాణాన్ని బలికొన్న నకిలీ డాక్టర్**
**-వాస్తవాలను కప్పిపుచ్చేందుకు పెద్ద మనుషుల ప్రయత్నం**
**-చికిత్సకు హరుడూ కాదంటున్న జిల్లా వైద్యశాఖ అధికారి**

*గోవిందరావుపేట ప్రభాతవార్త:*

మండలం లోని దుంపలగూడెం గ్రామ పంచాయితీకి చెందిన మేడ శ్రీనిధి(20) గత నెల 11తేదీన నీరసంగా ఉందని కుటుంబ సభ్యులకు చెప్పడంతో, స్థానికంగా కొద్ది రోజులుగా ఆర్ఎంపీ చికిత్స చేస్తున్న కందాల ఉపేందర్ రెడ్డి అనే వ్యక్తికి చెప్పగా ఐవి ఇంక్షన్లు ఇవ్వడం, ఇంజక్షన్‌లో ఏవేవో మరికొన్ని ఇంజక్షన్లు కలపడంతో, యువతికి విపరీతమై చలి రావడం జరిగింది. తిరిగి మరో ఇంజక్షన్ వేయడంతో వెంటనే మల మూత్ర విసర్జన కావడం పల్స్ పడిపోవడంతో, స్థానికంగా ఉన్న మరో వైద్యుని దగ్గరికి తీసకువెళ్లగా వెంటనే వరంగల్‌కి తరలించాలి అని సూచించడంతో కుటుంబ సభ్యుల ఆజారా ఆస్పత్రికి తీసకు వెళ్లగా చికిత్స ప్రారంభించే సమయానికే ఆమె మృతి చెందిందని చెప్పగా మృతురాలిని తీసుకొని కటుంబ సభ్యులు పోస్టుమార్టం చేయిండానికి ప్రయత్నం చేస్తున్న క్రమంలో స్థానిక ఉపసర్పంచ్ కట్ల జానార్ధన్ రెడ్డి మీకు న్యాయం చేస్తామని కేసులు పెట్టుకుంటే



మీకు న్యాయం జరగదని, బాధలో ఉన్న కుటుంబానికి మోసపూరిత మాటలు చెప్పి పోస్టుమార్టం జరపకుండా దహన సంస్కారాలు చేయించారు. అనంతరం పెద్ద మనుషుల సమక్షంలో పంచాయితీ పెట్టి వారి ఆస్తులు వారికే పంచి అర్హతలు లేకుండా చేయడానికి ప్రయ త్నించిన కట్ల జనార్ధన్ రెడ్డిపై మరియు అర్హతలేకుండా చికిత్స చేసి మేడ శ్రీనిధి మరణానికి నకిలి డాక్టర్ ఉపేందర్ రెడ్డిలపై విచారణ జరిపి మృతురాలి కుటుంబానికి న్యాయం చేయాలని, ఇకనైనా అధికారులువెంటనే స్పందిచి, శ్రీనిధి మరణంపై వాస్తవాలను వెలికి తీయాలని ప్రజలు కోరుతున్నారు.

# వెంకటాపూర్‌లో బడే నాగజ్యోతి విస్తృత ప్రచారం

**నాగజ్యోతికి ఊరూర ప్రజల బ్రహ్మరథం**
**గంపోని పల్లెలో 50 మంది బిఆర్ఎస్‌లో చేరిక**
**కేసిఆర్ హ్యాట్రిక్ సాధించి సిఎం అవడం ఖాయం**
**చేసిన అభివృద్ధిని చూసి బిఆర్ఎస్ కు ఓటేయండి**
**తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి ప్రధాత సిఎం కేసిఆర్**
**బిఆర్ఎస్ ములుగు ఎమ్మెల్యే అభ్యర్ధి బడే నాగజ్యోతి**

*వెంకటాపూర్, నవంబర్ 1, ప్రభాతవార్త :*

బిఆర్ఎస్ ములుగు ఎమ్మెలే య్ అభ్యర్థి బడే నాగజ్యోతి వెంకటాపూర్ మండలంలో బుధవారం వి స్తృత ప్రచారం నిర్వహించారు. ఆయా గ్రామాల్లో ప్రజలు నాగజ్యోతికి కోలాటం, డప్పు చప్పుళ్ళతో స్వాగతం పలికారు. మండలంలోని నల్లగుంట, లక్ష్మీదేవిపేట, నర్సింగాపూర్, లక్ష్మీపురం, గంపోనిపల్లె, బూర్గుపేట, అడవిరంగాపురం తదితర గ్రామాల్లో నాగజ్యోతి ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా నాగజ్యోతి మాట్లాడుతూ వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి తనను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ నెత్తుటి రాజకీయం చేస్తున్న కాంగ్రెస్ పార్టీని తరిమి కొడదామని అన్నారు. సిఎం కేసిఆర్ మెధాశక్తితో చెపట్టిన సంక్షేమ పథకాల అభివృద్ధితో తెలంగాణ రాష్ట్రం బీజేపీ కాంగ్రెస్ పాలిత రాష్ట్రాలను వెనక్కి నెట్టి దేశంలోనే అగ్రగామిగా నిలిచారని ఆమె తెలిపారు. 75 ఏళ్ల దేశాన్ని పాలించిన కాంగ్రెస్, బిజెపి లు అభివృద్ధిలో నడుపడం చేతకాలేదని ఆమె ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చి గ్యారంటీ లేని స్కీములను ప్రజలు నమ్మరని, వచ్చే ఎన్నికలో బిజెపి, కాంగ్రెస్ పార్టీలు భూ స్థాపితం కావడం ఖాయమని తెలిపారు. కేసిఆర్ 9 ఏళ్ల పాలనలో చేసిన అభివృద్ధే బిఆర్ఎస్ పార్టీని భారీ మెజార్టీతో గెలిపించి, మూడవసారి కేసిఆర్‌ను గద్దెనెక్కిస్తారని నాగజ్యోతి అన్నారు. ములుగు ప్రాంతంపై కేసిఆర్ దృష్టి పెట్టి చేసిన అభివృద్ధిని చూస్తున్న ప్రజలు తనను 50 వేల మెజార్టీతో గెలిపిస్తారని ధీమా వ్యక్తం చేశారు. తమ తల్లిదండ్రులు పేదల కోసం ఉద్యమం చేరి తమ ప్రాణాలర్పించారని, నేను సైతం కష్టసుఖాలు అనుభవించిన దానిని, కష్టం విలువ తెలుసనని తెలిపారు. తనను ఎమ్మెల్యేగా గెలిపిస్తే ప్రజలకు అందుబాటులో ఉండి సేవ చేస్తానని, సిఎం కేసిఆర్ ఆశీర్వాదంతో ములుగును మరింత అభివృద్ధి పథంలో నడిపిస్తానని నాగజ్యోతి వివరించారు. కాగా నల్లగుంట గ్రామ పరిధి గంపోని పల్లె గ్రామంలో



కాంగ్రెస్ పార్టీ నుండి 50 మంది, ఒక వార్డు మెంబర్ భారాస పార్టీలో చేరగా, వారికి బడే నాగజ్యోతి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మండల ఎన్నికల ఇంచార్జీ సాంబారి సమ్మారావు, మండల పార్టీ అధ్యక్షులు లింగాల రమణా రెడ్డి, జడ్పీటీసీ గై రుద్రమ దేవి అశోక్, మాజీ మండల అధ్యక్షులు పోరిక హర్జీ నాయక్, డిసిసిబి డైరెక్టర్ మాడుగుల రమేష్, సీనియర్ నాయకులు మల్క రమేష్, ఎస్సీ సెల్ రామిండ్ల రాజేందర్, మాజీ మండల అధ్యక్షులు అబ్బ గోపాల్ రెడ్డి, చంటి భద్రయ్య, వెంకటాపూర్ సర్పంచ్ మేడబోయిన అశోక్, పట్టణ అధ్యక్షులు నర్ర భద్రయ్య, నల్లగుంట సర్పంచ్ మందల సుచరిత శ్రీధర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ జనగాం రవీందర్, గ్రామ కమిటీ అధ్యక్షులు సాద రమేష్, మండల కో ఆప్షన్ సభ్యులు జహీర్ పాషా, రామప్ప పరిరక్షణ సమితి అధ్యక్షులు ఆకిరెడ్డి రామ్మోహన్ రావు, లక్ష్మీదేవిపేట సర్పంచ్ గట్టు కుమారస్వామి, గ్రామ కమిటీ అధ్యక్షులు గట్టు శ్రీనివాస్, మేడారం ట్రస్టు బోర్డు డైరెక్టర్ తండ రమేష్, మండల అధికార ప్రతినిధి ముడిగె రాజ్ కుమార్, జాగృతి నాయకులు అంతటి రాము, సీనియర్ నాయకులు భాషబోయిన పోశాలు, మండల మహిళ అధ్ యక్షురాలు పుల్లి బాయి, ఆత్మ డైరెక్టర్ చీకుర్తి మధు యాదవ్, ఎంపీటీసీలు కందారపు మధూకర్, జిముడ రాజు, బొచ్చు సమ్మయ్య, గోవింద్ రాజ్ కుమార్, అస్లాం పాషా వకులాబరం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## నామినేషన్ల స్వీకరణకు ఏర్పాట్లుపూర్తిచేసి

# ఆర్వోలు సిద్దంగా ఉండాలి

**-జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య**

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*

నామినేషన్ల స్వీకరణకు ఏర్పాట్లుపూర్తిచేసి ఆర్వోలు సిద్దంగా ఉండాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య సూచించారు. బుధవారం కలెక్టరేట్ నుంచి జిల్లాలోని జనగామ,స్టేషన్‌ఘన్‌పూర్, పాలకుర్తి రిటర్నింగ్ అధికారులతో తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల నిర్వహణ, నామినేషన్ల స్వీకరణ తదితర అంశాలపై టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ జిల్లాలో మూడు నియోజకవర్గాల పరిధిలో రిటర్నింగ్ అధికారుల కార్యాలయాలలో నవంబరు 3నుంచి నామినేషన్ల స్వీకరణ ప్రారంభం కానున్న నేపథ్యంలో కావాల్సిన ఏర్పాట్లు పూర్తి చేసి చెక్‌లిస్టు ప్రకారం అన్ని భద్రత ఏర్పాట్లు చేయాలని, ఆర్వోల కార్యాల యానికి వందమీటర్ల దూరంలో నిబంధనల ప్రకారం చర్యలు తీసుకో వా లన్నారు.



నామినేషన్లు వేసే అభ్యర్థులకు ఎన్నికల సంఘం సూచనల మేరకు బ్యాంకు వివరాలు సమర్పించి చెక్‌లిస్ట్ ప్రకారం ఏర్పాట్లు చేయాలన్నారు. పోస్టల్ బ్యాలెట్ పంపిణీ, స్వీకరణ తదితర అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. రిటర్నింగ్ అధికారుల కార్యాలయం నుంచి జిల్లా ఎన్నికల అధికారి కార్యాలయంకు రోజువారినివేదికలు పంపుటకు ప్రత్యేక అధికారిని నియమించాలన్నారు. టెలీకాన్ఫరెన్స్‌లో ఎన్నికల నోడల్ అధికారులు రంగాచారి, హుస్సేన్, చంద్రశేఖర్, ఇస్మాయిల్, ఎలక్షన్ సూపరింటెండెంట్ శ్రీనివాస్, కలెక్టరేట్ ఏవో రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# అంబట్‌పల్లికి నేడు రాహూల్ గాంధీ రాక..

*మొదటి పేజీ తరువాయి :*

నాయకులు ఏర్పాట్లు చేయడంతో పాటు మహిళలను సమీకరిస్తున్నారు. ఏఐసిసి కార్యదర్శి, మాజీమంత్రి, మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు అంబట్‌పల్లి గ్రామానికి చేరుకొని ఏర్పాట్లలో నిమగ్నమై పోయారు. హెలికాప్టర్ ద్వారా రాహూల్ గాంధీతో పాటు టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి, తదితర నేతలు కూడా వచ్చే అవకాశాలు ఉన్నట్లు సమాచారం. కాగా నేడు ఉదయం 7:30కి రాహూల్ గాంధీ పాల్గొనే కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు కాంగ్రెస్ పార్టీ మహదేవపూర్ మండల అధ్యక్షుడు అక్బర్ ఖాన్ తెలిపారు.

## పశ్చిమ నియోజకవర్గాన్ని ప్రశాంత వాతావరణంలో అభివృద్ధిచేసే బాధ్యత బిజెపిది

**-ఇక్కడి పాలకులు ప్రజలను ఒక ఓటు బ్యాంకుగా మాత్రమే చూశారు**
**-నగరంలో అభివృద్ధి శూన్యం**

*ప్రభాతవార్త- బాలసుముద్రం:*



వరంగల్ పశ్చిమ నియోజకవర్గ భారతీయ జనతా పార్టీ ఎమ్మెల్యేగా మీ ముందుకు వస్తున్నా నాకు ఒక్కసారి అవకాశం ఇచ్చి ఆశీర్వదించాలని నగరంలో ఒక ప్రశాంతమైన వాతావరణంలో అభివృద్ధి చేస్తాని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి రావు పద్మ అన్నారు. అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం ఉదయం 50వ డివిజన్ పరిధిలోని పోస్టల్ కాలనీ, జులైవాడ, సాయంత్రం 63వ డివిజన్ పరిధిలోని విష్ణుపురి, విద్యాసాగర్, మహంకాళి ఆలయం వీధి, వడ్డెరబస్తి, ఎఆర్ఆర్ నగర్ ప్రాంతాలలో వరంగల్ పశ్చిమ నియోజకవర్గ బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి రావు పద్మ ఇంటింటికి తిరుగుతూ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ యొక్క ప్రచార కార్యక్రమంలో బిజెపి నాయకులు కొలను సంతోష్‌రెడ్డి, దేశిని సదానందంగౌడ్, కందగట్ల సత్యనారాయణ, నానునాయక్, గైనేని రాజన్, రావుల కిషన్, బైరి శ్రావణ్, భరత్‌గౌడ్, రవీందర్‌రెడ్డి, విజయలక్ష్మి, మంజులరెడ్డి, మహేందర్‌రెడ్డి, యుగేందర్, గొర్రె రాజు, నవీన్, కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

## పోస్టల్ బ్యాలెట్ ప్రతిపాదనలు

# సకాలంలో సమర్పించాలి

*మొదటి పేజీ తరువాయి :*

అత్యవసర సేవ విభాగంలో విధులలో ఉన్న సిబ్బందికి పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు వినియోగించుకునేందుకు ప్రతిపాదనలు సకాలంలో సమర్పించాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి భవేష్ మిశ్రా అన్నారు. బుధవారం సమీకృత కలెక్టరేట్‌లోని మినీ సమావేశ మందిరంలో జిల్లా ఎన్నికల అధికారి భవేష్ మిశ్రా పోస్టల్ బ్యాలెట్ అంశంపై సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ..ప్రజా ప్రాతినిధ్య చట్టం సెక్షన్ 60ప్రకారం నిర్దేశిత వర్గాలకు(ప్రత్యక్షంగా ఓటు వేయడానికి వీలులేని వారికి మాత్రమే) పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు వినియోగించుకునే అవకాశం ఎన్నికల కమీషన్ కల్పించిందని అన్నారు. అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల విధులలో ఉండే అధికారులు సిబ్బందికి, భారత ఎన్నికల కమీషన్ గుర్తించిన 13రకాల అత్యవసర సేవలు రంగాలకు చెందిన సిబ్బందికి పోస్టల్ బ్యాలెట్ సదుపాయం కల్పించడం జరుగుతుందని అన్నారు. ఫుడ్ కార్పోరేషన్ ఆఫ్ ఇండియా, ఇండియా రైల్వేస్, ఆర్టీసీ ప్రెస్ ఇన్ఫర్మేషన్, దూరదర్శన్ ఆల్ ఇండియా రేడియో, విద్యుత్ శాఖ, వైద్య ఆరోగ్య శాఖ, బిఎస్ఎన్ఎల్, మీడియా, ఫైర్ సర్వీసెస్ మొదలగు అత్యవసర సేవా రంగాలకు చెందిన విధులు నిర్వహించే అభ్యర్థులకు పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం కల్పించాలని అన్నారు. పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు వినియోగించుకునే వారు పోలింగ్‌కు పది రోజుల ముందు ఫామ్ 12ద్వారా రిటర్నింగ్ అధికారికి సమాచారం అందించాలన్నారు. ఎన్నికల పోలింగ్ విధులలో పాల్గొనే పోలింగ్ అధికారి ప్రిసైడింగ్ అధికారి ఎన్నికల సిబ్బంది పోస్టల్ బ్యాలెట్ ఓటు హక్కు వినియోగించుకోవాలన్నారు. అత్యవసర సేవ విభాగాలకు చెందిన వారు ఎన్నికల నోటిఫికేషన్ విడుదలైన ఐదు రోజుల్లోపు ఫార్మ్ 12డి సమర్పించి పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం పొందాలని కలెక్టర్ తెలిపారు. విధులలో ఉన్న సిబ్బందికి మాత్రమే పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం కల్పించడం జరుగుతుందని, ఈఅంశాన్ని పరిగణలోకి తీసుకొని అధికారులు సంబంధిత పోస్టల్ బ్యాలెట్ ప్రతిపాదనలు సకాలంలో సమర్పించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఈసమావేశంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, భూపాలపల్లి ఆర్డీఓ రమాదేవి, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల నేపథ్యంలో మావోయిస్టులపై ప్రత్యేక నిఘా

*మొదటి పేజీ తరువాయి :*

ఎస్ఐబి ఓఎస్‌డి దయానంద్ రెడ్డి, డిఎస్పీలు అడ్లూరి రాములు, గడ్డం రామ్మోహన్ రెడ్డి, సంపత్ రావు, ఇరు జిల్లాల పోలీసు అధికారులు పాల్గొన్నారు.

# నీళ్ల గాబులో పడి చిన్నారి మృతి



**గూడూరు, నవంబర్ 1, ప్రభాతవార్త**

ఇంటి ఆవరణలో ఆడుకుంటూ ప్రమాద వశాత్తు నీళ్ల గాబు(సంప్)లో పడి చిన్నారి మృతి చెందిన విషాద సంఘటన గూడూరు శివారు కలకత్తతండాలో బుధవారం జరిగింది. తండా వాసులు తెలిపిన ప్రకారం వివరాలిలా ఉన్నాయి. కలకత్తతండాకు చెందిన వాంకుడోతు సురేష్, స్నేహల కుమారుడు వేదాంత్ (2) ఇంటి ఆవరణలో ఉన్న నీళ్ల గాబు (సంప్)లో పడి మృతి చెందాడు. ఇంటి ప్రాంగణంలో ఆడుకుంటూ ఉన్న క్రమంలో నీళ్ల గాబు వైపు వెళ్లిన వేదాంత్ అందులో పడిపోయాడు. ఇంట్లో తన నెలల పాపకు పాలిస్తున్న తల్లి స్నేహ ఇంటి ఆవరణలో ఆడుకుంటున్న కొడుకు వేదాంత్ కోసం బయటకొచ్చి చూసే సరికి నీళ్ల సంప్‌లో పడి ఉండడంతో రోదిస్తూ చిన్నారిని బయటకు తీసారు. అప్పటికే కొన ఊపిరితో ఉన్న వేదాంత్‌ను వెంటనే గూడూరు ఆసుపత్రికి తరలించి చికిత్స అందించే లోపునే బాబు మృతి చెందినట్లు తండావాసులు తెలిపారు.

# గుడుంబా స్థావరాలపై దాడులు



**ఖానాపురం, నవంబర్ 1, ప్రభాతవార్త**

మండలంలోని బోటిమీదితండా గ్రామంలో ఎక్సైజ్ పోలిసుల ఆధ్వర్యంలో దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో రెండువేల లీటర్ల గుడుంబా తయారు చేసే పానకాన్ని ధ్వంసం చేశారు. దాడులకు పాల్పడిన వారిపై కేసు నమోదు చేశారు. ఈ దాడుల్లో ఎస్ఐ మాధవ్, ఎక్సైజ్ సిఐ నరేష్‌రెడ్డి, సిబ్బంది మహేందర్, రమేష్, ఎర్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే



**నెక్కొండ, నవంబర్ 1, ప్రభాతవార్త**

మండలంలోని అమీన్‌పేట ఎంపిటిసి బాదావత్ దస్రునాయక్ తండ్రి బాదావత్ మోతియానాయక్ అనారోగ్యంతో మృతిచెందగా ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి అతని భౌతికకాయాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళ్లర్పించారు. ఆయన వెంట ఎంపిపి రమేష్, జడ్పిటిసి హరికిషన్, కొమ్ము రమేష్‌యాదవ్, గ్రామ పార్టీ అధ్యక్షులు చిలువేరు దయాకర్, ఉపసర్పంచ్ చిలుపూరి ఎల్లయ్య, నకిరకంటి యాకయ్య, గై శోభన్‌బాబు, రాగిరి యాకయ్య, క్లస్టర్ బాధ్యులు గ్రామ పార్టీ నాయకులు, ఇతర ప్రజాప్రతినిదులు తదితరులు ఉన్నారు.

## విద్యుద్ఘాతంతో రైతు మృతి



**గంగారం, నవంబర్ 1, ప్రభాతవార్త**

మండలంలోని కామారం గ్రామానికి చెందిన రైతు పెనక శంకర్‌రావు (54) తన పొలం వద్ద విద్యుద్ఘాతానికి గురై మృతి చెందిన సంఘటన మంగళవారం రాత్రి జరిగింది. గ్రామస్తులు తెలిపిన ప్రకారం వివరాలిలా ఉన్నాయి. రైతు శంకర్‌రావు గ్రామ శివారులోని పాత చెరువు నీటిని విద్యుత్ మోటారుతో తన పొలానికి పారించుకునేందుకు మంగళవారం రాత్రి ఇంటి నుండి వెళ్లాడు. బుధవారం ఉదయం వరకు కూడా శంకర్‌రావు ఇంటికి తిరిగి రాకపోవడంతో అనుమానించిన కుటుంబ సభ్యులు పొలం వద్దకు వెళ్లి చూడగా ఆయన అక్కడ మృతి చెంది ఉండడాన్ని గుర్తించారు. ఈ సంఘటనతో గ్రామంలో విషాదం అలుముకుంది. ఇదిలా ఉండగా శంకర్‌రావు భార్య పుష్పలత ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ దిలీప్ తెలిపారు. మృతుడికి ఇద్దరు కూతుళ్లు, ఒక కుమారుడు ఉన్నట్లు తెలిపారు.

# పెద్ది ఆధ్వర్యంలో బిఆర్ఎస్‌లో చేరిక



**ఖానాపురం, నవంబర్ 1, ప్రభాతవార్త**

మండలంలోని దర్శరావుపేట గ్రామం నుండి కాంగ్రెస్ పార్టీకి చెందిన ముఖ్య నాయకులతో పాటు 20 కుటుంబాలు బుదవారం బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పెద్ది సుదర్శన్‌రెడ్డి సమక్షంలో పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారిని పెద్ది కండువా కప్పి పార్టీలోకి సదరంగా ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారు ముదురు కుమారస్వామి, కొనకటి దేవేందర్‌రెడ్డి, శీలం రాములు, తీగల దేవేందర్‌రావు, ఒంగపండ్ల వెంకన్న, మద్దికుంట్ల రమేష్, అలువాల కొమ్మాలు, అలువాల సతీష్, అలువాల రంజిత్, రాసాల బయ్యాలు, కత్తుల అనిల్, కోరె మోహన్, ఆర్మాల ఎల్లస్వామి, బైకాని సాంబరాజు తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బత్తిని శ్రీనివాస్‌గౌడ్, వెన్ను పూర్ణచందర్, మేకల కుమారస్వామి, మేడి సమ్మయ్య, వెన్ను సమ్మయ్య, కత్తుల వెంకటేశ్వర్‌రావు, సొరపు నవీన్, పోతరాజు కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శిగా విజయరామరాజు



**చెన్నారావుపేట, నవంబర్ 1, ప్రభాతవార్త**

బిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శిగా హంస విజయరామరాజు నియమితులయ్యారు. ఈ మేరకు రాష్ట్ర రైతు బంధు డైరెక్టర్ మండల ఎన్నికల ఇంచార్జి రాయిడి రవీందర్‌రెడ్డి బుధవారం నియామకపత్రాలు అందించారు. ఈ సందర్భంగా విజయరామరాజు మాట్లాడుతూ తనపై నమ్మకంతో ప్రధాన కార్యదర్శిగా నియమించడం పట్ల ఆయన ఎమ్మెల్యేకు మండల నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. అందరి సహకారంతో పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. ఎన్నికల్లో ఎమ్మెల్యే పెద్ది తెలిపే లక్ష్యంగా పనిచేస్తామన్నారు. చెన్నారావుపేట మండలం సీనియర్ నాయకులు బాల్నె వెంకనన, మండల రైతు బంధు సమితి బుర్రి తిరుపతి, మాజీ ఎంపిపి జక్కా అశోక్, మండల యూత్ కన్వీనర్ కేతిడి వీరారెడ్డి, మాజీ జడ్పిటిసి రామ్‌రెడ్డి, వరంగల్ జిల్లా రైతుమందు సమితి డైరెక్టర్ తూటి శ్రీను, చెన్నారావుపేట సర్పంచ్ కుండె మల్లయ్య, జడ్పి కోఆప్షన్ సభ్యులు ఎండి.రఫి, గ్రామ ఎలక్షన్ కమిషనర్ కుసుమ నరేందర్, గ్రామ పార్టీ అధ్యక్షుడు కందకట్ల సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు

## 10వ వార్డులో బిఆర్ఎస్ ఇంటింటి ప్రచారం



**నర్సంపేట, నవంబర్ 1, ప్రభాతవార్త**

10వ వార్డులో బిఆర్ఎస్ ఇంటింటి ప్రచారం బిఆర్ఎస్ నాయకులు నిర్వహించారు. నర్సంపేట అభివృద్ధి ధ్యేయంగా ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని చెప్పి 10వ వార్డులోని ఇంటింటా జోరుగా ప్రచారం నిర్వహించిన కౌన్సిలర్ నాగెల్లి పద్మ ప్రసాద్, బిఆర్ఎస్ నాయకులు రాయుడి రవీందర్ రెడ్డి మరియు వార్డులోని ముఖ్య నాయకులు కేసిఆర్ పథకాలే తెలంగాణ ప్రజలకు శ్రీరామ రక్ష అని చెప్పి రానున్న రోజుల్లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసే కేసీఆర్ ఇచ్చినటువంటి పథకాలతో పాటుగా ఈ సారి అందించే అటువంటి మ్యానిఫెస్టోను ప్రతి ఇంటికి చేర్చుకుంటూ ప్రతి ఒక్కరికి తెలియచేస్తూ వారిని తప్పకుండా ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డికి మద్దతు తెలిపి ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ముఖ్య నాయకులు ఎదురబోయిన రామస్వామి, మామిడాల భిక్షపతి, పస్తం ఎల్లస్వామి, పస్తం కృష్ణ, దోనాల రవి, పస్తం హనుమంతు, పస్తం రాము, గ్యార శ్రీకాంత్, నాడెం ఇందిరా, కొమ్ము స్వరుప, మద్దెల రాజు, శ్రీరామోజు రాము, కదారి బాలరాజు, కదారి నగేష్, ప్రతికంటం మహేష్, కుమారస్వామి, అరపెల్లి కిరణ్, మారపెల్లి అశోక్ పస్తం ఆకాష్, శీలం రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ గూటికి చేరిన గుండ్రపల్లి బిఆర్ఎస్ నాయకులు



**నెక్కొండ, నవంబర్ 1, ప్రభాతవార్త**

మండలంలోని గుండ్రపల్లి గ్రామానికి చెందిన పలువురు బిఆర్ఎస్ పార్టీ నాయకుడు నేడు ఆ పార్టీకి రాజీనామా చేసి నర్సంపేట కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి దొంతి మాధవరెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. చేరిన వారిలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఈరపాక ఐలయ్య, ముత్యాల బబ్లూలు ఉన్నారు. ఈకార్యక్రమంలో నర్సంపేట పిసిసి సభ్యులు సొంటిరెడ్డి రంజిత్‌రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి రావుల హరీష్‌రెడ్డి, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బండి శివకుమార్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు రావుల మహిపాల్‌రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు బోళ్ల శివకుమార్, గ్రామ బీసీ సెల్ అధ్యక్షులు దొంగల వేణు, నూతనంగా పార్టీలోకి విచ్చేసిన వారిని ఆహ్వానించి శుభాకాంక్షలు తెలిపారు.

## స్తంభం తొలగించకుండానే రోడ్డు నిర్మాణం

**-పొంచి ఉన్న ప్రమాదం పట్టించుకొని అధికారులు**



**చెన్నారావుపేట, నవంబర్ 1, ప్రభాతవార్త**

మధ్యలో ఉన్నటువంటి విద్యుత్ స్తంభం తొలగించకుండానే సీసీ రోడ్డు నిర్మాణం చేస్తుండగా ప్రమాదం పొంచి ఉన్న సంఘటన మండలంలోని ఉప్పరపల్లి గ్రామంలో నెలకొంది. మండలంలోని గ్రామంలో మూడో వార్డులో ఇటీవల పంచాయతీరాజ్ నిధులతో సీసీ రోడ్డు నిర్మాణ పనులు చేపట్టారు. మారిన విద్యుత్ లైన్, రైతులు ఎడ్లబండ్లను తీసుకెళ్లేందుకు ట్రాక్టర్లను తీసుకెళ్లేందుకు అనేక ఇబ్బందులు పడుతున్నారు. ద్విచక్ర వాహనదారులు అనేకమార్లు ఈ స్తంభానికి గుద్దుకొని గాయాలుపాలు అవ్వడం జరిగింది. విద్యుత్ స్తంభంతో ప్రమాదం పొంచి ఉన్న అధికారులు కానీ ప్రజాప్రతినిదులు గాని పట్టించుకోవడం లేదన్నారు.

# సిఎం కేసిఆర్ హ్యాట్రిక్ ఖాయం..!

**-పుట్ట మధు గెలుపుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి**

**-జడ్పీ ఛైర్‌ఫర్సన్ జక్కు శ్రీహర్షిణీ-రాకేషఖ**

**-మండలంలో బిఆర్‌ఎస్ విస్తృత ప్రచారం**



**కాటారం, నవంబర్ 1, ప్రభాతవార్త**

సిఎం కేసిఆర్ హ్యాట్రిక్ ఖాయమని, మంథని ఎమ్మెల్యేగా పుట్ట మధు గెలిపించుకోవాలని జడ్పీ ఛైర్‌ఫర్సన్ జక్కు శ్రీహర్షిణీ-రాకేష్ అన్నారు. బుధవారం కాటారం మండలంలో బిఆర్‌ఎస్ మేనిఫేస్టోతో బిఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు తోట జనార్ధన్ ఆధ్వర్యంలో ఇంటింటా ప్రచారం నిర్వహించి ప్రజలకు మేనిఫేస్టోలోని హామీలని అవగాహన కల్పించారు. కాటారం మండలకేంద్రంలోని హనుమాన్ ఆలయంలో బిఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు తోట జనార్ధన్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. బిఆర్‌ఎస్ పార్టీ ఎన్నికల మేనిఫేస్టో పత్రాలకు పూజలు చేయించిన అనంతరం మండలంలోని మద్దులపల్లి గ్రామంలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. బిఆర్‌ఎస్ పార్టీ ఎన్నికల మేనిఫేస్టోతో పాటు పుట్ట మధు సొంత మేనిఫేస్టోను ప్రజలకు వివరిస్తూ ఓట్లు అభ్యర్థించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ..అనేక ఏండ్లుగా అబద్దాలతో కాంగ్రెసోళ్లు మోసం చేసి అధికారంలో ఉంటున్నారని, కేవలం ఎన్నికల సమయంలోనే ఓట్ల కోసం వచ్చి ఎన్నికలు అయ్యాక పట్టణాల్లో మకాం పెడుతున్నారని వివరించారు. పట్టణాల్లో ఉండే నాయకులు కావాలా..ప్రజల మధ్యలో ఉండే నాయకుడు కావాలో ప్రజలే నిర్ణయం తీసుకోవాలన్నారు. ఇప్పటికే ఐదేండ్లు ఆలోచించకపోవడంతో అనేక విధాలుగా వెనుకబడి పోయామని, ఓడిపోయినా ఈప్రాంత ప్రజలపై ఉన్న ప్రేమతో పుట్ట మధు ప్రభుత్వ పథకాలు, అభివృద్ధి పనులు పూర్తి చేశారని గుర్తు చేశారు. ఎమ్మెలేయగా పుట్ట మధూకర్ గెలుపుతోనే మన బతుకులు మారుతాయన్నారు. తూర్పు ప్రాంతంలోని అనేక గ్రామాలు అభివృద్ధి చెందాయంటే పుట్ట మధు చొరవతోనే అని గ్రహించాలన్నారు. అనేక ఏండ్లు మన ఓట్లతో గెలిచిన నాయకులు కనీసం మన అవసరాలు తీర్చాలని ఆలోచన చేయలేదని, విద్యా, వైద్యం, రవాణాల వ్యవస్థలను మెరుగుపర్చలేదన్నారు. నాలుగేండ్లు ఎమ్మెల్యేగా అవకాశం కల్పిస్తే పుట్ట మధూకర్ చేసిన అభివృద్ధి, సేవలు మరువులేనివన్నారు. తొమ్మిదేండ్ల కాలంలో ఆనాడు ఎమ్మెల్యేగా ఈనాడు జడ్పీ ఛైర్మన్‌గా పుట్ట మధు ఈప్రాంతంలో చేసిన అభివృద్ధి, పేద వర్గాలను అందించిన సేవలపై ఆలోచన చేయాలన్నారు. భవిష్యత్ తరాలు బాగుపడాలంటే పుట్ట మధు ఎమ్మెల్యేగా రావాలని, రానున్న రోజుల్లో అనేక సేవా కార్యక్రమాలు చేసేందుకు ఏర్పాట్లు చేశారని గుర్తు చేశారు. నాయకుడిగా కాకుండా సేవకుడిగా పని చేసే పుట్ట మధుకు ఓటు వేసి ఆశీర్వదించాలని ప్రజలను అభ్యర్థించారు. ఈకార్యక్రమంలో బిఆర్‌ఎస్ రాష్ట్ర యువజన నాయకులు జక్కు రాకేష్, నియోజకవర్గ యూత్ అధ్యక్షుడు భూపెల్లి రాజు, రైతుబంధు మండల అధ్యక్షుడు కుడుదుల రాజబాపు, మహిళా అధ్యక్షురాలు రత్న సౌజన్య రెడ్డి, యూత్ అధ్యక్షుడు రామిళ్ల కిరణ్, మండల ప్రధాన కార్యదర్శి జోడు శ్రీనివాస్, మహిళా ప్రధాన కార్యదర్శి మమత, ఎస్సీ సెల్ అధ్యక్షుడు పంతకాని సడవలి, పట్టణ అధ్యక్షుడు ఉప్పు సంతోష్, చిదినేపల్లి సర్పంచ్ అంగర్గాం రాజమొగిలి, నాయకులు దబ్బెట రాజేష్, ఊర వెంకటేశ్వర రావు, గాలి సడవలి, ఎల్లయ్య, అయిలి రాజబాపు, కుమ్మరి అశక్, దుర్గారావు, తైనేని సతీష్, మహిళా సీనియర్ నాయకురాలు శ్రీలక్ష్మీ చౌదరి, అయిత శకుంతల, బొల్లం రజిని, వెన్నపురెడ్డి స్వరూప, ఆత్కూరి స్వప్న, వంగల రాజేంద్రచారి, జక్కు శ్రావణ్, బండం లక్ష్మణ్, పసుల శంకర్, ముక్తి తిరుపతి, లింగమూర్తి, చకినాల రాజమౌళి, శంకర్‌తో పాటు బిఆర్‌ఎస్ పార్టీ అన్ని విభాగాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




## కాంగ్రెస్‌లోకి చేరిన బండం వసంతరెడ్డి

**-పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు**

**కాటారం, నవంబర్ 1, ప్రభాతవార్త**



మంథని నియోజకవర్గ బిజేపి నాయకులు బండం వసంతరెడ్డి బుధవారం కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. బిజేపి అధిష్టాన విధివిధానాలు నచ్చకనే బిజేపి పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేసి ఏఐసిసి కార్యదర్శి, మాజీమంత్రి, మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు ప్రకటించారు. వారితో పాటు పలువురు నాయకులు చేరినట్లు తెలిపారు. ఈమేరకు వారికి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి శ్రీధర్‌బాబు సాధరంగా ఆహ్వానించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ..జరుగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం అహర్నిషలు కృషి చేస్తానని తెలిపారు.

## కాంగ్రెస్ పార్టీ పట్టణ ఉపాధ్యక్షునిగా గంట రాజబాబు

**కాటారం, నవంబర్ 1, ప్రభాతవార్త**



ఏఐసిసి కార్యదర్శి, మాజీమంత్రి, మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, శ్రీపాద ట్రస్ట్ ఛైర్మన్ దుద్దిళ్ల శ్రీనుబాబుల ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వేమునూరి ప్రభాకర్ రెడ్డి, కాటారం ఎంపిపి పంతకాని సమ్మయ్య, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు చీమల సందీప్‌తో పాటు ఇతర నాయకుల సూచనల మేరకు కాంగ్రెస్ పార్టీ కాటారం పట్టణ అధ్యక్షునిగా కాటారం మండలకేంద్రానికి చెందిన గంట రాజబాబును నియమిస్తున్నట్లు కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు పసుల మొగిలి తెలిపారు. ఈమేరకు రాజబాపును కాటారంలో పట్టణ ఉపాధ్యక్షునిగా నియమించారు. ఈసందర్భంగా నియామకమైన రాజబాపు మాట్లాడుతూ..నానియామకానికి సహకరించిన వారందరికీ పేరుపేరునా ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు ప్రకటించారు.

## కాంగ్రెస్ పార్టీతోనే అన్ని వర్గాల అభివృద్ధి సాధ్యం..

**-గ్రామాల్లో కాంగ్రెస్ ఆరు గ్యారంటీలపై ముమ్మర ప్రచారం**

**కాటారం, నవంబర్ 1, ప్రభాతవార్త**

అన్ని వర్గాల వారి అభ్యున్నతికి పాటుపడేది కాంగ్రెస్ పార్టీనే అని కాంగ్రెస్ నాయకులు అన్నారు. ఇచ్చిన మాట ప్రకారం తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చింది కాంగ్రెస్ పార్టీనే అని తెలిపారు. బుధవారం కాటారం, దామెరకుంట, జాదరావుపేట, శంకరాంపల్లి, విలాసాగర్ గ్రామాలతో పాటు తదితర గ్రామాల్లో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఇంటింటికి తిరుగుతూ కాంగ్రెస్ పార్టీ సభలో ప్రకటించిన పథకాల గ్యారంటీ కార్డులను పంపిణీ చేస్తూ ప్రజలకు వివరించారు. రాష్ట్రంలోని పేద ప్రజలకు కాంగ్రెస్ పార్టీ ఉంటుందని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లో గ్యారంటీ కార్డులో చెప్పిన ప్రకారంగా హామీలు అన్ని అమలు చేస్తుందని చెప్పారు. ఈకార్యక్రమంలో కాటారం ఎంపిపి పంతకాని సమ్మయ్య, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వేమునూరి ప్రభాకర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ ప్రచార కమిటీ మండల కన్వీనర్ కుంభం రమేష్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ ప్రచార కమిటీ కో-కన్వీనర్, కాటారం ఉపసర్పంచ్ నాయిని శ్రీనివాస్, కొత్తపల్లి, శంకరాంపల్లి సర్పంచ్‌లు అజ్మీర రఘురాం, అంగజాల అశోక్ కుమార్, వైస్ ఎంపిపి చీర్ల తిరుమల-తిరుపతి రెడ్డి, మంత్రి విజయ-రాజు, డిసిసి ఉపాధ్యక్షుడు గద్దె సమ్మిరెడ్డి, డిసిసి ప్రధాన కార్యదర్శులు కుంభం స్వప్న, డాక్టర్ ఎలుబాక సుజాత, రాష్ట్ర మహిళా కార్యదర్శి, మాజీ జడ్పీటీసీ అంగోతు సుగుణ, కాంగ్రెస్ పార్టీ మండల అధికార ప్రతినిధి కొట్టె శ్రీహరి, మహిళా కాంగ్రెస్ మండల అధ్యక్షురాలు జాడీ మహేశ్వరి, మండల ప్రధాన కార్యదర్శి



చీమల రాజు, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు చీమల సందీప్, మాజీ సర్పంచ్‌లు తాళ్ల లక్ష్మీ, బండారి శ్రీధర్, గంగిరెడ్డి లచ్చిరెడ్డి, మాచర్ల రాజు, కొట్టె ప్రభాకర్, తెప్పెల ప్రభాకర్ రెడ్డి, ముస్కుల సురేందర్ రెడ్డి, జాడీ రమేష్, బెల్లంకొండ రామన్న, జియ్యూరి మల్లేష్, బీసుల నర్సయ్య, ఆత్మకూరి కుమార్, చిలువేరి రూపేష్, అజ్మీర శ్రీకాంత్ నాయక్, పసుల మొగిలి, శశీ, మంత్రి నరేష్, కుమ్మరి రమేష్, బొడ్డు రాజశేఖర్, రాజయ్య, మంత్రి సుధాకర్, కాంగ్రెస్ పార్టీ అన్ని విభాగాల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# హత్య రాజకీయాలు కాంగ్రెస్ పార్టీ చరిత్ర కాదు..

**-ఆరు గ్యారంటీలను ప్రజలు బలంగా నమ్ముతున్నారు..**

**-రాష్ట్రంలో అధికారంలోకి రానున్నది కాంగ్రెస్ ప్రభుత్వమే..**

**-కాంగ్రెస్ గెలుపును జీర్ణించుకోలేకనే బిఆర్‌ఎస్, బిజేపి నాటకాలు**

**-కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు ఐత ప్రకాష్ రెడ్డి**



**మల్హర్‌రావు, నవంబర్ 1, ప్రభాతవార్త**

హత్య రాజకీయాలు కాంగ్రెస్ పార్టీ చరిత్ర కాదని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు ఐత ప్రకాష్ రెడ్డి అన్నారు. బుధవారం మండలకేంద్రమైన తాడిచర్లలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బడితల రాజయ్య అధ్యక్షతన ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ నాయకులు మాట్లాడారు. దుబ్బాక బిఆర్‌ఎస్ పార్టీ అభ్యర్థి కొత్త ప్రభాకర్ రెడ్డిపై జరిగిన హత్యయత్నాన్ని కాంగ్రెస్ పార్టీకి ఆపాదించడం సమంజం కాదని, దాడి చేసిన వ్యక్తి బిజేపి కార్యకర్త అని, బిజేపి సభ్యత్వం కలిగిన వ్యక్తి అని బిఆర్‌ఎస్ నాయకులు తెలుసుకోవాలని హితవు పలికారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నడూ కూడా హత్య రాజకీయాలు ప్రోత్సహించాలని చూడలేదన్నారు. అదేవిధంగా డిసిసి అధ్యక్షుడు ఐత ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ..కాంగ్రెస్ పార్టీ విడుదల చేసిన అన్నారు. ఈకార్యక్రమంలో జడ్పీటీజీ ఐత కోమల-రాజిరెడ్డి, ఎంపిపి చింతలపల్లి మల్హర్‌రావు, సింగిల్‌విండో డైరెక్టర్‌లు ఇప్ప మొండయ్య, ఒన్న తిరుపతి రావు, మండల యూత్ అధ్యక్షుడు గడ్డం క్రాంతి, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు రాజసమ్మయ్య, గ్రామశాఖ అధ్యక్షుడు కేసారపు చంద్రయ్య, ఉపసర్పంచ్ ఇందారపు చంద్రయ్య, వార్డు సభ్యులు కుంట సదానందం, గ్రామ యూత్ అధ్యక్షుడు మేనం శ్రీనివాస్, నాయకులు బొబ్బిలి రాజు, తిర్రి సమ్మయ్య గౌడ్, రావుల ఆంజనేయులు, బూడిది రాజసమ్మయ్య, బీర్నేని రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కొమురం భీం 83వ వర్ధంతి వేడుకలు

**కాటారం(మహదేవపూర్), నవం బర్ 1, ప్రభాతవార్త**

మహదేవపూర్ మండలకేంద్రంలో తుడుందెబ్బ జిల్లా అధ్యక్షుడు మడె కుమార్ ఆదివాసీ ఆధ్వర్యంలో కొమురం భీం 83వ వర్ధంతి వేడుకలను నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడారు. జల్ జంగిల్ జమీన్ నినాదంతో పోరాటం కొనసాగించిన కొమురం భీంకు ఘనంగా నివాళులర్పించారు. కొమురం భీం సేవలను కొనియాడారు. ఈకార్యక్రమంలో తుడుందెబ్బ మండల అధ్యక్షుడు కాల్నేని రాములు, రాష్ట్ర ఉపాధ్యక్షులు కార్యదర్శి బచ్చల ఎర్రయ్య, రాంనేని సురేందర్, నాయకపోడ్ సేవా సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు సుంకరి మల్లేష్, జిల్లా నాయకులు బెల్లంకొండ పోచన్న, కోట అశోక్, ఆదివాసీ ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు గుర్సింగ బాపు, తుడుందెబ్బ జిల్లా వర్కింగ్ ప్రసిడెంట్ గిరిగె కిరణ్, మడే సత్యనారాయణ, ఎమ్మార్పిఎస్ మండల అధ్యక్షుడు బెల్లంపల్లి సురేష్, దుర్గయ్య, రామయ్య, ధర్మయ్య, నేతకాని మహర్ నాయకులు గోగుల మధు, తలారి గట్టయ్య, కోట రామయ్య, మాల మహనాడు నాయకులు జీవన్, మధు, రాజబాపు, వివిధ పార్టీ నాయకులు శ్రీమాన్, కోట సమ్మయ్య, రామారావు, జక్కయ్య, ధర్మయ్య, ఆదివాసీ నాయకులు మట్టి సత్యం, వేణు, రాజేందర్, రాము తదితరులు పాల్గొన్నారు.






## ఎన్ఎస్‌యుఐ నాయకులచే ప్రచార కరపత్రం విడుదల



**ఎడ్యుకేషన్ కేయూ, నవంబరు 1 ప్రభాతవార్త :**
కేయూ మొదటి గేటు వద్ద యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో వరంగల్ పశ్చిమ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నాయిని రాజేందర్‌రెడ్డి కరపత్రాన్ని ఎన్ఎస్‌యుఐ నాయకులు విడుదల చేశారు. అనంతరం 54వ డివిజన్‌లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా నాయిని రాజేందర్‌రెడ్డి కుటుంబ సభ్యులు విష్ణువర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడి పది సంవత్సరాలు కావస్తున్నా విద్యార్థులకు నిరుద్యోగులకు రాష్ట్ర ప్రభుత్వం అన్యాయం చేసిందన్నారు. గ్రూప్ 2 అభ్యరిథని ప్రవళిక ఆత్మహత్య చేసుకుని చనిపోతే పట్టించుకోని ప్రభుత్వం తెలంగాణ ప్రజలను ఓటు అడిగే హక్కులేదన్నారు. విద్యార్థులకు ఫీజు రియంబర్స్‌మెంట్, స్కాలర్షిప్ విడుదల చేయకుండా విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతు విద్యార్థుల భవిష్యత్తు కోల్పోయే దిశగా ఈ రాష్ట్ర ప్రభుత్వం అడుగులు వేస్తుందన్నారు. కార్యక్రమంలో వరంగల్ యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ అల్వాల కార్తిక్ జిల్లా ప్రధాన కార్యదర్శిలు భీమ వినయ్‌కుమార్, జన్ను పృధ్వి, పి.అరుణ్‌రెడ్డి, కె.సెహ్వాగ్, యూత్‌కాంగ్రెస్ డివిజన్ అధ్యక్షులు మీర్జా, విద్యార్థులు ఏసుదాసు, నాగరాజు, నవీన్, వినయ్, సుమన్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రొఫెసర్ గాదె దయాకర్‌కు ఘనసన్మానం



**ఎడ్యుకేషన్ కేయూ, నవంబరు 1 ప్రభాతవార్త :**
కేయూ ఐక్య కార్యాచరణ సమితి చైర్మన్ డాక్టర్ తీగల ప్రేమ్‌సుందర్ ఆధ్వర్యంలో ప్రొఫెసర్ గాదె దయాకర్‌కు కేయూ విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో బుధవారం కేయూక్రాస్‌రోడ్డులోని సురభీ బ్యాంకెంట్ హాల్‌లో ఘనసన్మానం నిర్వహించారు. ప్రొఫెసర్ గాదె దయాకర్ టీపీసీసీ ప్రచార కమిటీ రాష్ట్ర కోఆర్డినేటర్‌గా నియమితులైన సందర్భంగా విద్యార్థులు, విద్యార్థి సంఘాల నాయకులు పుష్పగుచ్ఛం అందించి పూలమాలవేసి శాలువా కప్పి ఘనంగా సన్మానించినట్లు తెలిపారు. అనంతరం ప్రొఫెసర్ గాదె దయాకర్ మాట్లాడుతూ విద్యార్థులు, నిరుద్యోగులు గ్రామాలకు తరలి పోలింగ్ శాతాన్ని పెంచాలని, ఒక విద్యార్థి, నిరుద్యోగి వందమంది ఓటర్లను చైతన్యం చేసి ఒక్కరు వందమందితో ఓటు వేయించి ఓటింగ్ శాతాన్ని పెంచాలన్నారు. విద్యార్థి నిరుద్యోగులు కాంగ్రెస్‌పార్టీ ఆరు గ్యారంటీలను ప్రజల్లోకి విస్తృతంగా ప్రచారం చేయాలన్నారు. హస్తం పేదల నేస్తం అని తెలిపారు. ఉన్నత విద్యను విద్యరంగాన్ని నాశనం చేశారని, వచ్చే కాంగ్రెస్ ప్రభుత్వంలో ఉన్నత విద్యకు యూనివర్శిటీలకు పెద్దపీట వేస్తామన్నారు. రాష్ట్రంలో ఉన్న పది యూనివర్శిటీలలో ఖాళీగా ఉన్న టీచింగ్ నాన్‌టీచింగ్ పోస్టులు భర్తీచేస్తామని తెలిపారు. కార్యక్రమంలో కేయూ ఐక్యకార్యాచరణ సమితి నాయకులు గుగులోతు రాజునాయక్, గుండేటి సుమన్, మార్క కిరణ్, వడ్డేపల్లి మధు, ఎండి.పాషా, కేతపాక ప్రసాద్, స్ఫూర్తి, సరిత, స్నేహ, వినయ్, కోటేశ్వర్, రమేష్, క్రాంతి,రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఉద్యమకారులను గుర్తించని కేంద్, రాష్ట్ర ప్రభుత్వాలు

**- సిపిఐ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి**

**ప్రభాతవార్తప్రతినిధి- హన్మకొండ:**
తెలంగాణ ఉద్యమ కళాకారులను గుర్తించని కేంద్ర, రాష్ట్రాలలో అధికారంలో ఉన్న బిజెపి బిఆర్‌ఎస్‌లకు కళాకారులను ఓట్లు అడిగే అర్హత లేదని సిపిఐ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి అన్నారు. బుదవారం హనుమకొండ బాలసముద్రంలో తెలంగాణ ప్రజానాట్యమండలి జిల్లా సమితి సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సిపిఐ జిల్లా కర్రె బిక్షపతి హాజరు కాగా పల్లె రమ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా కర్రె బిక్షపతి, మనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి కొట్టెపాక రవి మాట్లాడుతూ స్వరాష్ట్రం ఏర్పడి తొమ్మిది సంవత్సరాలు గడిచినప్పటికి ఉద్యమంలో వేలాది మంది కళాకారులు కీలక పాత్ర పోషిస్తే నిజమైన కళాకారులను గుర్తించకుండా నడిరోడ్డున కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పడేశాయని, అర్హులైన పేద కళాకారులను గుర్తించకుండా బిఆర్‌ఎస్ ప్రభుత్వం రాష్ట్రంలో అరాకొర ఉద్యోగాలు ఇచ్చి కళాకారులకు అన్యాయం చేసిందని మండిపడ్డారు. అంతేకాకుండా తెలంగాణ ఉద్యమంలో కళాకారులు తిండి లేక సరైన వసతులు, లేకున్నా బస్సుకి లేకున్నా ఊరు గ్రామ గ్రామాన తిరిగి ఎన్నో ధూంధాంలు చేసినప్పటికి నిజమైన కళాకారులను మొండి చేయి చూపిన ప్రభుత్వం ఇప్పటికైనా అర్హులైన పేద కళాకారులకు ఇంటికో ఉద్యోగం పదివేల రూపాయల పింఛను బస్సు పాసులు హెల్త్ కార్డ్సు, ప్రతి మండలంలో ప్రతి జిల్లాలో మినీ రవీంద్ర భారతి, కట్టించి కళాకారులను ప్రోత్సహిచంఆలని, మరుగున పడుతున్న కళారూపాలను వెలికి తీసేలాగా ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని



రానున్న ప్రబుత్వం కళాకారులకు న్యాయం చేస్తది అని హామీ ఇస్తానే ఓట్లు వేస్తాం... లేకుంటే వేయం అని కరాకండిగా తెలిపారు. బిజెపి, బిఆర్‌ఎస్ ప్రభుత్వాలకు ఓటు అడిగే హక్కు లేదని, అదేవిధంగా ఓటు వేయబోమి బహిర్గతంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కళాకారులు గాదె భూశనం, రాజారావు, శిరీష, బైరపాక అనిత, మమత, గట్టయ్య, లింగం సంకిర్త, కోమల తదితరులు ఉన్నారు.

# ఆడబిడ్డగా వస్తున్న ఆదరించండి

**-కాంగ్రెస్ అభ్యర్థి హనుమాన్ల యశస్విని రెడ్డి**

**రాయర్తి, నవంబర్ 1, ప్రభాతవార్త**
పాలకుర్తి నియోజకవర్గ ప్రజలకు సేవ చేసేందుకు ఆడబిడ్డగా మీ ముందుకు వస్తున్న ఆశీర్వదించాలని కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి హనుమాన్ల యశస్వినిరెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని పోతిరెడ్డిపల్లి, వాకందోతుతండా గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆడబడ్డగా మీ ముందుకు వచ్చా ఆశీర్వదించి ఆదరించి గెలిపిస్తే ఐదేళ్లు మీకు అండగా ఉంటానని స్పష్టం చేశారు. దాచుకోవడానికి, దోచుకోవడానికి రాజకీయాల లోకి రాలేదని ప్రజాసేవ చేసేందుకు వచ్చానని తెలిపారు. రాజకీయంలోకి రాకముందే 35 ఏళ్ల క్రితం నుండే అమెరికాలో సంపాదించిన సంపాదనతో ఇక్కడ ప్రజలకు ఎన్నో సేవా కార్యక్రమాలు చేపట్టామని చేసిన సేవలను ప్రజలకు గుర్తు చేశారు. ఆపోహలు వీడాలని, అనుమానాలు వద్దని పాలకుర్తి టికెట్ నాదేనని మన అందరి లక్ష్యం కాంగ్రెస్ గెలుపేనని



పేర్కొన్నారు. పాలకుర్తి నియోజకవర్గ ప్రజలు మార్పు కోరుకుంటున్నారని అన్నారు. మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావుకు చరమగీతం పాడేందుకు ప్రజలు సిద్దంగా ఉండాలని తెలిపారు. కాంగ్రెస్ హయాంలో జరిగిన అభివృద్ధి నులు నేటికి పాలకుర్తి నియోజకవర్గంలో కనిపిస్తున్నాయని, కాంగ్రెస్‌కు అవకాశం ఇస్తే అభివృద్ధి వేగంగా జరుగుతంది హామినిచ్చారు. తెలంగాణరాష్ట్రం ఏర్పాటు చేస్తామని కాంగ్రెస్ చెప్పిందని ఆ మాట నిలబెట్టుకుందన్నారు. ఇప్పుడు తెలంగాణకు ఇచ్చే గ్యారంటీలన్నింటినీ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తొలి రోజు నుంచే అమలు అవుతాయన్నారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో విజయం సాధిస్తామని పిలుపునిచ్చారు. తెలంగాణలో చరిత్ర సృష్టించేందుకు కాంగ్రెస్ సిద్ధమైందని, సబ్బండ వర్గాల సంక్షేమం కోసం ఖమ్మం సభలో డిక్లరేషన్లు చేసిందని గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారంటీ స్కీములతో పార్టీపై ప్రజల్లో ఎంతో భరోసా ఏర్పడిందన్నారు. కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం ప్రతి కార్యకర్త ఒక సైనికునిలాగా పనిచేయాలని కోరారు. అధికార పార్టీ భయభ్రాంతులకు గురి చేసిన బయపడవద్దని మీకు అండగా నేను ఉన్నానని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డ తర్వాత పార్టీలకు అతీంగా అర్హులైన వారందరికి కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీలు అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు జాటోతు హామ్యానాయక్, ఎన్ వెంగళరావు, కుందూరు విక్రమ్‌రెడ్డి, మాచర్ల ప్రభాకర్, సరికొండ కృష్ణారెడ్డి, ముద్రబోయిన వెంకన్న, ఎసిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, ఎనగందుల మురళి, ఉల్లెంగుల నర్సయ్య, జినుగు రత్నాకర్‌రెడ్డి, ఇల్లందుల భగవాన్, చిన్నపాక ఎల్లయ్య, గుగులోతు శ్రీనివాస్, పోతిరెడ్డిపల్లి సర్పంచ్ సమ్మక్క, భాస్కర్, మాదారపు అశోక్, మహేందర్, నరసింహనాయక్, దేవేందర్, పాండు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వంతోనే అభివృద్ధి సాధ్యం




**పర్వతగిరి, నవంబర్ 1, ప్రభాతవార్త**
రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ద్వారానే అభివృద్ధి సాధ్యపడుతుందని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జాటోతు శ్రీనివాస్‌నాయక్ అన్నారు. బుధవారం మండలంలోని చింతనెక్కొండ గ్రామంలో కేఆర్ నాగరాజు ఎన్నికల ప్రచార రథాన్ని ప్రారంభిం చారు. మండలంలోని పలు గ్రామాల్లో పార్టీ అధ్యక్షులు ఆధ్వర్యంలో ఇంటింటికి నాగరాజు హస్తం గుర్తు కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన ఆరు పథకాలను ప్రతి ఇంటికి వెళ్లి ఓటర్లను కలిసి బూత్ కమిటీ కన్వీనర్లు గ్రామ ముఖ్య నాయకులు మండల ముఖ్య నాయకులు, వారి వద్దకు వెళ్లి కాంగ్రెస్ పార్టీ చేయబోయే పనులను ఓటర్లకు వివరించారు. చౌటపల్లి, గోపాలపల్లి, చింతనెక్కొండ, తూర్పుతండా, పర్వతగిరి మండల కేంద్రం, బూరుకుమొడ్ల, మధ్యవాల్య తండా గ్రామాలకు వెళ్లిన మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆయా గ్రామాల నాయకులతో కలిసి కాంగ్రెస్ పార్టీ ఓటు వేయాలని ఓటర్లను కలవడం జరిగింది. ఈ సమావేశంలో శ్రీనివాస్ నాయక్ మాట్లాడుతూ అట్టడుగు వర్గాలకు కాంగ్రెస్ పార్టీ ఎన్నో సంక్షమ్ర పథకాలు తీసుకొచిచ ఇందిరమ్మ రాజ్యంలో బడుగు బలహీన వర్గాలు లబ్ధి పొందాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు అనిల్‌రావు, కిసాన్‌సెల్ మండల అధ్యక్షులు గొడుగు బిక్షపతి, ఎస్టీ సెల్ అధ్యక్షులు భాస్కర్‌నాయక్, పర్వతగిరి టౌన్ అధ్యక్షులు కోసం రామచందర్, ఎంపిటిసి బొట్ల మహేంద్ర, సోమారం ఎంపిటిసి సరోజన లక్ష్మినాయక్, గోపనపల్లి అధ్యక్షులు నాగార్జున, చౌటపల్లి అధ్యక్షులు జనార్ధన్, తూర్పుతండా అధ్యక్షులు తిరుపతి, చింతనెక్కొండ పార్టీ అధ్యక్షులు ఒరుగంటి శ్రీనివాస్, గ్రామ పార్టీ అధ్యక్షులు పంతులు నాయక్, ఉపసర్పంచ్ మన్నెమ్మ, యాకోబునాయక్ తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి ఎర్రబెల్ల సమక్షంలో బిఆర్‌ఎస్‌లో చేరిక

**రాయపర్తి, నవంబర్ 1, ప్రభాతవార్త**
మండలంలోని కొలన్‌పల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు వద్ది బాలరాజ్, వద్ది ఉమా, వద్ది కవిత, వద్ది చందు బుధవారం రాష్ట్ర



పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు సమక్షంలో బిఆర్‌ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి గులాబి కండవాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

# ముగ్ధుంపురంలో ప్రచార కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే

**నర్సంపేట, నవంబర్ 1, ప్రభాతవార్త**

ముగ్ధుంపురం గ్రామంలో ప్రచార కార్యక్రమంలో బుధవారం నర్సంపేట కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మాజీ శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తుక్కుగూడలో విజయభేరి సభలో సోనియా గాంధీ ప్రవేశపెట్టిన 6 గ్యారంటీలు మహాలక్ష్మి మహిళలకు ప్రతి నెల 2500, 500రూ లకే గ్యాస్ సిలిండర్, ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, రైతు భరోసా ప్రతి ఏటా రైతులకు కౌలు రైతులకు ఏకరానికి 15వేల రూపాయలు, వ్యవసాయ కూలీలకు రూ.12వేలు, వరి పంటకు రూ.500 బోనస్, గృహ జ్యోతి ఇల్లు లేని వారికి ఇంటి స్థలం మరియు 5 లక్షలు, ఉద్యమకారులకు 2500 గజాల ఇళ్ల స్థలం, యువ వికాసం విద్యార్థులకు 5 లక్షల విద్యా భరోసా కార్డు, ప్రతి మండలంలో తెలంగాణ ఇంటర్నేషనల్ స్కూల్, చేయూత 4000 నెలవారి పింఛన్, 10 లక్షలు రాజీవ్ ఆరోగ్య శ్రీ, రైతులకు 2 లక్షల రుణమాఫీ, నిరుద్యోగులకు ప్రతి నెల 4 నిరుద్యోగ భృతి కాంగ్రెస్ పార్టీ అమలులోకి వచ్చిన 100 రోజుల్లోనే ఈ పథకాలు అమలు చేస్తామని ఈ వచ్చే ఎన్నికల్లో చేతి గుర్తుకు ఓటు వేసి తనను గెలిపించాలని అన్నారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీకి చెందిన మాజీ ఉపసర్పంచ్ తిరుపతి నాయక్, బిజెపి నాయకులు చల్ల రామచంద్రారెడ్డి, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గుడిపూడి రవీంద్రరావు అలియాస్ కొండల రవిల అధ్వర్యంలో దాదాపుగా ముగ్ధుంపురం గ్రామం నుండి 78 కుటుంబాలు కాంగ్రెస్‌లో చేరారు. ఈ యొక్క ప్రభుత్వంలోని ఎమ్మెల్యే నియంతృత్వ పోకడలకు వ్యతిరేకంగా కాంగ్రెస్ ప్రభుత్వంలో దొంతి మాధవరెడ్డి పాకాల వాగు మీద కోటి 70 లక్షల రైపాయలతో ముగ్ధుంపురం చెరువునకు లిఫ్ట్ ఇరిగేషన్ సాంక్షన్ చేయించడం జరిగిందన్నారు. ఈ యొక్క లిఫ్ట్ దగ్గర చెక్ డ్యామ్ లేకపోవడం వలన గత 2 సంవత్సరాల క్రితం అధికారులు చెక్ డాంనకు ప్రతిపాదనలు పంపగా, ప్రస్తుత ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ఈ యొక్క చెక్ డ్యామ్ ద్వారా నీరు నిల్వ ఉండి నీరు చెరువులోనికి పోతే పంటలు సమృద్ధిగా పండి దొంతి మాధవరెడ్డికి మంచి పేరు వస్తుందని కుటిల బుద్ధితో పెద్ది సుదర్శన్ రెడ్డి చెక్ డ్యామ్‌ను క్యాన్సల్ చేయడం జరిగిందన్నారు. ఇందుకు నిరసనగా రైతులు



దళితులకు మూడు ఎకరాల భూమి ఇస్తానని చెప్పి మోసం చేయడమే కాకుండా దళిత బంధు ఇస్తామని చెప్పి మాయమాటలు చెప్పుకొనుచు ఎన్నికలలో ప్రచారం చేస్తున్నందుకు నిరసనగా దళితులు గొల్ల కురుమల ఆరాధ్య దైవం బీరన్న గుడికి దొంతి మాధవరెడ్డి ఇస్తే, యాదవుల వారికి కమ్యూనిటీ హాలు ఇస్తానని చెప్పగా ఇంతుకు స్థలం లేకపోవడం వలన మా ముగ్ధుంపురం గ్రామానికి చెందిన ప్రముఖ వైద్యులు డాక్టర్ మాహన్ రావు తన తండ్రి పేరు మీద రెండు గుంటల స్థలాన్ని దాతగా ఇవ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ముగ్ధుంపురం గ్రామ పార్టీ అధ్యక్షులు వరంగల్ కుమారస్వామి, ఎంపీటీసీ చీకటి స్వరూప ఓదయ్య గౌడ్, సొసైటీ డైరెక్టర్ ఇస్లావత్ గోపి, వార్డు సభ్యులు వెల్టండి భారతి మధు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



# నర్సంపేట వార్త

## చెరువుల్లో నీళ్లు ఉన్న పంటలు ఎండుతున్న నియోజకవర్గం



**నర్సంపేట, నవంబర్ 1, ప్రభాతవార్త**

వరునుడి ఆశీర్వాదంతో నర్సంపేట నియోజకవర్గంలో చెరువులు నిండిన పంట పొలాలకు నీరు అందక ఎండిపోతున్నాయని నర్సంపేట ముప్సిపాలిటీ ఫ్లోర్ లీడర్ వేముల స్బాయ్య గౌడ్ ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం నర్సంపేట పట్టణంలోని 21, 22, 23 డివిజన్లో గడపగడపకు కాంగ్రెస్ పార్టీ 6 గ్యారంటీల ప్రచారంలో భాగంగా ఓటర్లకు కాంగ్రెస్ పార్టీ పథకాలను తెలియజేస్తూ కాంగ్రెస్ పార్టీ చేతు గుర్తుకు ఓటు వేసి మాధవరెడ్డిని గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా ప్లాస్టర్ ఇంచార్జ్ వేముల సాంబయ్య గౌడ్ మాట్లాడుతూ నర్సంపేట నియోజకవర్గంలో ఇక్క డబుల్ బెడ్ కూమ్ ఇల్లు కూడా కట్టివ్వని బిఆర్ఎస్ నాయకులకు ఓటు అడిగే హక్కు లేదని ప్రజలు డబ్బులు ఇళ్ల ప్రశ్నించాలని కోరారు. దేవుడి కరుణతో చెరువులు నిండి అలుగు పోసిన గత తొమ్మిదేళ్లుగా కాలువల మరమ్మత్తు లేక రంగయ్య చెరువు పాకాల చెరువు కింద జాలబంధం పసునూరు సంఘం కాలువల ఆయకట్టు పొలాలు ఎండిపోతున్నాయని కోట్లాది రూపాయల నిధులు తెచ్చామని పదే పదే జీవో కాపీలు చూపించే నర్సంపేట శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి 9 ఏళ్లలో కాలువల్లో తట్టెడు మట్టి తీయలేదని లైనింగ్ పనులు చేయించలేదు అని గత మూడు సంవత్సరాలుగా పాకాల చెరువు కాలువల చివరి ఆయకట్టు ఎండిపోతుందని అన్నారు. మాటల గ్యారడితో ఓట్లు అడగడానికి డబ్బు సంచులతో బిఆర్ఎస్ నాయకులు వస్తున్నారని ప్రజలు అప్రమత్తంగా ఉండి 30వ తారీఖు చేతి గుర్తుకు ఓటు వేసి దొంతి మాధవ రెడ్డిని అధిక మెజార్టీతో గెలిపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రదాన కార్యదర్శి మాదాసి రవి, ఉపాధ్యక్షులు వేముల సారంగం, మాజీ వార్డు మెంబర్లు గాజుల రమేష్, మెరుగు సాంబయ్య, కార్యదర్శి నాంపల్లి వెంకటేశ్వర్లు గౌడ్, పట్టణ మహిళా అధ్యక్షురాలు నూనె పద్మ, దూడల సాంబయ్య, గొర్రె నవీన్, పెద్దపెల్లి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# 20వ వార్డులో బిఆర్ఎస్ ఇంటింటి ప్రచార కార్యక్రమం

**నర్సంపేట, నవంబర్ 1, ప్రభాతవార్త**

20వ వార్డులో బిఆర్ఎస్ ఇంటింటి ప్రచార కార్యక్రమాన్ని బిఆర్ఎస్ నాయకులు నిర్వహించారు. నర్సంపేట అభివృద్ధి ప్రధాత, శాసన సభ్యులు, నర్సంపేట నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పెద్ది సుదర్శన్ రెడ్డి గెలుపు కోసమై బుధవారం 20వ వార్డు పరిధిలో అసెంబ్లీ ఎన్నికలో భారీ మెజార్టీతో గెలుపొంది, నర్సంపేట గడ్డ మీద మరోసారి గులాబీ జెండా ఎగరవేయుటకై శివాంజనేయ స్వామి దేవాలయం నందు ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించిన అనంతరం మొదటి రోజు ఇంటింటి ప్రచార కార్యక్రమం నిర్వహించి ప్రజలందరి ఆశీస్సులు పెద్దన్నకు అందించాలని కోరారు. ఈ సందర్భంగా 20వ వార్డు అధ్యక్షులు రావుల ఉమారాణి సతీష్ మాట్లాడుతూ నర్సంపేట పట్టణ అభివృద్ధి పెద్ది సుదర్శన్ రెడ్డి తోనే సాధ్యమని, నర్సంపేటకు ఒకసారి ఎమ్మెల్యేగా గెలిస్తేనే పట్టణ అభివృద్ధి రూపు రేఖలు మారాయి. విజన్ ఉన్న నాయకుడు పెద్దన్నను మళ్లీ గెలిపిస్తే పట్టణ అభివృద్ధి ఏ విధంగా ఉంటుందో ప్రజలంతా గమనించవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. తెలంగాణ రాష్ట్రంలోని తొలిసారిగా ఇంటింటికీ గ్యాస్ అందించాలని లక్ష్యంతో నర్సంపేటకి పిఎన్‌జి గ్యాస్ తీసుకువచ్చిన నాయకుడు పెద్ది సుదర్శన్ రెడ్డి అన్నారు. 180 కోట్ల రూపాయలు తీసుకవచ్చిన నర్సంపేట పట్టణాన్ని అభివృద్ధిలో ముందుంచాడు అన్నారు. మిషన్ భగీరథ పథకం ద్వారా నల్ల నీరు అందించిన ఘనత పెద్ది సుదర్శన్ రెడ్డి గారిదేనని అన్నారు. వచ్చేనెల నవంబర్ 30వ తారీఖున జరగబోయే అసెంబ్లీ ఎన్నికలో పెద్ది సుదర్శన్ రెడ్డి కారు గుర్తుకు ఓటు



వేసి భారీ మెజార్టీతో తెలిపించాలని ప్రజలను వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జ్ నల్ల మనోహర్ రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ గుంటి రజీని కిషన్, నర్సంపేట బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు నాగెల్లి వెంకటనారాయణ గౌడ్, 20వ వార్డు ఇన్చార్జి బండి రమేష్, టిఆర్ఎస్ ముఖ్య నాయకులు నల్ల సుధాకర్ రెడ్డి, రామగోని సుధాకర్ గౌడ్, పెండ్యాల రమేష్, సట్ల వీరయ్య, పులిగిల్ల యాదగిరి యాదవ్, చిలువేరు కోమ్మాలు, తౌటి వెంకటనారాయణ, నల్ల మాల్లరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# భారత విప్లవోద్యమంలో అమరులైన వీరుల త్యాగాలు వెలకట్టలేనివి

**నర్సంపేట, నవంబర్ 1, ప్రభాతవార్త**

భారత విప్లవోద్యమంలో అమరులైన వీరుల త్యాగాలు వెలకట్టలేనివి అని సిపిఐ ఎంఎల్ ప్రజాపంథా వరంగల్ జిల్లా కార్యదర్శి చిర్ర సూరి అన్నారు. భూమి, భుక్తి, విముక్తి కోసం, తాడిత, పిడిత ప్రజల రాజ్యం రావాలని భారత విప్లవోద్యమంలో పనిచేస్తూ రాజ్య హింసకు ఎదురొడ్డి పోరాడుతూ పోలీసుల బూటకపు ఎన్‌కౌంటర్‌లలో అమరులైన విప్లవకారుల ప్రాణ త్యాగాలు వెలకట్టలేనివని సిపిఐ ఎంఎల్ ప్రజాపంథా వరంగల్ జిల్లా కార్యదర్శి చిర్ర సూరి తెలిపారు. సిపిఐ ఎంఎల్ ప్రజాపంథా రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా నవంబర్1 నుండి 9 వరకు అమరవీరుల వారోత్సవాల నిర్వహణలో భాగంగా బుధవారం నర్సంపేట మాదన్నపేట,



ఇప్పల్ తండా, అశోక్‌నగర్‌లో ఎర్ర జెండాలు ఎగురవేసి విప్లవ వీరులకు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా చిర్ర సూరి మాట్లాడుతూ దేశంలో 8 దశాబ్దాల పార్లమెంటరీ పాలన ప్రజలు ఎదుర్కొనే మౌలిక సమస్యలను పరిష్కరించ లేకపోయిందని, కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం దేశంలోని ఆర్థిక సపదను ప్రభుత్వ రంగ సంస్థలను స్వదేశీ, విదేశీ సామ్రాజ్యవాద పెట్టుబడిదారులకు అప్పనంగా కట్టబెడుతూ దేశానికి విద్రోహం చేస్తున్నాడని ఆవేదన వ్యక్తం చేశారు. నర్సంపేట డివిజన్ కేంద్రంలో అడ్డూరి రాజు, మహేశ్వరం గ్రామంలో చొప్పరి పైడి, ఇప్పల్ తండాలో బానోతు బుచ్చన్న, అశోక్ నగర్ గ్రామంలో ఒల్లెంగుల సారంగంలు అమరవీరులను స్మరిస్తూ ఎర్రజెండాలు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ ప్రజాపంథా నర్సంపేట డివిజన్ కార్యదర్శి కొడెం సారంగం, పిడిఎస్‌యు రాష్ట్ర ఉపాధ్యక్షులు బి నరసింహారావు, వరంగల్ జిల్లా అధ్యక్షులు అలువాల నరేష్, ప్రజాపంథా డివిజన్ నాయకులు ధార లింగన్న, జి రవి, పొన్నం కుమార్, ఆనంద్, మల్లేష్, సుగుణ, జవహర్లాల్, యాకన్న, రవి, రాజేందర్, శేఖర్ పాల్గొన్నారు.

## రెండో రోజు కొనసాగిన ఎన్నికల శిక్షణ కార్యక్రమం

**నర్సంపేట, నవంబర్ 1, ప్రభాతవార్త**



అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో నర్సంపేట బిట్స్ కాలేజిలో పోలింగ్ అధికారులకు, సహాయ పోలింగ్ అధికారులకు ప్రత్యేకంగా ఎన్నికల విధులు నిర్వహణపై రెండవ రోఉ శిక్షణ తరగతులు బుదవారం రోజున జరిగాయి. ఈ రెండు రోజులు శిక్షణ తరగతులలో హాజరై అయిన పోలింగ్ అధికారులు మొత్తం 666 మంది కాగా 55 మంది గైర్హాజరు అయ్యారని, గైర్హాజరైన పోలింగ్ అధికారులకు షోకాజ్ నోటీసులు జారీ చేయుటకు జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య ఆదేశాల మేరకు జారీ చేయడం జరుగునని నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి అన్నారు. రెండవ రోజు శిక్షన తరగతులు నిర్వహించడం జరిగిందని ఈ రోజుతో ఎన్నికల శిక్షణ తరగతులు ముగిశాయని తెలిపారు. ఈకార్యక్రమంలో నియోజకవర్గ ఎంపిసి నోడల్ అధికారి కిరణ్‌కుమార్, నియోజకవర్గ తహసీల్దార్లు, సంబంధిత పోలింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యార్థుల ఉత్తీర్ణత శాతం పెంపొందించాలి

**దుగ్గొండి, నవంబర్ 1, ప్రభాతవార్త**

విద్యార్థుల ఉత్తీర్ణత శాతం పెంపొందించాలని కేజిబివి సేఫ్ట్ సెక్యూరిటీ రెసిడెన్షియల్ పాఠశాల మండల ఆడిటర్ స్కూల్ కాంప్లెక్ ప్రధానోపాధ్యాయులు ఎలుగొండ స్వామస్వామి అన్నారు. మండలంలోని మల్లంపల్లి కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో సేఫ్ట్ సెక్యూరిటీ కార్యక్రమంపై ఆకస్మికంగా బుదవారం తనిఖీ చేశారు. పాఠశాల రికార్డులను తరగతి గదులను మెను ప్రకారం విద్యార్థులకు పౌష్టికాహారం అందిస్తున్నారా వివరాలు అడిగి తెలుసుకున్నారు. వంట గదిని పరిశీలించారు. మన చుట్టు ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా వ్యక్తిగత పరిశుభ్రతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. వెనుకబడ్డ విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. పాఠశాలలో మౌళిక వసతుల గురించి వివరాలు



అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రత్యేకాధికారి మంజుల, ఉపాధ్యాయులు రావుల దేవేందర్ పాల్గొన్నారు.




# రెచ్చిపోతున్న ఇసుక దొంగలు

**-హనుమంతుని వాగు నుండి ఇసుక మాఫియా అక్రమ తవ్వకాలు -అడ్డొస్తే హత మారుస్తాం అంటున్న అక్రమార్కులు -భయభ్రాంతులకు గురువుతున్న మండల ప్రజలు -తెలిసిన పట్టించుకోని రెవెన్యూ అధికారుల అంతర్యం ఏమిటో**



కన్నాయిగూడెం ప్రభాతవార్త:
మండలంలో ఇసుక దొంగలు రోజురోజుకు రెచ్చిపోతున్నారు. రాత్రి పగలు అనే తేడా లేకుండా బుట్టాయిగూడెం పరిధిలో గల హనుమంతుని వాగు నుండి వందల కొద్ది ఇసుక ట్రాక్టర్ లోడులను తరలిస్తున్నారు. ఈ అక్రమ ఇసుక రవాణాను ప్రశ్నించిన గ్రామ, మండల ప్రజలను ఇసుక మాఫియా తన అనుచరులతో భౌతిక దాడులకు దిగుతున్నారని మండలంలో పెద్ద ఎత్తున ప్రచారం సాగుతోంది. అలాగే అడ్డొచ్చిన అధికారులకు రాజకీయ ఒత్తిడి తీసుకొస్తున్నారని దీనితోపాటు గ్రామ, మండల స్థాయి ప్రభుత్వ అధికారులు ఎవరైనా ఇసుక ట్రాక్టర్లకు అడ్డొస్తే ఇసుక ట్రాక్టర్లతో గుద్ది చంపుతామని బెదిరింపులకు గురి చేస్తున్నట్టు మండలంలో చర్చ జరుగుతుంది. మండలంలో రైతులకు వందల కొద్ది ట్రాక్టర్లు ఉన్నప్పటికి వారి అవసరాలకు ఇసుక పోకుండా అదే ఇసుక మాఫియా ఓ సంబంధిత శాఖ అధికారాతో అంటిపెట్టుకొని రైతులను బెదిస్తున్నారని మండలంలో గుసగుసలు జరుగుతున్నారు. ఓ పక్క పత్రికల్లో కథనాలు వచ్చినప్పటికీ రెవెన్యూ అధికారులు ఇసుక మాఫియాను అదుపులోకి తీసుకున్న సంఘటనలు కానీ ఇసుక మాఫియాకు వత్తాసు పలుకుతున్నారని అనుమానాలు రేకేత్తుతున్నాయి. ఓ అధికారి ఇసుక ట్రాక్టర్లను అదుపులోకి తీసుకుంటే ఆ అధికారికి ఓ సంబంధిత శాఖ అధికారులు వారు ఇచ్చిన అనుమతి పత్రాలను చూపించి ఆ అధికారిని పక్కదారి పట్టిస్తున్నట్టు సమాచారం. హనుమంతుని వాగు నుండి ఇసుకను పెద్ద ఎత్తున అమ్ముకోడానికి రెవెన్యూ అధికారులు అనుమతులు ఇచ్చే రైట్స్ ఉన్నాయా అని మండల ప్రజలు ప్రశ్నిస్తున్నారు. మండలంలో ఇసుక మాఫియా విచ్చలవిడిగా రెచ్చిపోవడానికి కారణం ఓ శాఖలోని అధికారని అతని వల్లనే ఇసుక మాఫియా రెచ్చిపోయి ప్రశ్నించిన వారిపై దాడులు చేసే పరిస్థితి వచ్చిందని ప్రజలు ప్రజా సంఘాలు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా రెవెన్యూ అధికారులు సీరియస్‌గా తీసుకొని హనుమంతుని వాగు నుండి ఇసుక మాఫియాను ఆపాలని మండల ప్రజలు అంటున్నారు. ఓ అధికారి కనుసైగల్లో నడుస్తున్న ఈ ఇసుక మాఫియాను ఆ అధికారి ఇసుక అక్రమ రవాణాను ఇసుక మాఫియా నుండి ఆపుతాడా లేదా ఇసుక మాఫియాకు ఊతం ఇస్తాడా వేచి చూడాలి.

## ఆదివాసీ గిరిజనుల ఓటర్లపై పొదెం ఫోకస్

ఏజెన్సీ లో ప్రచారం నిర్వహిస్తున్న క్రిష్ణ ప్రసాద్
బిఆర్ఎస్ అభ్యర్థి బడే నాగజ్యోతి గెలుపే లక్ష్యం



ములుగు, నవంబర్ 1, ప్రభాతవార్త :
ములుగు నియోజక వర్గంలో బడే నాగజ్యోతి గెలుపే లక్ష్యంగా బిఆర్ఎస్ ములుగు జిల్లా నాయకులు పొదెం క్రిష్ణ ప్రసాద్ కృషి చేస్తున్నారు. నియోజకవర్గంలో ఆయన ప్రధానంగా ఆదివాసీ ఓటర్లను సమీకరించే దిశగా ప్రచారం నిర్వహిస్తున్నారు. ములుగు నియోజకవ రగ ంలోని కొత్తగూడ, గంగారం, మంగపేట, ఏటూరునాగారం, తాడ్వాయి, కన్నాయిగూడెం తదితర మండలాల్లో ఆయన విస్తృతంగా పర్యటిస్తూ బిఆర్ఎస్ ఆదివాసీలు అంతా మద్ధతు ఇవ్వాలని కోరుతున్నారు. ఉద్యమ నేపథ్యం కలిగిన కుటుంబం నుండి వచ్చిన ఆదివాసీ నిరుపేద బిడ్డను గెలిపించుకుంటే మన ములుగు మరింత అభివృద్ధి చెందుతుందని, ఆదివాసీ గిరిజనులక అండగా ఉంటుందని ఆయన కోరుతున్నారు. ఈ నేపథ్యలో బిఆర్ఎస్ ములుగు నియోజకవర్గ ఎన్నికల ఇంచార్జ్, ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి, బిఆర్ఎస్ ములుగు జిల్లా అధ్యక్షులు కాకుల మర్రి లక్ష్మణ్ రావుల ఆధ్వర్యంలో కేటిఆర్, హరీష్ రావులు ఆయనను బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిని గెలిపించుకు రావాలని కోరడంతో ఆయన మరింత కృషి చేస్తున్నారు. తన అనుయాయులతో కలిసి ఆయా మండలాల్లోని మారు గిరిజన గ్రామాలకు వెళ్లి ఆదివాసీలను సమీకరిస్తూ నాగజ్యోతికి ఓటు వేయాలని కోరుతున్నారు. ఏదీ ఏమైనా ప్రజలకు సేవ చేయాలనే లక్ష్యంతో ఉపాధ్యాయ వృత్తిని త్యాగం చేసి రాజకీయాల్లో అడుగుపెట్టిన ఆయనకు రానున్న రోజుల్లో మంచి భవిష్యత్తు కల్పిస్తామని ఆ పార్టీ అధిష్టానం భరోసా ఇచ్చినట్లు ఆయన అభిమానులు పేర్కొంటున్నారు.

## దూకుడు పెంచిన కాంగ్రెస్ ప్రచార హోరు

సీతక్క గెలుపు కోసం ఇంటింట ప్రచారం
ఆరు గ్యారెంటీలతో ప్రజలలో విశేష స్పందన
జిల్లా అధికార ప్రతినిధి ముక్కెర లాలయ్య



ఏటూర్‌నాగారం, అక్టోబర్ 31,ప్రభాతవార్త:
మండల కేంద్రంలో కాంగ్రెస్ మండల పార్టీ ఆధ్వర్యంలో ప్రచార హోరు దూకుడు పెంచింది. గ్రామంలోని పలు వీధులలో బుధవారం కాంగ్రెస్ నాయకులు ఇంటింట ప్రచారం నిర్వహిస్తూ కాంగ్రెస్ ప్రకటి ంచిన ఆరు గ్యారెంటీలపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు. ఈ సందర్బంగా జిల్లా కాంగ్రెస్ అధికార ప్రతినిధి ముక్కెర లాలయ్య మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ పట్ల, ఎమ్మెల్యే సీతక్క ప్రజల్లో విశేష స్పందన వస్తుందని రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని ఆయన ధీమా వ్యక్తం చేశారు. కుటుంబ పాలనను ప్రజలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి ఆగానే ఆరు గ్యారెంటీలైన చేయూత, రైతు భరోషా, మహాలక్ష్మీ, ఇందిరమ్మ ఇళ్లు,గృహ జ్యోతి, యువ వికాసం మొదలైన పథకాలను వెంటన అమలు చేస్తారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు వావిలాల నర్సింహారావు, వార్డు మెంబర్ రంజిత్, సరికొప్పుల శ్రీనివాస్, కిషోర్, రామ్ లాల్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## చంద్రబాబు విడుదలపై మండలంలో టీటీడీపీ సంబరాలు



గోవిందరావుపేట ప్రభాతవార్త:
ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు బెయిల్ మంజూరై విడుదల కావడంతో, టీటీడీపీ శ్రుణులలో ఆనందం వెల్లి విరిసింది. తెలుగుదేశం పార్టీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, చంద్రబాబు నాయుడుని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి అక్రమ కేసులో ఇరికించి 53రోజుల పాటు నిర్బంధంలో నుండి కోర్టు బెయిల్ మంజూరై బయటికి రావడంతో, గోవిందరావుపేట గ్రామంలో మహాబుబాద్ పార్లమెంటరీ పార్టీ కార్యనిర్వహణ కార్యదర్శి నర్రా శివాజీ ఆధ్వర్యంలో సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకులు బీసీ సెల్ రాష్ట్ర మాజీ కార్యదర్శి సూరవరపు వెంకట్రామయ్య, వల్లభనేని శ్రీనివాసరావు ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, అభిమానులు పెద్దఎత్తున నినాదాలతో సంతోషంగా బాణాసంచా కాల్చి స్వీట్లు పంపిణీ చేశారు. న్యాయం గెలిచింది అని చంద్రబాబు నాయకుడు మద్దతు తెలిపిన అందరికీ అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యకర్తలు, కందుల కట్టయ్య, సత్యనారాయణ, బ్రహ్మం, నాగచారీ, దుగ్యాల రమణ, వంశీ, చంద్రశేఖర్, అభిమానులు పాల్గొన్నారు.

## పేదరిక నిర్మూలన కాంగ్రెస్‌తోనే సాధ్యం

-పలు పార్టీల నుండి కాంగ్రెస్ పార్టీలో చేరిక
-కాంగ్రెస్ పార్టీజిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్



గోవిందరావుపేట ప్రభాతవార్త:
పేదరిక నిర్మూలన పేదల అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని, కాంగ్రెస్ పార్టీ పేద ప్రజల పక్షపాతి అని కాంగ్రెస్ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్ అన్నారు. మండలంలోని మచ్చాపూర్ గ్రామం నుండి కిసాన్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి జంపాల ప్రభాకర్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్, బీజేపీ పార్టీల నుండి బిజెపి మండల కార్యదర్శి గంగుల సాంబయ్య. బిఆర్ఎస్ నాయకులు ముడతనపల్లి నరేష్, బిఆర్ఎస్ పార్టీ వార్డు సభ్యులు ముడతనపల్లి మహేందర్, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కంకణాల శంకరయ్య, కుమ్మరికుంట్ల ఓదెలు బీజేపీ, బిఆర్ఎస్ పార్టీలను వీడి కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలోకి కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా అశోక్ మాట్లాడుతూ..పేదల కోసం అహర్నిశలు పని చేసే వ్యక్తి సీతక్కని, పేదల అభివృద్ధి, పేదరిక నిర్మూలన కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం అన్నారు. ములుగు ప్రజలందరూ హస్తం గుర్తుకు ఓటు వేసి మన ఇంటి ఆడబిడ్డ సీతక్కని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర, జిల్లా, మండల, గ్రామ నాయకులు, ప్రజా ప్రతినిధులు అందరూ పాల్గొన్నారు.

## మల్లూరి లక్ష్మి నరసింహా స్వామిని దర్శించుకున్న నర్సంపేట జడ్పీ ఫ్లోర్ లీడర్



మంగపేట రూరల్ ప్రభాతవార్త:
మల్లూరు శ్రీహేమచల లక్ష్మి నరసింహా స్వామి వారిని నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి- స్వప్న దంపతులు దర్శించుకున్నారు. ముందుగా ఆలయ సంప్రదాయం ప్రకారం ఆలయ చైర్మన్ నూతులకంటి ముకుందం స్వాగతం పలికారు. తరువాత గర్భాలయంలో స్వామి వారికి వారి పేరు మీద అర్చన చేసి తీర్థప్రసాదాలు, శేషవస్త్రాలు స్వామివారి చిత్ర పటాన్ని అంజేశారు. ఈ కార్యక్రమాలు ఆలయ అర్చకులు రాజశేఖర్ శర్మ పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాలే గెలిపిస్తాయి

-బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థీ బడే నాగజ్యోతి



గోవిందరావుపేట ప్రభాతవార్త:
రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలే బిఆర్ఎస్‌ని గెలిపిస్తాయని ములుగు నియోజక వర్గ అభ్యర్థి బడే నాగజ్యోతి అన్నారు. బిఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు తాడికొండ శ్రీనివాస చారి ఆధ్వర్యంలో మండల అధ్యక్షుడు సూరపనేని సాయిబాబా అధ్యక్షతన, బిఆర్ఎస్ పార్టీ కార్యాలయాన్ని బడే నాగజ్యోతి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల ఇంచార్జ్ సాంబారి సమ్మరావు, గ్రంథాయల సంస్థ చైర్మన్ గోవింద్ నాయక్, మండల అధ్యక్షుడు సురపనేని సాయిబాబా, ఎంపీపీ సూడి శ్రీనివాస్ రెడ్డి, జడ్పీటీసీ, తుమ్మల హరిబాబు, బుర్ర సురేందర్ గౌడ్, తలశిల ప్రసాద్ రావు, బొమ్మగాని శ్రీనివాస్ గౌడ్, సూడి సతీష్ రెడ్డి, జనగాం రాములు, మునిగాల వెంకన్న, ఫక్రుద్దీన్, ఐలయ్య, వర్ధం చందర్, గడ్డం సారయ్య, గ్రమాల పార్టీ అధ్యక్షులు, సర్పంచులు, ఎంపీటీసీలు, వార్డు సభ్యులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మాదిగల విశ్వరూప మహాసభను విజయవంతం చేయాలని ప్రచారం



తాడ్వాయి, ప్రభాతవార్త :
ఎస్సీ రిజర్వేషన్‌లలో ఏబీసీడీ వర్గీకరణ చట్టబద్ధత కల్పించాలని కేంద్ర ప్రభుత్వం ఈ శీతాకాల పార్లమెంటు సమావేశాలలో బిల్లు ప్రవేశపెట్టి ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని నవంబర్ 18వ తేదీన హైదరాబాద్‌లో జరగబోయే మాదిగల విశ్వరూప మహాసభను మాదిగ ప్రజలు లక్షలాది మందిగా తరలివచ్చి ఆ సభను విజయవంతం చేయాలని మంద కృష్ణ మాదిగ పిలుపునిచ్చారు. కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు తాడ్వాయి మండలంలోని కాటాపూర్ గ్రామంలో డోర్‌టుడోర్ ప్రచారం చేయడం జరుగుతుంది.

# ఉద్యమకారులకు అండగా దాస్యం

**- ఉద్యమ నాయకున్ని హారీ మెజారిటీతో గెలిపించుకోవాలి**

**- సమస్యలు తెలిసిన నాయకుడు దాస్యం**

**- తెలంగాణరాష్ట్ర రైతు విమోచన కమీషన్ చైర్మన్ నాగుర్ల వెంకటేశ్వర్లు**

ప్రభాతవార్తప్రతినిధి- హన్మకొండ:



2001 నుండి ఇప్పటి వరకు బిఆర్ఎస్ పార్టీలో పనిచేసిన ఉద్యమకారులు హనుమకొండ జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మీడియా సమావేశాన్ని నిర్వహించారు. ఈ మీడియా సమావేశాన్ని ఉద్దేశించి వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఎన్నికల ప్రచార నిర్వహణ కమిటీ ఇంచార్జి మంత్రి యాదవరెడ్డి మాట్లాడుతూ ఉద్యమకారులకు అండగా ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యం వినయ్‌భాస్కర్ ఉన్నారని, ఉద్యమ నాయకున్ని భారీ మెజారిటీతో గెలిపించాలని, విద్యార్థులు ఉద్యమ కారులు అన్ని ప్రజలు ఉద్యోగస్తులు, వ్యాపారస్తులు, కార్మికులకు ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు. మంచి మనసున్న వ్యక్తి వినయ్‌భాస్కర్ అని అలాంటి మంచి నాయకున్ని మనం గెలిపించుకుంటే మరిన్ని అభివృద్ధి పనులు జరుగుతాయని అన్నారు. అన్ని వర్గాల ప్రజలతో సత్సం బంధాలు కలిగి ఉన్న వ్యక్తి అని, పిలిస్తే పలుకుతూ ఎవరికి ఏ సమస్య వచ్చినా తన సమస్యగా భావించిన అనేక సమస్యలను తీర్చిన గొప్ప నాయకుడు, బీసీ బిడ్డ బడుగు బలహీణ వర్గాల ఆశాజ్యోతి వినయ్ భాస్కర్ అని అన్నారు. ఈ పది సంవత్సరాలలో గణనీయమైన అభివృద్ధి జరిగిందని, అభివృద్ధిపై అవాకులు, చెవాకులు మాట్లాడే కాంగ్రెస్, బిజెపి నాయకులు చర్చకు సిద్దమని ప్రశ్నించారు. రూ.5వేల కోట్లతో అనేక అభివృద్ధి పనులు జరిగాయని, భద్రకాళిబండ్, కాళోజీ కళాక్షేత్రం, అనేక జంక్షన్ల అభివృద్ధి, అనేక నాలాల నిర్మాణ పనులు పూర్తయ్యాయని అన్నారు. సమైక్య రాష్ట్రంలో కాంగ్రెస్, టిడిపి హయాంలో అంత అభివృద్ధి జరగలేదని, తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత అభివృద్ధి కండ్లకు కట్టినట్టుగా కనిపిస్తుందని అన్నారు. ఎన్నికల అప్పుడు మాత్రమే మాట్లాడేత ప్రతిపక్ష నాయకులకు డిపాజిట్ కోసం పొట్లాడడం తప్ప వారికి సరైన మెజారిటీ కూడా రాదన్నారు. మురికివాడల్లో సమస్యలు, ప్రజలతో ముఖాముఖి, మేడే లాంటి కార్యక్రమాలను నెల రోజుల పాటు నిర్వహించడం, బడుగు, బలహీన, వర్గాలతో సత్సంబంధాలు కలిగి, వారి సమస్యలను పరిష్కరించడం, విద్యార్థులకు మేదావులకు అదేవిధంగా ఉద్యమంలో పనిచేసినటువంటి వారికి కరోనా ఆపత్కాల సమస్యలో అనేక సేవలు అందించినటువంటి నాయకుడు వినయ్‌భాస్కర్ అన్నారు. నవంబర్ 30న సెంబ్లీ ఎన్నికల్లో ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉద్యమకారులు ఉడుతల సారంగపాణి, నార్లగిరి రమేష్, నయీముద్దీన్, కాజా సిరాజుద్దీన్, నల్లాజీ, రవీందర్‌రావు, శోభన్‌బాబు, జన్ను జకార్య, రమేష్, దయానంద్, వెల్పుల జాన్‌వెస్లీ, సిరిమల్ల సదానందం, దశరథం, లలిత, మహేందర్, శ్రీనివాస్, అఫ్జల్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## కార్యకర్తలే పార్టీకి పట్టుకొమ్మలు

మరిపెడ, నవంబర్01, ప్రభాతవార్త



కార్యకర్తలే బిఆర్ఎస్ పార్టీకి పట్టుకొమ్మలని డోర్నకల్ ఎమ్మెల్యే రెడ్యా నాయక్ అన్నారు. బుధవారమున్సిపాలిటి పరిధిలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గుడిపూడి నవీన్‌రావు అతిథి గృహంలో మండలపార్టీ అధ్యక్షుడు రామసహాయం సత్యనారాయణరెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఎమ్మెల్యేమాట్లాడుతూ.. ప్రతి కార్యకర్త యుద్ధ సైనికుల్లా పనిచేసి టిఆర్ఎస్ పార్టీని గెలిపించాలన్నారు. నియోజకవర్గంలో అభివృద్ధి కోసం నిరంతరం కృషిచేస్తున్న నాకే ఓటు అడిగే హక్కు ఉందన్నారు. బిఆర్ఎస్‌పార్టీ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలే అభ్యర్థులను అధిక మెజార్టీతో గెలిపిస్తాయన్నారు. కేసిఆర్ ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలపై ఓటర్లకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా రైస్‌మిల్లర్ల అసోసియేషన్ అధ్యక్షుడు రవిచంద్ర, కుడితి మహేందర్‌రెడ్డి, ఎంపిపి అరుణరాంబాబు, జెడ్పీటిసి శారధరవీందర్, మున్సిపల్ చైర్‌పర్సన్ సింధూరకుమారి, ఏ వన్ కాంట్రాక్టర్ అచ్యుత్‌రావు, వెంకన్న, మాణిక్యం, మండలంలోని సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కెసిఆర్ ఒవైసి కూడపలుక్కొని మైనార్టీలకు ద్రోహం చేశారు

**కర్నాటకలో తాము ఇచ్చిన హామీలను గూగుల్ లో చర్చిచేసుకోవచ్చు**

**ఏఐసిసి సెక్రెటరీ అబ్బర్వర్ అనిల్‌కుమార్**

ప్రభాతవార్తప్రతినిధి మహబూబాబాద్



కెసిఆర్ మజ్లీస్ అదినేత వైవసీ ఇద్దరు కలిసి తెలంగాణ రాష్ట్రంలో మైనార్టీలకు తీరని ద్రోహం చేశారని ఎఐసిసిసెక్రెటరి అబ్బర్వర్ అనిల్ కుమార్ ఆరోపించాడు. బుదవారం జిల్లా కేంద్రంలోని జిల్లాఅద్యక్షుడు భరత్‌చందర్‌రెడ్డి నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అయన మాట్లాడుతూ తమ పార్టీ కర్నాటకలో ఇచ్చిన 5హామీలలో 4అమలు జరుగు తుండగా నిరుద్యోగులకు సంబంధించి లెక్కలు తీసుకున్నామని అది కూడాఅమలు చేస్తామని తాము ఇచ్చిన హమీలు అమలు జరుతున్నాయో లేదోఅనేది కర్నాటకకు చెందినవారి అదార్‌కారు నెంబరును గుగూల్‌లో చర్చిచేస్తేవారి డబ్బులు పడిన విషయం తెలుస్తుందని ఎవ్వరైనా వెళ్లి తెలుసుకోవచ్చునని కాంగ్రెస్ అమలుచేసే హామీలనే ఇస్తుందని తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం రావడం కాయం తాము ఇచ్చిన 5గ్యారంటీలు అమలు జరగటం గ్యారంటీఅని తెలిపారు. ఇక ముస్లీంలకు మైనార్టీలకు రిజర్వేషన్లుపెంపు వక్ఫ్ భూముల అక్రమణను నియంత్రించడంలోనూ, మైనార్టీ అభివృద్ది సంక్షేమానికి బడ్జెట్ కేటాయించడం లోనూ, ఇద్దరు మిత్రులు ( కెసిఆర్ , ఒవైసీ) అన్యాయం చేశారని అన్నారు. 4శాతంగా ఉన్నముస్లీం రిజర్వేషన్ 12శాతానికి పెంచు తామని కెసిఆర్ ఇచ్చిన హమీ బుట్టదాఖలైందని ఇదికేంద్రం చేతులో ఉంటుందని 50శాతం మించి రిజర్వేషన్ ఇవ్వరాదని కోర్టులు చెప్పిన విషయంను గుర్తుచేస్తూ ముస్లీం లను దగా చేశాదని ఆరోపించాడు. రాజకీయాలలో కూడా మోసం చేశాదని రాజ్యసభకుఅవకాశం ఇవ్వలేదు. ఒక్క యూనివర్సిటికి కూడా విసిని చెయ్యలేదు మైనార్టీ కార్పోరేషన్ నుంచి రుణాలు అందటం లేదు. లక్షా 53వేలమంది ముస్లీం నిరుద్యోగులు దరఖాస్తు చేసుకుంటే నిదులు లేవని తిరష్కరించారు, 2015=2016తర్వాత అసలు దరఖాస్తులను కూడా తీసుకోలేదు. వక్ఫ్ భూములు 75శాతం కబ్జాకు గురై, అన్యాక్రాంతమైనాయి, వక్ఫ్ బోర్డుకిఆర్డులగది కి 2017లో తాళం వేస్తే, ఇప్పటికి తెరవలేదు దీనివల్ల న్యాయవివాదాలున్న భూములను కోల్పోవాల్సి వస్తుందని . ఈ భూములను కాపాడటానికి కెసిఆర్‌కు ఎలాంటి శ్రద్ద లేదు. మైనార్టీ కాలేజీలు మూయించాడు. విద్యార్థులకు ఫీజు రియంబర్సు మెంటు లేదు. బిఆర్ఎస్ 9ఏండ్ల బడ్జెట్‌లో 11,230 కోట్లను మాత్రమే మైనార్టీ సంక్షేమానికి కేటాయించారని ఇందులో 35 శాతం నిదులను (8581కోట్లను) జీతాలకు ఇతర పరిపాలనా ఖర్చులకు వినియోగించారు మిగిలు వాటితో మైనార్టీలఅభివృద్ది ,సంక్షేమం ఎలా సాధ్యమని ప్రశ్నించాడు. మైనార్టీలను కలిసి మోసం చేస్తున్న కెసిఆర్ ఒవైసీలకు మైనార్టీలు ఈ ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పాలని, బిజెపి ఒవైసి కెసిఆర్ ముగ్గురు ఒక్కటేనని అన్నారు. ఈ విలేకరుల సమావేశంలో మహబూబాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ మురళీనాయక్ జిల్లా అదికారప్రతినిది చుక్కల ఉదయ్ చందర్, , జిల్లా మైనార్టీ సెల్ అద్యక్షుడు యండి ఖలీల్‌అహ్మద్, తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ కోడ్ ఉల్లంఘన

**గోడ పోస్టర్‌లను తొలగించిన అధికారులు**

**కోడ్ ఉల్లంగిస్తే చర్యలు తప్పవు. ఫ్లైయింగ్ స్క్వాడ్**

మంగపేట అక్టోబర్31, ప్రభాతవార్త

మంగపేట మండలంలో అధికార పార్టీ నాయకులు యధేచ్ఛగా కోడ్ ఉల్లంఘిస్తున్నారు. మంగపేట మండలంలోని కమలాపురం, మంగపేట, మల్లూరు, రాజుపేట తదితర గ్రామాల్లో ఎటువంటి అనుమతులు లేకుండా గ్రామాల్లోని ఇళ్ళ గోడలపై, ప్రధాన రహదారి వెంట గోడలపై బీఆర్ఎస్ నాయకులు రాత్రి వేళల్లో పెద్ద పెద్ద పోస్టర్‌లు అంటించారు. గ్రామస్తులు ఫిర్యాదు చేయడంతో రంగంలోకి దిగిన అధికారులు వాటిని పరిశీలించారు. అనుమతులు లేవని తెలియడంతో గ్రామ పంచాయితీ సిబ్బందితో వాటిని తొలగించారు. ఇంకా రోడ్ల ప్రక్కన, గ్రామంలో పెద్ద ఎత్తున పోస్టర్‌లు వెలిశాయి దీనితో అధికారులకు అధికార పార్టీల నాయకులు వేస్తున్న పోస్టర్‌లు తొలగించడం ఒక సవాల్‌గా మారింది. అనుమతులు లేకుండా రాజకీయలకు సంబంధించిన పోస్టర్‌లు వేస్తే కేసు నమోదు చేయడం జరుగుతుందని ఫ్లైయింస్క్వాడ్ శరత్, మంగపేట ఎంపీడిఓ(కోడ్‌ఆఫ్‌కండక్ట్) శ్రీధర్‌లు హెచ్చరించారు.



# చల్లా మేటి లీడర్

**-అపార రాజకీయ అనుభవం ఆయన సొంతం**

**-అర్ధరాత్రి కష్టం వచ్చినా నిద్రలేచే మనిషి**

**-ప్రజా సేవకుడిగా పరకాల ప్రజల గుండెల్లో స్థానం**

(పరకాల- ప్రభాతవార్త)

నిత్యం ప్రజలే నా సర్వస్వం అనుకునే మహనయకుడు నమ్మిన సిద్ధాంతం, మనుషులను ఎప్పుడూ వీడని తత్వం. రాజకీయాలకు తనదైన ముద్ర.. పరకాల ప్రజలంటే ఎనలేని ప్రేమ.. సేవ చేయాలనే సంకల్పంతో మూడోసారి పరకాల ఎమ్మెల్యే బిఆర్ఎస్ అభ్యర్థిగా బరిలో ఉన్నారు. ఆయనే మేటి లీడర్ చల్లా ధర్మారెడ్డి. రాజకీయాల్లో తనదైన ముద్రను వేసుకున్న ఒకే ఒక్క నాయకుడు చల్లా ధర్మారెడ్డి బిఆర్ఎస్ పరకాల ఎమ్మెల్యే అభ్యర్థిగా మూడో సారి బరిలో దిగారు. నాయకుడుగా ఉన్న ఆయన ఏనాడు ప్రజల ముందు కార్యకర్తగానే పనిచేసే తత్వంతో ఉండడంతో ప్రజలు హారతులు పడుతున్నారు. ఏ పార్టీలో పని చేసినా ఆయన విధేయతే ఆయనకు శ్రీరామ రక్ష. ఎమ్మెల్యే పదవి అధిరోహించినా పార్టీకి కార్యకర్తగానే సేవలందించారు. 2014 ఎన్నికల్లో టిడిపి తరపున శాసనసభ్యుడిగా పోటీ చేసి సునాయాసంగా విజయం సాధించారు. టిడిపి పార్టీ నుంచి వచ్చినప్పటికీ ప్రజలు చల్లా నాయకత్వానికే జేజేలు పలికారంటే ఆయన మీద ఉన్న నమ్మకమనే చెప్పాలి. 2018లో టిఆర్ఎస్ నుంచి పోటీ చేసి 40వేల పై చిలుకు మెజార్టీతో విజయం సాధించాడు. వివిధ పార్టీల్లో ఉన్న నాయకులంతా ఆయన అనుచరగణమే. ఒక్క మాట చెప్పాలంటే పార్టీతో పని లేకుండా ఇంటికి వచ్చి కలిసి వెళతారనేది అతిశయోక్తి కాదు. తన యివరి క్షణం వరకు ప్రజా జీవితంలో గడపాలనే దృఢ సంకల్పమే ఇంకా యువకుడిని చేస్తుందని ఆయన వర్గీయులు చెబుతున్నారు. పరకాల నియోజకవర్గానికి తన సేవలు అందించాలనే దృక్పథంతో పట్టు వదలని విక్రమార్కుడిలా టికెట్‌ను తెచ్చుకోవడంలో విజయం సాధించారు. కేసీఆర్



మరోసారి సీఎం అయితే రాష్ట్రం ఎంతో అభివృద్ధి చెందుతుందని తనదైన శైలిలో రాజకీయాలు నడుపు తున్నారు. విజయం తనకు సొంతమనే రీతిలో దూసుకుపోతున్నారు.

**అభివృద్ధే ఆయనకు శ్రీరామరక్ష...**

పరకాలలో మిషన్ భగీరథ తాగునీరు, సాగునీరు కొరత లేకుండా చేయాలన్న లక్ష్యంతో రూ.5500 కోట్లతో అభివృద్ధి పనులు జరిగాయి. ప్రతి ఇంటికి కుళాయి ద్వారా నీరు అందించాలనే ధ్యేయంగా పని చేయడం ఆయన సేవానిరతికి నిదర్శనం. ఆయన చేసే సేవలే ఆయన విజయానికి దోహదపడతాయని ఇక్కడి ప్రజలు స్పష్టం చేస్తున్నారు. మరి ముఖ్యంగా పరకాల, నడికూడ, ఆత్మకూర్, దామెర ప్రాంతాల్లో చేసిన అభివృద్ధితో పాటు చేయాల్సిన అభివృద్ధి చల్లా ధర్మారెడ్డితోనే సాధ్యపడుతుందని ప్రజల నమ్మకం.

# కడియంకు మద్దతు తెలిపిన బిఎన్ఆర్‌కెఎస్ కార్మిక సంఘం

*వరంగల్ నవంబర్ 1 (ప్రభాతవార్త):*

స్టేషన్ ఘనపూర్ బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కడియం శ్రీహరి గెలుపుకు బిఎస్ఆర్‌కెఎస్ కార్మిక సంఘం నాయకులు బుధవారం రోజున సినియర్ నాయకులు వల్లపురెడ్డి రాంరెడ్డి (ఎన్ఆర్ఐ) ఆధ్వర్యంలో ఆ సంఘం రాష్ట్ర ప్రచార కార్యదర్శి వేములకొండ సంపత్‌తో కలిసి పూర్తి మద్దతు ప్రకటించారు. బిఎన్ఆర్‌కెఎస్ కార్మికులకు కావాల్సిన ప్రతి పనికి తన వంతు సహకారం ఉంటుందని కడియం శ్రీహరి తెలిపారు. పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే భవన నిర్మాణ రంగాల కార్మిక సంఘంకు కమిటీ హాల్‌కు పూర్తి



ఏర్పాట్లు చేస్తానని హామి ఇవ్వడం జరిగింది. అనంతరం కడియం సమక్షంలో కార్మిక సంఘానికి తన వంతు సహాయంగా వల్లపురెడ్డి రాంరెడ్డి యాభై కుర్చీలు అందజేశారు. ఈ సందర్భంగా వేములకొండ సంపత్ కార్మికులు వారి ఐరువురికి కార్మిక పక్షాన సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు కొలను మధుకర్, మాజీ ఉపసర్పంచ్ కుమార్, మాజీ సర్పంచ్ బుద్దె రమేష్, ఉపాధ్యక్షుడు రమేష్, ప్రధాన కార్యదర్శి ఎండీ పాషా, కోశాధికారి ప్రశాంత్, ప్రచార కార్యదర్శి సొరాజి శ్రీను పాల్గొన్నారు.

# హత్యా రాజకీయాలను తీవ్రంగా ఖండిస్తున్నాం

**ఖబర్దార్ కాంగ్రెస్ నాయకుల్లారా.. దాడులు చేస్తే సహించబోం**

**అభివృద్ధే ముద్దు.. అరాచక పాలన వద్దు**

**ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్**

**బిఆర్ఎస్‌లో కొనసాగుతున్న చేరికలు**

*వరంగల్ ప్రతినిధి, నవంబర్ 01, (ప్రభాతవార్త*

ఇటీవల దుబ్బాకలో పార్లమెంట్ సభ్యులు, బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి ప్రభాకర్ రెడ్డిపై జరిగిన హత్యా యత్నాన్ని ఖండిస్తూ వరంగల్ తూర్పు నియోజకవర్గ ప్రజల పక్షాన తీవ్రంగా ఖండిస్తున్నామని ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ అన్నారు. బుధవారం విలేకర్ల సమావేశంలో ఎమ్మెల్యే నరేందర్ మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ చేసిన దాడుల ప్రయత్నాన్ని తీవ్రంగా పరిగణిస్తూ ఎన్నికల కమిషన్, పోలీసు దర్యాప్తు చేసి నిందితులను కఠినంగా శిక్షించాలని కోరారు. ప్రశాంతంగా ఉన్న తెలంగాణ రాష్ట్రంలో అల జడులు సృష్టించి అభ్యర్థులపై హత్యా రాజకీయాలు చేసి అధికారం లోకి రావాలని చూస్తుందన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికార దాహంతో ఏ విధంగానైనా తెలంగాణ తమ చేతుల్లోకి తీసు కోవాలని కుట్రలు పన్నుతున్నారని మండి పడ్డారు. కాంగ్రెస్ పార్టీ పాశవిక, దుర్మార్గమైన ఆలోచనలు ఇకనైనా మానుకోవాలని హితవు పలికారు. కొత్త ప్రభాకర్ రెడ్డికి తమ పూర్తి మద్దతు తెలుపుతూ నిందితులను కఠినంగా చర్యలు తీసుకోవాలని ఎన్నికల కమిషన్‌కు విజ్ఞప్తి చేశారు. ప్రజాస్వామ్యంలో ప్రజలు కోరుకున్న విధంగా నాయకులు ఉండాలి తప్ప ఇలాంటి చర్యలకు పాల్పడితే ఊరుకునేది లేదని హెచ్చరించారు. తెలంగాణలో ముఖ్యమంత్రి కెసిఆర్ నాయకత్వాన ప్రజా సంక్షేమ పాలన గొప్పగా అభివృద్ధి జరుగుతుందని, అభివృద్ధిలో తెలంగాణ వేగవంతంగా ముందుకు పోతుందని, వేగంగా అభివృద్ధి కావాలా, అరాచక శక్తుల పాలన కావాలా ప్రజలే ఆలోచించాలని సూచించారు.



రాబోయే ఎన్నికల్లో ఈ అరాచక శక్తులన్నీ ఒక్కటై తెలంగాణ రాష్ట్రాన్ని వరంగల్ తూర్పు నియోజకవర్గ ఆగం చేయాలని చూస్తున్నారని, తస్మాత్ జాగ్రత్త అభివృద్ధి చేసే కేసీఆర్ ప్రభుత్వాన్ని ఎన్నుకోవాలని, కారు గుర్తుపై ఓటు వేసి బిఆర్ఎస్ ప్రభుత్వానికి హ్యాట్రిక్ అందించి ప్రజాస్వామ్యాన్ని కాపాడవలసిందిగా విజ్ఞప్తి చేశారు. అనంతరం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఇతర పార్టీ నుంచి ముఖ్య నాయకులు, కార్యకర్తలు ఎమ్మెల్యే సమక్షంలో బిఆర్ఎస్‌లో చేరారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు, చైర్మన్లు, ఆర్టిఎ మెంబర్, ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# నామినేషన్ ప్రక్రియ సజావుగా సాగేందుకు చర్యలు

**మొదటి పేజీ తరువాయి :**

నామినేషన్ ప్రక్రియ సజావుగా సాగేందుకు తగిన చర్యలు చేపడుతున్నట్లు వరంగల్ (తూర్పు) 106 నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి షేక్ రిజ్వాన్ బాషా తెలిపారు. బుధవారం బల్దియా ప్రధాన కార్యాలయంలోని కౌన్సిల్ హాల్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సిబ్బందికి నామినేషన్ల స్వీకరణ ప్రక్రియలో భాగంగా చేపట్టాల్సిన విధి విధానాలపై తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆర్ఓ మాట్లాడుతూ నామినేషన్ దాఖలు చేసే అభ్యర్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా హెల్ప్‌డెస్క్ ఏర్పాటు చేయడం జరుగుతుందని, అభ్యర్థులు వారి సహాయం తీసుకోవచ్చన్నారు. ఇందుకోసం ఎంపిక చేసిన సిబ్బంది వారికి కేటాయించిన అంశాలపై సమగ్ర అవగాహన కలిగి ఉండాలని, అభ్యర్థులు సరైన ధృవ పత్రాలు సమర్పించకుంటే ఎన్నికల సంఘం నిబంధనల మేరకు నోటీసులు అందజేయాలని, ఒక వ్యక్తి 2 చోట్ల 4 సెట్ల దరఖాస్తులు అందజేయడానికి మాత్రమే అనుమతి ఉందనే విషయాన్ని అభ్యర్థులు గుర్తుంచు కోవాలన్నారు. ప్రస్తుత అసెంబ్లీ ఎన్నికలకు



సంబంధించి 2బి అఫిడవిట్‌ను సూచిస్తుందని, అభ్యర్థి సూచించిన అన్ని కాలమ్స్‌ను తప్పకుండా పూర్తి చేయాల్సి ఉంటుందనే విషయాన్ని గుర్తుంచుకోవాలని, పార్టు1 అనునది గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలకు చెందిన అంశాలను గురించి వివరిస్తుందని, ఎక్కడి ప్రాంతం అభ్యర్థి అయినా పోటీ చేయాలంటే స్థానిక నియోజకవర్గానికి చెందిన వ్యక్తి బలపర్చాలని అవసరం ఉంటుందని, పార్టు 2 ఇండిపెండెంట్ అభ్యర్థుల గురించి సూచిస్తుందని, వీరు పోటీ చేయాలంటే 10 మంది స్థానిక నియోజకవర్గ వ్యక్తులు బలపర్చాల్సి ఉంటుందని, ప్రాపర్టీకి సంబంధించిన సమాచారం కోసం అభ్యర్థి నుండి సమగ్ర సమా చారంతో కూడిన డిక్లరేషన్‌ను తీసుకోవాలని, ఓత్ ఆఫ్ సీక్రసీ పాటిస్తూ ఎన్నికల విధులు నిర్వ హించాల్సి ఉంటుందన్న విషయాన్ని సిబ్బంది గుర్తుంచుకోవాలన్నారు. ఎన్నికల ప్రక్రియలో అభ్యర్థిని నిర్ణయించేది నామినేషన్ మాత్రమేనని కావున ఎలాంటి అనుమానాలు ఉన్నా నివృత్తి చేసుకుని అధికారులు, సిబ్బంది బాధ్యతతో విధులు నిర్వహించాలని ఆర్ఓ అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ అనిసుర్ రషీద్, అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీసులు బోనాల కిషన్, డిప్యూటీ కమిషనర్ కృష్ణారెడ్డి, తహసీల్దార్లు ఇక్బాల్, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుండి నడికూడ మండలంలో చల్లా ప్రచారం స్టార్ట్..

*నడికూడ,(ప్రభాతవార్త):*

బీఆర్ఎస్ పార్టీ పరకాల ఎమ్మెల్యే అభ్యర్థి చల్లా ధర్మారెడ్డి రాబోయే శాసన సభ ఎన్నికల ప్రచారాన్ని నడికూడ మండలంలో నేటి నుండి స్టార్ట్ చేయనున్నారు. పరకాలలో రెండు సార్లు ఎమ్మెల్యేగా గెలుపొందిన చల్లా ధర్మారెడ్డి ఈ సారి కూడా హ్యాట్రిక్ విజయం సాధించాలనే లక్ష్యంతో ప్రచారం సాగించనున్నారు. మండలంలోని వెంకటేశ్వర్లపల్లి గ్రామంలోని ఆంజనేయస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు చేసిన అనంతరం బీఆర్ఎస్ నాయకులతో, కార్యకర్తలతో గ్రామంలో ఇంటింటి ప్రచారం చేసి మండలంలోని నార్లాపూర్, చర్లపల్లి గ్రామంలో ప్రచారం నిర్వహించనున్నారు. తర్వాత పరకాల మండలంలోని గ్రామాల్లో ప్రచారం చేస్తారు.

# వరంగల్ వార్త

## ముగిసిన సి.బి.ఎస్.ఇ ఉపాధ్యాయ శిక్షణ తరగతులు

*వరంగల్ నవంబర్ 1 (ప్రభాతవార్త):*



ఉపాధ్యాయ శిక్షణ తరగతులు వృత్తి నైపుణ్యానికి ఏంతో దోహద పడుతాయని పాఠశాల ప్రధాన ఉపాధ్యాయురాలు సరితా రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ది హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ లో సి.బి.ఎస్.సి.నియమించిన రొసోర్స్ పర్సన్స్ శంకర చారి, డా.నరసింహా రెడ్డి ఆధ్వర్యంలో వివిధ పాఠశాలలకు చెందిన ఉపాధ్యాయులకు 30,31 రెండు రోజుల వృత్యంతర శిక్షణ తరగతులు నిర్వహించారు. ఇలాంటి శిక్షణ తరగతులు నిత్యం నిర్వహించాలని వృత్తి నైపుణ్యాభివృద్దికి విద్యార్థుల అభివృద్ధికి ఎంతో దోహదం చేస్తాయని అన్నారు. ఈ క్యాక్రమంలో పాఠశాల అధ్యపాక సిబ్బది తదితరులు పాల్గొన్నారు.

## తూర్పు కాంగ్రెస్‌లో చేరికల జోరు

**కాంగ్రెస్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించిన కొండా దంపతులు**

*వరంగల్ ప్రతినిధి, నవంబర్ 01, (ప్రభాతవార్త*



వరంగల్ జిల్లా తూర్పు నియోజకవర్గంలో చాపకింద నీరులా బిఆర్ఎస్, బిజెపి పార్టీల నుంచి ముఖ్య నాయకులు, కార్యకర్తలు డివిజన్ల వారీగా కొండా దంపతులకు మద్దతు తెలుపుతూ కాంగ్రెస్ పార్టీలో చేరికలు కొనసాగుతున్నాయి. బుధవారం 13వ డివిజన్ బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు జన్ను అనిల్ కుమార్‌తో పాటు పలు డివిజన్లలోని ముఖ్య నాయకులు, కార్యకర్తలు హన్మకొండ రాంనగర్‌లోని కొండా దంపతుల క్యాంపు కార్యాలయంలో మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్‌రావు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి మురళీధర్‌రావు కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.


## జోష్ మీదున్న కాంగ్రెస్ నాయకులు

*నడికూడ,(ప్రభాతవార్త):*



రానున్న అసెంబ్లీ ఎన్నికల నేపధ్యంలో కాంగ్రెస్ పార్టీ పరకాల ఎమ్మెల్యే అభ్యర్థిగా సీనియర్ నాయకుడు, మాజీ ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డిని ప్రకటించడం కాంగ్రెస్ నాయకుల్లో, కార్యకర్తల్లో జోష్ నిండింది. పరకాలలో ఏర్పాటు చేసిన ముఖ్య నాయకుల సమావేశంలో నడికూడ మండలం నుండి పలువురు నాయకులు, కార్యకర్తలు ఎమ్మెల్యే అభ్యర్థి ప్రకాశ్‌రెడ్డిని కలిశారు. మండలంలోని రాయపర్తి గ్రామం నుండి పలువురు నాయకులు అభ్యర్థి ప్రకాశ్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. చెలుమల్ల సమ్మిరెడ్డి, చల్ల దేవేందర్‌రెడ్డి, తప్పర్తి రఘుపతి రెడ్డి, చిదిరిక కోటి అల్లం సారయ్య, వీర్ల శంకర్, కూరాకుల రమేష్ వీరితో పాటు గ్రామంలోని పలు సంఘాల వారు ఎమ్మెల్యే అభ్యర్థి ప్రకాశ్‌రెడ్డిని కలిసి వారి మద్దతు తెలిపారు. వీరితో పాటు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పర్నెం మల్లారెడ్డి ఉన్నారు. ఎలాగైనా కాంగ్రెస్ అభ్యర్థిని పరకాలలో గెలిపించుకుంటామనే భరోసా కల్పించారు

# జనగామ వార్త



## బీజేపీ పార్టీలో చేరిన వివిధ పార్టీ కార్యకర్తలు

దేవరుప్పుల, నవంబరు 1 ప్రభాతవార్త :



దేవరుప్పుల మండలకేంద్రంలోని మాదాపూర్ గ్రామానికి చెందిన వివిధ పార్టీల నాయకులు బీజేపీ మండల అధ్యక్షులు భాగాల నవీన్‌రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం బీజేపీ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి లేగ రామ్మోహన్‌రెడ్డి జిట్టబోయిన జగన్, చిలుకాని అశోక్‌యాదవ్, చిలుకాని మల్లేశ్, చిలుకాని దయాకర్, గుర్రం ప్రవీణ్, నవీన్, చుక్క రజనీకాంత్‌లకు బీజేపీ పార్టీకండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం రామ్మోహన్‌రెడ్డి మాట్లాడుతూ నరేంద్రమోడీ తీసుకొస్తున్న సంక్షేమ పథకాలు విధానాలు నచ్చి పార్టీలో అనేకమంది చేరుతున్నారని, పాలకుర్తి నియోజకవర్గం కేంద్రంలోని కార్యకర్తలు అందరిని కంటికి రెప్పలా కాపాడుకుంటానని అన్నారు. కార్యక్రమంలో ఎస్టీమోర్చా పాలకుర్తి అసెంబ్లీ కన్వీనర్ శ్రీనివాస్‌నాయక్, మానుకోట జిల్లా కార్యదర్శి రచ్చ కుమార్, రాజోజు నరసింహాచారి, రాజు తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీతోనే అభివృద్ధి సాధ్యం

### - లేగ రామ్మోహన్‌రెడ్డి

దేవరుప్పుల, నవంబరు 1 ప్రభాతవార్త :

దేవరుప్పుల మండలంలోని కోలుకొండ, చిన్నమడూరు గ్రామాలలో బుధవారం పాలకుర్తి నియోజకవర్గ బీజేపీ పార్టీ అభ్యర్థి లేగ రామ్మోహన్‌రెడ్డి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో లేగ రామ్మోహన్‌రెడ్డి మాట్లాడుతూ కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పనులు ప్రజలకు తెలియచేస్తూ అదేవిధంగా మన రాష్ట్రంలో కూడా అభివృద్ధి చెందాలంటే బీజేపీకి ఓటువేసి రాష్ట్రంలో పాలకుర్తి నియోజకవర్గంలో బీజేపీని అధికారంలోకి తీసుకరావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో చింత సృజన్, దుబ్బ రాజశేఖర్, కాసాని సత్తయ్య, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పచ్చని తెలంగాణలో చిచ్చుపెడుతున్న కాంగ్రెస్

జఫర్‌గడ్, నవంబరు 1 ప్రభాతవార్త :



ఎంతో ప్రశాంతంగా ఉన్న తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ చిచ్చు పెడుతుందని బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు జైపాల్‌రెడ్డి, మాజీ మార్కెట్‌చైర్మన్ అన్నం బ్రహ్మారెడ్డి అన్నారు. బుధవారం పార్టీ కార్యాలయం నుంచి కార్యకర్తలు కలిసి ప్రభాకర్‌రెడ్డిని కత్తితో దాడిచేసిన వారిని శిక్షించాలని తహసీల్దార్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ కొత్త ప్రభాకర్‌రెడ్డిపై హత్యచేసేందుకు పన్నాగం పన్నిన కాంగ్రెస్‌పార్టీపై వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్‌చేశారు. ఎంతో ప్రశాంతంగా ఉన్న తెలంగాణలో కాంగ్రెస్‌పార్టీ నాయకులు హత్యారాజకీయాలు చేయడం బాధాకరమన్నారు. రాజకీయాలంటే స్నేహపూర్వకంగా ఉండాలి కానీ ఇలా ఒకరిపై ఒకరు చంపుకునే విధంగా ఉండకూడదని, ఎప్పుడూ రాజకీయాలు శాశ్వతం కాదని గుర్తుంచుకోవాలని హితవుపలికారు. కార్యక్రమంలో క్లస్టర్ ఇన్‌చార్జిలు, పాక్స్‌చైర్మన్ తీగల కరుణాకర్‌రావు, ఇల్లందుల శ్రీనివాస్, గాదెపాక అయోధ్య, బొమ్మినేని పెద్దిరెడ్డి, జ్యోతి యాకయ్య, కడారి శంకర్, ఎంపీటీసీ ఎడ్ల వెంకటస్వామి, సర్పంచ్‌లు అశోక్, కుల్లారాజు, సింగారపు శ్రీధర్, ముజీబ్ పాల్గొన్నారు.

# మనబిడ్డల బంగారు భవిష్యత్‌కోసం హస్తం గుర్తుకు ఓటువేయండి

### -కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి

జనగామ టౌన్, నవంబరు 1 ప్రభాతవార్త :



మనబిడ్డల బంగారు భవిష్యత్‌కోసం హస్తం గుర్తుకు ఓటువేయాలని జనగామ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి అన్నారు. బుధవారం జనగామ మండలంలోని పెంబర్తి గ్రామంలో దుర్గమ్మ తల్లికి పూజలు నిర్వహించారు. అనంతరం పెంబర్తి, ఎల్లంల, సిద్దెంకి, పెద్దరాంచర్ల గ్రామాలలో గడప గడపకు తిరుగుతూ ప్రజలను ఆప్యాయంగా పలకరిస్తూ కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీ పథకాలను జనగామ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి ప్రచారం చేశారు. పెంబర్తి గ్రామంలో వివిధ పార్టీ ల నుంచి వందమంది కాంగ్రెస్‌లో చేరగా వారికి కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి పార్టీ కండువాకప్పి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీ పథకాలను ప్రజలకు వివరిస్తూ బీఆర్ఎస్ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి, పల్లా రాజేశ్వర్‌రెడ్డిలు ఇద్దరూ కబ్జాకోరులు అని, ఇలాంటి వ్యక్తికి ఓటువేసి పిల్లల భవిష్యత్‌ను ఆగం చేసుకోవద్దని ఆరోపించారు. వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని, బీఆర్ఎస్ వాళ్లు ప్రజలను భయభ్రాంతులకు గురిచేయడానికి మీ పెన్షన్లు పోతాయని, రైతుబంధు రాదని తప్పుడు ప్రచారాలు చేస్తున్నారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే అన్ని అలాగే అమలు అవుతాయని తెలిపారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు కొన్నె మహేందర్‌రెడ్డి, సేవాదళ్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి సుంకరిశ్రీనివాస్‌రెడ్డి, జిల్లా అధ్యక్షురాలు బడికె ఇందిర, లింగాల నర్సిరెడ్డి, వడ్లకొండ పాక్స్ డైరెక్టర్ వంగాల మల్లారెడ్డి, సీనియర్ నాయకులు సర్వల నర్సింగరావు, సిద్దెంకి గ్రామసర్పంచ్ సుంకరి నిర్మల, యూత్ జిల్లా అధ్యక్షులు బనుక శివరాజ్‌యాదవ్, ఎస్సీసెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి బక్క శ్రీనివాస్, సిద్దెంకి ఉపసర్పంచ్ ఉపేందర్‌రెడ్డి, పారుపల్లి ప్రభాకర్‌రెడ్డి, కౌన్సిలర్ వంగాల కళ్యాని, బండ్రుసిద్దులు, కాముని జయ, కొండల్‌రెడ్డి, సలేంద్ర శ్రీనివాస్, గాదెపాక మహేందర్, కొటేశ్వరరావు, గొలుసుల దుర్గేష్, అంబాల శ్రీనివాస్, సంకటి యాదగిరి, గొలుసుల దుర్గాచలం, యండి.సర్వర్, గాజుల రాజు, సాంబయ్య, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ గుండాల్లారా ఖబడ్దార్

రఘునాథపల్లి, నవంబరు 1 ప్రభాతవార్త :



కాంగ్రెస్ గుండాల్లారా ఖబడ్దార్.. బీఆర్ఎస్ పార్టీ శ్రేణులపైన ఈగ వాలినా సహించేది లేదని రాష్ట్ర అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తున్న బీఆర్ఎస్ పార్టీ నాయకులపై కాంగ్రెస్ పార్టీ కిందిస్థాయి కార్యకర్తలు చేస్తున్న హత్యా రాజకీయాలతో బీఆర్ఎస్ గెలుపు ఆపలేరని వారికి ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని పార్టీ మండల అధ్యక్షులు వారాల రమేష్ అన్నారు. మండలకేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో బుధవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ అభ్యర్థి కొత్త ప్రభాకర్‌రెడ్డిపై కాంగ్రెస్ హత్యాయత్నం చేయడం పిరికిపంద చర్యగా అభివర్ణించారు. ఈనెల 2న బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కడియం శ్రీహరి ముఖ్యకార్యకర్తల సమావేశం ఉంటుందని, రామన్నగూడెం, కోడూరు, గబ్బెట, కన్నాయపల్లి, మల్లంపల్లి, శివాజీనగర్, కంచనపల్లిలో నిర్వహించే సమావేశాలకు మండలంలోని పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, మహిళలు అధికసంఖ్యలో హాజరుకావాలన్నారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్‌చైర్మన్ ముసిపట్ల విజయ్, పార్టీ సీనియర్‌నాయకులు దొనికల రమాదేవి, కావటిరాజయ్య, జేరిపోతుల మహేందర్, శాగ నాగరాజు, సురేష్, శివరాత్రిరాజు, దుబ్బాక హరీష్, వివిధ గ్రామాల కార్యకర్తలు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్‌లో చేరిన బచ్చన్నపేట మండల బీజేపీ నేతలు

బచ్చన్నపేట, నవంబరు 1 ప్రభాతవార్త :



బచ్చన్నపేట మండలంలోని బీజేపీ ముఖ్యనేతలు బీఆర్ఎస్‌లో జనగామ నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డి సమక్షంలో బుధవారం చేరారు. పార్టీలో చేరిన వారిలో దబ్బకుంటపల్లి గ్రామ సర్పంచ్ ముక్కెర కరుణాకర్‌రెడ్డి, కొడ్వటూరు ఎంపీటీసీ నీల శైలజ రమేష్, దబ్బకుంటపల్లి గ్రామ ఉపసర్పంచ్ రాపాక రాజు, వార్డుసభ్యులు బండకింది చంద్రం, దాసరి కనకవ్వ, దాసరి శ్రీలత శ్రీనివాస్, మాజీ ఉపసర్పంచ్ కొంతం స్వామి, దండు యాదయ్య, దాసరి మల్లయ్య, బడకోలు నర్సింహారెడ్డి, చిర్ర మల్లేశం, బుట్టిరెడ్డి కరుణాకర్‌రెడ్డి, మాడిశెట్టి శ్రీనివాస్, దాసరి రాజు, నీలం సిద్దులు తదితరులు ఉన్నారు.

## మోసపూరిత కుట్రలు వద్దు

చిల్పూర్, నవంబరు 1 ప్రభాతవార్త :



దుబ్బాక నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కొత్త ప్రభాకర్‌రెడ్డిపై జరిగిన కుట్రపూరితమైన దాడిని చిల్పూర్ మండల బీఆర్ఎస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తుందని జనగామ జిల్లా గ్రంథాలయ చైర్మన్ ఎడవెల్లి కృష్ణారెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు భూక్య రమేష్ అన్నారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కడియం శ్రీహరి ఆదేశాల మేరకు పార్టీ కార్యకర్తలు, నాయకులతోకలిసి చిల్పూర్ తహసీల్దార్ కార్యాలయ అధికారికి ప్రభాకర్‌రెడ్డిపై దాడిచేసిన వారిని కఠినంగా శిక్షించాలని వినతిపత్రం అందచేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఏదైనా ఉంటే ప్రజల్లో ఓట్లరూపంలో పోటీపడాలి తప్ప భౌతిక దాడులకు కాదని వారు తీవ్రంగా హెచ్చరించారు. ఇటువంటి చర్యలు ఇంకోసారి జరగకుండా చూసుకోవాలని ఎలక్షన్ కమిషన్‌కు, మండల తహసీల్దార్‌కు విజ్ఞప్తిచేసినట్లు తెలిపారు. ఓటమి భయంతోనే ఇటువంటి దాడులకు పాల్పడుతున్నారు తప్ప మరేం లేదని, మరొకసారి ఇటువంటి చర్యలు చేస్తే ప్రతిపక్షాలకు గుణపాఠం చెపుతామని హెచ్చరించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ జగన్‌మోహన్‌రెడ్డి, చిల్పూర్ గుట్ట దేవస్థానం చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్‌రావు, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు మామిడాల లింగారెడ్డి, జనగామ యాదగిరి, ఇల్లందులసుదర్శన్, చిల్పూర్‌సర్పంచ్ రాజ్‌కుమార్, మండలనాయకులు బొమ్మిశెట్టి బాలరాజు, సమ్మయ్య, సంపత్, వెంకటేశ్ పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన బీఆర్ఎస్ మండలనాయకులు

దేవరుప్పుల, నవంబరు 1 ప్రభాతవార్త :



దేవరుప్పుల మండలంలోని మన్‌పహాడ్ గ్రామానికిచెందిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు కడియం అంజయ్య–శోభ దంపతుల కుమార్తె రేవతి–తిరుమలేశ్ వివాహానికి మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు ఆదేశాల మేరకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించినట్లు పార్టీ మండల ముఖ్యనాయకులు ఏల సుందర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వర్రె మధు, ఎంపీటీసీ మహ్మద్ జాకీర్ హుస్సేన్, గ్రామపార్టీ ప్రధాన కార్యదర్శి జోగు వీరస్వామి, మాజీసర్పంచ్ దావుల వెంకన్న, కడియం బక్కయ్య, కడియం నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల విభాగం సిబ్బందితో జిల్లా ఎన్నికల అధికారి సమీక్షా సమావేశం

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*

బుధవారం జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సిహెచ్. శివలింగయ్య జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఎన్నికల విభాగం సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ శాసనసభ ఎన్నికలు 2023 నిర్వహణ నేపథ్యంలో జిల్లాలోని మూడు నియోజకవర్గాల పరిధిలో ఎన్నికల విధులు నిర్వహిస్తున్న కలెక్టరేట్ రెవెన్యూ సిబ్బంది నిత్యం అందుబాటులో ఉంటూ ఎన్నికల విధులు నిర్వహించాలన్నారు. ఇప్పటికే ఎన్నికల నిర్వహణకు సంబంధించి విభాగాల వారీగా సిబ్బందిని నియమించడం జరిగిందని వారికి కేటాయించిన పనులు, రిటర్నింగ్ అధికారుల కార్యాలయాలతో సమన్వయ పరుస్తూ రోజువారి నివేదిక సమర్పించాలన్నారు. ఎన్నికల ప్రక్రియ పూర్తయ్యేంత వరకు సిబ్బంది సాధారణ



సెలవులు పెట్టకూడదన్నారు. కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన ప్రత్యేక కంట్రోల్‌రూములు, సర్వేలైన్స్ సిస్టమ్, మీడియా సెంటర్, ఎన్నికల విభాగం హెల్ప్‌లైన్ సెంటర్ నిత్యం పనిచేస్తూ అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. ఈ సమీక్షా సమావేశంలో జిల్లా సహాయ ఎన్నికల అధికారిని సుహాసిని, కలెక్టరేట్ పరిపాలన అధికారి పి. రవీందర్, ఎన్నికల విభాగం తహసీల్దార్ శ్రీనివాస్, సూపరింటెండెంట్లు తదితరులు పాల్గొన్నారు. అనంతరం జనగామ పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ గోదాములలో ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్‌లను భద్రపరిచే ప్రదేశాలను సహాయ ఎన్నికల అధికారిణి సుహాసిని, జనగామ రిటర్నింగ్ అధికారి మురళీకృష్ణ సంబంధిత అధికారులతో కలిసి సందర్శించారు.

# ఎమ్మెల్యే సమక్షంలో బిఆర్ఎస్‌లో చేరికలు

*పరకాల, నవంబర్ 1, ప్రభాతవార్త*

పరకాల మండలంలోని మల్లక్కపేట గ్రామానికి చెందిన కాంగ్రెస్, బిజెపి పార్టీలకు చెందిన 50 మందికి పైగా బిఆర్ఎస్ ప్రభుత్వం సంక్షేమ పథకాలకు ఆకర్షితులై బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి, ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. వీరికి బిఆర్ఎస్ పార్టీ కండువా కప్పి సాధారంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ధర్మారెడ్డి మాట్లాడుతూ ప్రతి కార్యకర్తకు అండగా ఉంటానని, వారికి ఏ కష్టం వచ్చినా వెన్నుదన్నుగా ఉంటూ కంటికి రెప్పలా కాపాడుకుంటున్నాన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం సంక్షేమ పథకాలు నిరుపేద కుటుంబాలకు బాసటగా నిలిచాయన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాడ్డాక సస్యశ్యామలంగా మారిందన్నారు. ఏ ప్రభుత్వం చేయని అభివృద్ధి బిఆర్ఎస్ ప్రభుత్వం



చేపట్టిందని తెలిపారు. సాధారణ ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీ ముచ్చటగా మూడోసారి గెలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఎవరెన్ని కుట్రలు పన్నినా బిఆర్ఎస్ పార్టీ గెలుపును అపలేరన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

**బిఆర్ఎస్‌లో చేరిన బిజెపి వార్డు సభ్యుడు...**

పరకాల మండలం వెంకటాపురం గ్రామానికి చెందిన సీనియర్ నాయకులు, వార్డు సభ్యుడు మునిగాల సంతోష్ రావు, కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి సమక్షంలో బిఆర్ఎస్‌లో చేరారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటిసి సిలివేరు మొగిలి, మండల పార్టీ అధ్యక్షులు, వైస్ ఎంపిపి చింతిరెడ్డి ముధుసూదన్ రెడ్డి, ఉప సర్పంచ్ ఒడ్డేపల్లి సంపత్, రైతు బంధు కో ఆర్డినేటర్ మునిగాల విద్యాసాగర్ రావు, ఆముదాలపల్లి అశోక్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వం

**-కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటా**

**- కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రేవూరి ప్రకాష్‌రెడ్డి**

*పరకాల, నవంబర్ 1, ప్రభాతవార్త*

రాభోయేది కాంగ్రెస్ ప్రభుత్వమని కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటానని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రేవూరి ప్రకాష్‌రెడ్డి అన్నారు. మంగళవారం పరకాల పట్టణంలోని పరకాల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి రేవూరి ప్రకాష్‌రెడ్డి, శ్రీభవాణి కుంకుమేశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. అనంతరం స్వర్ణ గార్డెన్స్ ఫంక్షన్‌హాల్‌లో నిర్వహించిన పరకాల, నడికూడ ఆత్మకూరు, స్వర్ణ గార్డెన్స్ ఫంక్షన్‌హాల్‌లో నిర్వహించిన పరకాల, నడికూడ, ఆత్మకూరు, దామెర, గీసుగొండ, సంగెం మండలాలకు చెందిన ముఖ్య కాంగ్రెస్ కార్యకర్తల సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రేవూరి ప్రకాష్‌రెడ్డి మాట్లాడుతూ అప్పుల తెలంగాణ మార్చిన ఘనత బిఆర్ఎస్ పార్టీకే దకుకతుందని ఎద్దేవా చేశారు. ఎన్నో ఏండ్లుగా



రైతులు సాగు చేసుకుంటున్న భూములకు దరణి పేరుతో పట్టాలివ్వకుండా రైతుల హక్కులను కాలరాశారన్నారు. భూస్వాముల కోసమే కేసిఆర్ ధరణిని తీసుకొచ్చి, పేదల భూములను కోసమే కేసిఆర్ దరణిని తీసుకొచ్చి, పేదల భూములను లాక్కుంటున్నారని ఆయన అన్నారు. కాంగ్రెస్ హాయాంలో 58వేల మెగా డీఎసీస వేసి, ఉద్యోగాలను భర్తీ చేశారన్నారు. కాంగ్రెస్ పాలనలో భూములిచ్చామని, ఇండ్లు ఇచ్చామన్నారు. పేదల సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ పాలన కొనసాగిందన్నారు. రెసిడెన్షియల్ కాలేజీలు, రెసిడెన్షియల్ స్కూల్, బ్రిడ్జిలు, సీసీ రోడ్లు, సబ్ స్టేషన్లు, తెచ్చిన గనత కాంగ్రెస్‌దేనన్నారు. మండలానికొక రెసిడెడ్షియల్, పాలిటెక్నికల్ కళాశాలలను తీసుకొచ్చామన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో రవాణా వ్యవస్థను మెరుగు పరిచేందుకు లింకు రోడ్లను ఏర్పాటు చేశామన్నారు. ప్రజల త్యాగాలను గుర్తించి కాంగ్రెస్ పార్టీ తెలంగాణను ఇచ్చిందన్నారు. అభివృద్ధి సంక్షేమం, మానవత్వం, సిద్ధాంతాలకు కట్టుబడి కాంగ్రెస్ పార్టీ పనిచేసిందన్నారు. ఏ నాయకుడికైనా తన ప్రాంతాభివృద్ధిపై మమకారం, తపన ఉండాలే తప్ప ప్రజలను అబద్ధాలు, బిఆర్ఎస్ చెప్పి మోసం చేయడం కరెక్ట్ కాదన్నారు. ఎన్నికంటే పండుగ కాదని, మీ పిల్లల భవిష్యత్తు అని ఆయన అన్నారు. కాంగ్రెస్ ప్రవేశపెట్టిన పథకాలను హామీలను అన్ని వర్గాల ప్రజల నుంచి మంచి స్పందన వస్తుందన్నారు. కాంగ్రెస్ పార్టీ బడుగు బలహీణ వర్గాల పార్టీ ప్రతి ఒక్కరు కాంగ్రెస్ పార్టీ గెలుపునకు కృషి చేయాలన్నారు. సుస్థిర పాలన అందించడం ఒక్క కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని అన్నారు. వచ్చే ఎన్నికల్లో తెలంగాణ ప్రజలను మోసం చేసిన బిఆర్ఎస్ పార్టీని గద్దె దింపాలన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన ఆరు పథకాలతో అన్ని వర్గాల ప్రజలు, మహిళలు, రైతులు, నిరుద్యోగులకు మేలు జరుగుతుందన్నారు. పరకాలలో చల్లా ధర్మారెడ్డి భూకబ్జాలు అధికమయ్యాయని, ఆయన అక్రమాలకు ముగింపు పలకాలంటే పరకాల గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగరాలని కోరారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసిఆర్ ఆయన కుటుంబ అవినీతి పెచ్చు పెరిగిపోయిందని విమర్శించారు. నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ జెండాను ఎగురవేయాల్సిన బాధ్యత కూడా పార్టీ కార్యకర్తలపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పరకాల, నడికుడ, మండలాల అధ్యక్షుడు కట్కూరి దేవేందర్‌రెడ్డి, బుర్ర దేవేందర్‌గౌడ్, యువజన అధ్యక్షుడు కొయ్యడ శ్రీనివాస్, ఆయా మండలాల ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పాలకుర్తి వార్త

# ప్రతీ ఇంటికి సంక్షేమ ఫలాలు

**- ఇంటింటి ప్రచారంలో బీఆర్ఎస్ అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డి**

*జనగామ, నవంబరు 1 ప్రభాతవార్త :*



బీఆర్ఎస్ పార్టీ ప్రభుత్వం ఆధ్వర్యంలో ప్రతీ ఇంటింటికి సంక్షేమ ఫలాలు అందుతున్నాయని జనగామ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి పల్లారాజేశ్వర్‌రెడ్డి అన్నారు. బుధవారం జనగామ పట్టణంలో నిర్వహించిన ఇంటింటి ప్రచార కార్యక్రమంలో పల్లారాజేశ్వర్‌రెడ్డి పాల్గొని ఇంటింటికి తిరుగుతూ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 30వ తేదీన జరిగే పోలింగ్‌లో బీఆర్ఎస్‌కు ఓటువేసి తనకు ఒక అవకాశం కల్పించాలని ఓటర్లను ప్రాధేయపడ్డారు. ఒక అవకాశం ఇస్తే ఐదేళ్లపాటు మీకు సేవ చేసుకుంటానని, బీఆర్ఎస్ హయాంలో ప్రతీ ఇంటికి సంక్షేమ ఫలాలు అందుతున్నాయని తెలిపారు. మీరు వేసే ఓటుపై జనగామ అభివృద్ధి ఆధారపడి ఉంటుందని, ఎన్నికల సమయంలో వచ్చిపోయే వారిని నమ్మి మోసపోకూడదని ఓటర్లకు తెలిపారు. మున్సిపల్ చైర్‌పర్సన్ పోకల జమున లింగయ్య, వైస్‌చైర్మన్ మేకల రాంప్రసాద్, కౌన్సిలర్ గాడిపల్లి ప్రేమలతారెడ్డి, కౌన్సిలర్లు అరవింద్‌రెడ్డి, సమద్, దయాకర్‌తోపాటు జనగామ మీడియా ఇన్‌చార్జి బండ యాదగిరిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

*జఫర్‌గడ్, నవంబరు 1 ప్రభాతవార్త :*



ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఫైనాన్స్ డీపీఎం వరలక్ష్మీ అన్నారు. బుధవారం మండలంలోని ఉప్పుగల్ గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు ఈసందర్భంగా మాట్లాడుతూ రైతులకు గిట్టుబాటు రావాలంటే తప్పనిసరిగా ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలోనే ధాన్యం విక్రయించాలని కోరారు. సన్నధాన్యానికి వరి మద్దతు ధర ఏగ్రేడ్ రూ. 2203, బీగ్రేడ్ రూ. 2183 ధర లభిస్తుందన్నారు. దీనిని గ్రహించి రైతులందరు ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద ధాన్యాన్ని విక్రయించాలని, వరిధాన్యం కొనుగోలు కేంద్రానికి ధాన్యాన్ని తాలులేకుండా తీసుకరావాలన్నారు. ఏపీఎం సురేందర్, సీసీ మెరుగు నర్సింగం, పులి లక్ష్మీ, వి. శ్రీలత, ఇ. మమత, జి. ప్రేమలత, రజిత, వివోఏఎస్ విజయ, శ్రీవాణి పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి పరామర్శ

*జనగామ, నవంబరు 1 ప్రభాతవార్త :*

కొడకండ్ల మండలకేంద్రంలోని నిరుపేద కుటుంబానికి చెందిన నేత కార్మికుడు వెంగల్‌దాస్ శ్రీనివాస్ అకాల మరణం చెందగా బుధవారం సర్పంచ్ పసునూరి మధుసూదన్ వారి కుటుంబాన్ని పరామర్శించి ఒక క్వింటాల్ బియ్యం అందచేశారు. అదేవిధంగా మంత్రి దయాకర్‌రావుకు సర్పంచ్ ఈవిషయాన్ని తెలియచేయగా మంత్రి ఆదుకుంటామని తెలిపారన్నారు.

జయశంకర్ వార్త
భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు

## పోరాబాటలో ఏఐటియుసి ఉజ్వల చరిత్ర

*భూపాలపల్లి, నవంబర్01, ప్రభాతవార్త*



పోరుబాటలో ఏఐటియసి ఉజ్వల చరిత్ర అని భూపాలపల్లి బ్రాంచీ సెక్రటరీ మోటపలుకుల రమేష్ అన్నారు. ఏఐటియుసి 104వ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా మోటపలుకుల రమేష్ మాట్లాడుతూ భారతదేశంలో స్వాతంత్ర్యంకు ముందే కార్మికుల సమస్య పరిష్కారానికి స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గోనేందుకు 1920 స్థాపించిన ఏఐటియుసిది ఉజ్వల చరిత్ర అని అన్నారు. అమెరికాలోని చలసాని వెంకటరామారావు చికాగో నగరంలో 1886 మే నెలలో 8 గంటల పనిదినం కోసం కార్మికులు సమ్మె చేయటం జరిగిందన్నారు. ఏఐటియుసి 104వ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గోన్నారు.

## నూతన కార్యాలయాన్ని ప్రారంభించిన కలెక్టర్

*భూపాలపల్లి, నవంబర్01, ప్రభాతవార్త*



సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయంను బుధవారం జిల్లా కలెక్టర్ భవేశ్‌మిశ్రాతో కలసి డీఈఓ ఎన్ రామ్‌కుమార్ ప్రారంభించారు. అన్ని కార్యాలయాలు ఒకే ఆవరణలో ఉండటం వలన ప్రజలకు మెరుగైన సేవలు అందించటం జరుగుతుందని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, అసిస్టెంట్ డైరెక్టర్ రాజేందర్, సూపరెండెంట్ శ్రీధర్, నోడల్ అధికారి దేవరాజం తదితరులు పాల్గోన్నారు.

## బ్రదర్ అనిల్‌కుమార్‌ను కలసిన అప్పం కిషన్

*భూపాలపల్లి, నవంబర్01, ప్రభాతవార్త*

హైదరాబాద్‌లోని లోటస్‌ఫాండ్ నివాసంలో బ్రదర్ అనిల్‌కుమార్‌ను మర్యాద పూర్వకంగా వైఎస్సార్ టీపీ భూపాలపల్లి జిల్లా అద్యక్షుడు అప్పం కిషన్ బుధవారం మర్యాద పూర్వకంగా కలిసారు. భూపాలపల్లి నియోజక వర్గంలో జరుగుతున్న ఎన్నికల పరిణామాలపై చర్చించారు. ఈ ఎన్నికల్లో వైఎస్సార్ టీపీ భూపాలపల్లి నియోజక వర్గంలో గెలుపు లక్ష్యంగా పనిచేయాలని నిర్ధేశం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు పల్లి తిరుపతి, అల్లి అర్జున్, ఎడ్ల రమేష్, శ్రీధర్, సురేందర్ తదితరులు పాల్గొన్నారు.



# బిఆర్ఎస్ ఇంటింటి ప్రచారం

*భూపాలపల్లి, నవంబర్01, ప్రభాతవార్త*

భూపాలపల్లి మున్సిపాలిటి పరిధిలోని పలు వార్డులలో బుధవారం బిఆర్ఎస్ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి గండ్ర వెంకటరమణారెడ్డిని గెలిపించాలని కోరుతూ ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి బిఆర్ఎస్ ఎన్నికల హామీ పత్రంను అందజేసి కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. 30వ వార్డులో పట్టణ అద్యక్షుడు కటకం జనార్ధన్, భారత జాగృతి జిల్లా అద్యక్షుడు మాడ హరీష్‌రెడ్డి, బిఆర్ఎస్ మైనార్టీ అద్యక్షుడు ఎండీ కరీం, బుర్ర రాజుగౌడ్, వార్డు అద్యక్షుడు కేటీ చిత్రజన్ నాయకులు, కార్యకర్తలు పాల్గోన్నారు. 24వ వార్డు కారల్‌మార్స్క్ కాలనీలో గడపగడపకు ప్రచారం నిర్వహించిన బిఆర్ఎస్ నాయకులు సీఎం కేసిఆర్‌ను మూడవ సారి సీఎంగా గెలిపించాలని కోరారు. ఈ ప్రచారంలో కౌన్సిలర్ సిరుప అనిల్, నాగుల రాజిరెడ్డి, కేవి



అశోక్, సాబిర్‌ఖాన్, గడ్డం కుమార్‌రెడ్డి, రాజమొగిలి, మిర్యాల శ్రీనివాస్, సాయికుమార్, సదానందం తదితరులు పాల్గోన్నారు. అదే విధంగా పట్టణంలోని 19వ వార్డులో కౌన్సిలర్ హరీష్‌రెడ్డి ఆద్వర్యంలో నాయకులు, కార్యకర్తలు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు గుమ్మడి భాగ్యలక్ష్మి, చిన్నాల ప్రవీణ్, చల్లా తిరుపతిరెడ్డి, మియాపురం శ్రీనివాస్, కౌటం దేవా, మైనాల నరేష్, బైరెడ్డి లక్ష్మారెడ్డి, పోలవేని మహేందర్ తదితరులు పాల్గోన్నారు. 20వ వార్డులో వార్డు అద్యక్షులు రడపాక రమేష్ ఆద్వర్యంలో శాంతినగర్, హనుమాన్‌నగర్‌లలో ప్రచారం నిర్వహించగా మాజీ ఎంపిపి శేషాల వెంకన్న, ఆలయ కమిటీ డైరెక్టర్ గడ్డం రాజు, శ్రీకాంత్‌పటేల్, కల్లెపల్లి నగేష్, రడపాక పవన్‌కళ్యాణ్ తదితరులు పాల్గోన్నారు.

## కుటుంబ పాలనకు చరమగీతం పాడాలి

### బీజేపీ అభ్యర్థి చందుపట్ల కీర్తిరెడ్డి

*భూపాలపల్లి, నవంబర్01, ప్రభాతవార్త*



సీఎం కేసిఆర్ కుటుంబపాలనకు చరమగీతం పాడాలని భూపాలపల్లి నియోజక వర్గ బీజేపీ అభ్యర్థి చందుపట్ల కీర్తిరెడ్డి అన్నారు. బుధవారం రేగొండ మండలం కొడవటంచ శ్రీ లక్ష్మినర్సింహాస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం మండలంలోని గుడెపల్లి, భాగర్థిపేట, దుంపిల్లపల్లి గ్రామాల్లో మండల పార్టీ అద్యక్షుడు దాసరి తిరుపతిరెడ్డి ఆద్వర్యంలో కీర్తిరెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కీర్తిరెడ్డి మాట్లాడుతూ భూపాలపల్లి నియోజక వర్గ ప్రజలు ఈ ఎన్నికల్లో బీజేపీని గెలిపించుటకు సిద్దంగా ఉన్నారని అన్నారు. గండ్ర రమణారెడ్డి, గండ్ర సత్యనారాయణరావుల స్వభావాలు ఇద్దరివి ఒక్కటే అని వారిని నమ్మి ఓటు వేసి మోసరాదని కోరారు. తెలంగాణ రాష్ట్రంలో కుటుంబపాలన సాగుతుందని ఈసారి ఓటుతో వారి పాలనను అంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఏడునూతుల నిషిధర్‌రెడ్డి, నాయకులు లింగంపల్లి ప్రసాద్‌రావు, పోసాని తిరుపతిరావు, కాంతాల సర్వోత్తమరెడ్డి, మెతుకుపల్లి బుచ్చిరెడ్డి, పెండెల రాజు, కాంతాల నారాయణరెడ్డి, బండి శ్రీను తదితర నాయకులు పాల్గోన్నారు.

## చల్లా గెలుపు కోసం యువత ముందు నడవాలి

**-లక్ష మెజారిటీతో లక్ష్యంగా యువత పాటు పడాలి**

**-హాట్రిక్ సాధించి,చల్లాను మంత్రి చేసుకోవాలి**

**-నియోజకవర్గ సోషల్ మీడియా కో ఆర్డినేటర్ ఇంగిలి వీరేష్ రావు**

*పరకాల, నవంబర్ 1, ప్రభాతవార్త*

పరకాల బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి చల్లా ధర్మారెడ్డి గెలుపు కోసం యువత ముందు ఉండి కృషి చేయాలని పరకాల నియోజకవర్గ సోషల్ మీడియా కో ఆర్డినేటర్ ఇంగిలి వీరేష్ రావు అన్నారు.బుధవారం పరకాల పట్టణంలోని 4, 16వ వార్డులలో ఏర్పాటు చేసిన యూత్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ పరకాల నియోజకవర్గాన్ని గతంలో ఎన్నడూ లేని విధంగా అన్ని రంగాల్లో అభివృద్ధి చేసిన ఘనత చల్లా ధర్మారెడ్డిదే అన్నారు.పరకాల నియోజకవర్గంలో ప్రతీ గ్రామానికి సీసీ రోడ్లు,బీటీ రోడ్లు,గ్రామ పంచాయతీ భవనాలు,మహిళా భవనాలు నిర్మించిన ఘనత చల్లా ధర్మారెడ్డికే దక్కుతుంది అని ,యువతకు చల్లా ట్రస్ట్ ద్వారా ఉచిత కోచింగ్ అందచేయడం ద్వారా వందలాది మంది పోలీసులుగా ఉద్యోగాలు పొందారన్నారు.గీసుగొండ,సంగెం, మండలాల పరిధిలో నిర్మిస్తున్న కాకతీయ మెగా టెక్స్‌టైల్స్ పార్కులో స్థానికులకే 12 వేల ఉద్యోగాలు ఇచ్చేలా ప్రణాళికలు అమలు చేస్తున్న ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ఈ ఎన్నికల్లో లక్ష మెజారిటీతో,సీఎం కేసీఆర్‌కి హాట్రిక్ విజయాన్ని కానుకగా ఇచ్చి మంత్రిని చేసుకోవాలని యువతకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పట్టణ యూత్ ప్రదాన కార్యదర్శి దుప్పటి సుజయ్ రానా, యూత్ నాయకులు మేకల అశోక్, రత్న రామకృష్ణ, బోజ్జం రాకేష్, బొజ్జం అరుణ్, వీర్ల అజయ్, ఆకర్ష్, సాయి తదితరులు పాల్గొన్నారు.

## మాదిగల యుద్ధభేరి మహసభను విజయవంతం చేయాలి

*చిట్యాల, నవంబర్ 1, ప్రభాతవార్త*



ఈనెల 5న జరిగే మాదిగల యుద్ధభేరి మహసభను విజయవంతం చేయాలని మాదిగల జాతీయ కార్యదర్శి రేణికుంట్ల కొమురయ్య, రాష్ట్ర కార్యదర్శి శాస్త్రాల తిరుపతి, జిల్లా అధ్యక్షుడు ఎలుకటి రాజయ్యలు పిలుపునిచ్చారు. ఈమేరకు బుధవారం చిట్యాల మండల అధ్యక్షుడు అల్లకొండ కుమార్ ఆధ్వర్యంలో వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించారు. జాతీయ అధ్యక్షుడు మేడి పాపయ్య, రాష్ట్ర అధ్యక్షుడు వంగపల్లి శ్రీనివాస్ మాదిగల పిలుపు మేరకు మాదిగలు అత్యధిక సంఖ్యలో హజరై మహసభను విజయవంతం చేయాలని కోరారు. ఎన్నికల్లో బిజేపి, బిఆర్ఎస్ పార్టీలు అసత్యపు హామీలు ఇచ్చి గద్దెనెక్కాయని మండిపడ్డారు. రానున్న ఎన్నికల్లో పార్టీలకు తగిన గుణపాఠం చెప్పాలని తెలిపారు. జంజర్ల రవి, గుర్రపు రాజమౌళి, దాసరపు సాంభయ్య, శనిగరపు మొగిలి, ఆరపల్లి సారయ్య, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ యూత్ జిల్లా జనరల్ సెక్రేటరిగా ప్రశాంత్

*కొత్తగూడ నవంబర్ 1 ప్రభాతవార్త*



కాంగ్రెస్ పార్టీ యూత్ జిల్లా జనరల్ సెక్రేటరిగా నోముల ప్రశాంత్, ఓబిసి జిల్లా జనరల్ సెక్రేటరిగా వల్లపు రంజిత్, కొత్తగూడ మండల సోషల్‌మీడియా ఇన్‌చార్జిగా కందుల సందీప్ ఎన్నికయ్యారు. ములుగు ఎమ్మెల్యే సీతక్క మహబూబాబాద్ జిల్లా డీసీసీ ఆధ్యక్షులు భరత్‌చందర్‌రెడ్డి ఆదేశాలమేరకు ఈ నియామకాలు చేపట్టినట్లుకొత్తగూడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వజ్జ సారయ్య ప్రకటించారు. తమపై నమ్మకంతో పదవుల్లో నియమించినందుకు ములుగు ఎమ్మెల్యే సీతక్క మహబూబాబాద్ జిల్లా డీసీసీ ఆధ్యక్షులు భరత్‌చందర్‌రెడ్డి, కొత్తగూడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వజ్జ సారయ్యకు వారు కృతజ్ఞతలు తెలిపారు.

# వేటమార్గాన బయలుదేరిన శ్రీవేంకటేశ్వరస్వామి



గార్ల, నవంబర్1 ప్రభాతవార్త: స్వయాన తిరుమల తిరుపతి ఏడుకొండల వేంకటేశ్వరస్వామి వేటమార్గాన వచ్చి మర్రిగూడెం సమీపాన స్వయంభూగా వెలసిన శ్రీవేటవేంకటేశ్వ రస్వామి పార్వేట ఉత్సవంలో భాగంగా బుధవారం సాయంత్రం అశ్వవాహనంపై వేటమార్గానా బయలుదేరారు. శ్రీదేవి భూదేవి సమేత శ్రీవేటవేంకటేశ్వర స్వామి బ్రహోత్స వాలలో భాగంగా స్వామివారి ఆలయంలో అర్చకులు స్వామివారికి ఉదయం 7గం.లకు ప్రాభోదకి, 8గం.లకు నిత్యహవనము, బలిహరణ వంటి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేటవేంకటేశ్వరస్వామిని పూలమాలలతో ఘనంగా అలంకరించి, ఆనవాయితీగా సాయంత్రం రంగురంగుల పూలతో అలంకరించిన అశ్వావాహంపై స్వామివారి అలంకరించి వేటమార్గంను కనుల పండువగా నిర్వహించారు. ఈసందర్భంగా అర్చకులు మాట్లాడుతు మనల్ని కరుణించడానికి వేంకటాద్రి తిరుమల ఆనందనిలయం నుండి దిగివచ్చి గార్ల గ్రామంలోని రామాయణం వెంగళయ్య కోరిక మేరకు వారి వంశమునకు నిరంతరం సేవాభాగ్యం ప్రసాదించుటకు వారి అమ్మాయినే వివాహం చేసుకొని స్వయంభూగా ఇచ్చట వెలసినట్లు పురాణాల ఆధారంగా తెలుస్తుందని అన్నారు. రామాయణం వంశమునకు నిరంతర దర్శన, సేవాభాగ్యము ప్రసాదించి స్వయంభూగా వెలసి అర్చరూపంలో నిత్యపూజలందుకుంటున్నాడన్నారు. కలౌ వేంకటనాయక అని సూక్తి అనగా వేంకటేశ్వరుడే ప్రత్యక్ష దైవవం, వేంకటాద్రికి సమానమైనటువంటి పుణ్యతీర్థం విశ్వంలో ఎక్కడా లేదు అలాగే వేంకటేశునితో సమానమైన దేవుడు లేడని దాని అర్థమని తెలిపారు. శ్రీవారు స్వయాన వేటమార్గాన వచ్చి స్వయంభూగా వెలిసిన వేటవేంకటేశ్వర స్వామికి తెప్పోత్సవం మరుసటి రోజు ఆలయంలో గరుఢసేవలు నిర్వహించడం, పార్వేట ఉత్సవంలో భాగంగా స్వామివారిని అశ్వవాహనంపై వేటమార్గంలో బయలుదేరడం ఆనవాయితీ అన్నారు. అనంతరం ఆలయంలో రాత్రి గం.8.05 ని.లకు మమాపూర్ణాహుతి నిర్వహించడం జరిగింది. ఈకార్యక్రమంలో మేజర్ పంచాయితీ సర్పంచ్ అజ్మీర బన్సిలాల్, ఆలయ కార్యనిర్వహణ అధికారిణి నందనం కవిత, ఆలయ చైర్మన్ బాణోత్ అమర్‌చంద్, వైస్‌చైర్మన్ బూడిద రాణి, ప్రధాన కార్యదర్శి మాళోత్ రమేష్, కార్యవర్గం మల్లం పరీక్షన్ నరేందర్, మేకల వెంకటేశ్వర్లు, వంశంపారంపర్య అర్చకులు రామాయణం రామాచార్యులు, యాదగిరిస్వామి, రమేష్‌స్వామి, మధుస్వామి, గోవిందుస్వామి, అచ్యుతానందస్వామి, భక్తులు కోటవంశస్తులు కోట పాపారావు, భక్తులు తదితరులున్నారు.

# హంసవాహన సేవలో శ్రీవేటవేంకటేశ్వర స్వామి



గార్ల, నవంబర్1 ప్రభాతవార్త: మండల పరిధి మర్రిగూడెం సమీపాన స్వయంభూగా వెలసిన శ్రీపురం దేవాలయంలో మంగళవారం రాత్రి శ్రీదేవిభూదేవి సమేత శ్రీవేట వేంకటేశ్వరస్వామికి హంసవాహన సేవ వైభవంగా నిర్వహించారు. కోరుకున్న భక్తులకు కొంగు బంగారంగా స్వయంభూగా వెలసిన శ్రీవేట వెంకటేశ్వస్వామి బ్రహోత్సవాలలో ఆలయంలో తెప్పోత్సవం అనంతరం హంసవాహన సేవా నిర్వహించడం ప్రతియేటా ఆనవాయితీగా వస్తుంది. వంశపారంపర్య అర్చకులు స్వామివారి ఆలయంలో రాత్రి 7గం.లకు వేద మంత్రోత్సరణలతో నిత్యహవనము, బలిహరణము నిర్వహించారు. రాత్రి గం. 8.05ని.లకు అంగరంగ వైభవంగా అలంకరిం చిన ప్రత్యేక హంసరథంపై స్వామి అమ్మవారలను అలంకరించారు. దేవాదాయశాఖ కార్యనిర్వహణ అధికారిణి నందనం కవిత, ఆలయచైర్మన్ బాణోత్ అమర్‌చంద్, ఉపాధ్యక్షులు బూడిదరాణి, ప్రధానకార్యదర్శి మాళోత్ రమేష్, సభ్యులు పరీక్షన్‌నరేందర్, మేకల వెంకటేశ్వర్లు, భక్తులు టిటిడి ప్రచారమండలి కమిటి సభ్యులు మాళోత్ రాములునాయక్, భూక్య రాములు నాయక్,లు స్వామివారికి హరతీఇచ్చి గోవిందా నామస్మరణ చేస్తు హంసరథాన్ని ప్రారంభించారు. వేదమంత్రాల ఉచ్చరణ, సన్నాయి, మేళతాళాలతో ఆలయం చుట్టు ఏడుకొండలవాడ వేంకటరమణ గోవిందా.. గోవిందా.. నామస్మరణాలతో కనులపండువగా నిర్వహించారు. అనంతరం అర్చకులు సదస్యం, తీర్థప్రసాదగోష్టి నిర్వహించారు. ఈకార్యక్రమంలో అర్చకులు రామాయణం రామాచార్యులు, యాదగిరిస్వామి, రమేష్‌స్వామి, మధుస్వామి, గోవిందుస్వామి, అచ్యుత్‌తానందస్వామి, భక్తులు వేమిశెట్టి శ్రీనివాస్, కోట పాపారావు, పాల్గొన్నారు.

## శ్రీవారి గరుఢసేవలో కవి అరుణ్‌గౌడ్ దంపతులు



గార్ల, నవంబర్1 ప్రభాతవార్త: ఏడుకొండల వేంకటేశ్వర స్వామి వేటమార్గానా వచ్చి మండల పరిధి మర్రిగూడెం సమీపాన స్వయంభూగా వెలసిన శ్రీదేవి భూదేవి సమేత శ్రీవేట వేంకటేశ్వరస్వామి గరుఢ సేవలో గార్ల నివాసి, విశ్రాంత గెజిటెడ్ అధికారి, స్వయాన స్వామివారి పాటలు రాసి సమర్పించిన కవి బూడిద అరుణ్‌గౌడ్, సతిమణి ఆలయ వైస్‌చైర్మన్ రాణి దంపతులు గరుఢ సేవలు భక్తిగా జరిపించారు. తెప్పోత్సవం నిర్వహించిన మరుసటి రోజు గరుఢ సేవలు నిర్వహించడం ఆనవాయితీ. శ్రీదేవి భూదేవి సమేత వేటవేంకటేశ్వరస్వామిని దర్శించుకొని పసుపు కుంకుమలు, తులసీ, పూలమాలలు, పట్టువస్త్రాలు సమర్పించగా అర్చకులు స్వామివారికి అభిషేకాలు, ప్రత్యేక నిర్వహించారు. స్వామివారిని దర్శించుకొని గరుఢ వాహనంపై స్వామివారికి సేవచేసుకోవడం పుర్వజన్మ సుకృతమని, స్వామివారికి పాటలు రచించిడం ఆ అదృష్టభాగ్యం కలిగించినందుకు స్వామివారికి జీవితకాలంలో సేవచేసుకునే భాగ్యం కల్గించాలని కోరుకున్నారు. ఈకార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణ అధికారిణి నందనం కవిత, ఆలయచైర్మన్ బాణోత్ అమర్‌చంద్, కమిటి సభ్యులు, అర్చకులు రామాయణం రామాచార్యులు, యాదగిరిస్వామి, రమేష్‌స్వామి, మధుస్వామి, గోవిందుస్వామి, అచ్యూతానందా స్వామి, భక్తులు కోట పాపారావు, తదితరులున్నారు.

## అమరుల ఆశయాల సాధనకోసం కృషి చేయాలి

గార్ల, నవంబర్1 ప్రభాతవార్త: భూమి, భుక్తికోసం, పీడితప్రజల విముక్తి, కార్మిక హక్కుల, సామ్యవాద స్థాపన లక్ష్యంలో చేసిన పోరాటాలలో అమరులైన త్యాగాలు గుర్తచేసుకుంటు వారి ఆశయాల సాధనకు కృషి చేయాలని న్యూడెమక్రసి జిల్లా కార్యదర్శి బండారి ఐలయ్య, ఏఐకెఎంఎస్ జిల్లా కార్యదర్శి జి.సక్రు అన్నారు. అమరవీరుల వారోత్సవాలలో పోచారం గ్రామంలో ఎస్‌కె బాబు సంస్మరణ సభలు నిర్వహించారు. ఉద్యమ త్యాగాలతో భారత కమ్యూనిస్టు పార్టి పుణితమైందన్నారు. తెలంగాణ సాయుధపోరాటాల్లో వేలమంది కమ్యూనిస్టులు వీరమరణం పొందారని తెలిపారు. నేడు మనదేశం పెట్టుబడిదారి దేశంగా మారిందని, రాజ్యం కార్పోరేటీకరణ జంటగా నడుస్తుందని ఆరోపించారు. మతాన్ని రెచ్చగొట్టి ఉన్మాదాన్ని చిమ్ముతున్నదని ఆర్థిక విధానాలను అమలు చేయడంలో అన్నిపార్టిల తీరు మారలేదన్నారు. దేశంలో ఉన్న తీరును బట్టి ఉద్యమాన్ని ముందుకు తీసుకపోవడం ఎంతైనా అవసరం ఉందని, అమరుల త్యాగాలను గుర్తుకు చేసుకుంటు వారి ఆశయాల భాటలో నడవాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో డివిజన్, మండల నాయకులు మట్టపల్లి వీరభద్రం, సూత్రపు మనోహర్, మంగిలాల్, మాన్యా, వి.సక్రు, సరంయ్య, వీరన్న, లక్ష్మణ్, మాధవరావు, కిషన్, నభి, జన్నయ్య, రఫి, తదితరులున్నారు.

అమరులకు ఘననివాలి: మద్దివంచ గ్రామంలో సర్పంచ్ కుషిని బాబురావు పార్టిజెండాను ఎగురవేసి అమరులకు నివాళ్ళు అర్పించారు. అమరుల ఆశయాలను నెరవేర్చిననాడే వారికి మనమిచ్చే ఘనమైననివాలి అని ఆయన అన్నారు. గౌనిభద్రయ్య, గౌనిమల్లేశం, చిర్రపండరీ, మైబోల్లి బోలేసా, చంద్రయ్య, వెంకన్న, తదితరులున్నారు.

## మోసపూరిత హామీలిస్తున్న బిఆర్‌ఎస్‌ను ఓడించాలి




కురవి, నవంబర్01, ప్రభాతవార్త: రాష్ట్రంలో విద్యార్థులను, యువతను మోసం చేసి మోసపూరిత హామిలతో ఎన్నికల్లోకి వస్తున్న బిఆర్‌ఎస్‌నుఓడించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు పట్ల మధు పిలుపునిచ్చారు. బుధవారం మండలకేంద్రంలోఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో దాదాపు 4500కోట్ల పెండింగ్ స్కాలర్‌షిప్‌లు ఉన్నా విడుదల చేయకుండా ప్రభుత్వం కాలయాపన చేసిందన్నారు. డోర్నకల్ నియోజకవర్గంలోని నాలుగు మండలాల్లో జూనియర్ కళాశాలలు ఏర్పాటు చేస్తామని హామి ఇచ్చినఎమ్మెల్యే దానిని పూర్తిగా మరిచారన్నారు. నియోజకవర్గంలో అనేక పాఠశాలలు శిధిలావస్థలో ఉన్న వాటి గురించి కనీసం పట్టించుకోలేదన్నారు. ఏది ఏమైనా నియోజకవర్గం విద్యాపరంగా వెనుకబడడానికికారణమైన స్థానిక ఎమ్మెల్యేను ఓడించాలన్నారు. ఈ కార్యక్రమంలో గంధసిరి జ్యోతిబసు, వీరెందర్,నాయకులు ప్రవీణ్, గణేష్, మానస, వాసు, గౌతమ్, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

# మహబూబాబాద్ వార్త

మహబూబాబాద్, తొర్రూరు

## అమరుల కుటుంబాలకు న్యాయం చేయాలి



మరిపెడ, నవంబర్1, ప్రభాతవార్త: తెలంగాణ ఉద్యమంలో అమరులైన 1200మంది కుటుంబాలకు తగు న్యాయం చేయాలని ఉద్యమకారుడు కోట రత్నాకర్‌రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని బుర్హాన్‌పురం గ్రామంలో ఏర్పాటుచేసిన సమావేశంలో మాట్లాడుతూ.. అమరుల కుటుంబ సభ్యులకు ఉద్యోగ అవకాశంకల్పించాలన్నారు. తెలంగాణ ఉద్యమకారులకు నెలకు రూ.25 వేల పెన్షన్ ఇస్తూ 250గజాల ఇంటిస్థలాన్ని కేటాయించాలన్నారు. ఉచిత హెల్త్‌కార్డులు అందించి ఉచిత విద్య అందించాలన్నారు. ఈ సమావేశంలో ఎస్.కె మౌలానా, బోడ రవి, సోమన్న, పర్షనాయక్, వెంకన్న, హనుమ, రమేష్, ప్రశాంత్, వీరన్న, లక్ష్మణ్, వెంకటనారాయణ పాల్గొన్నారు.

## గోడపత్రిక ఆవిష్కరణ

మరిపెడ, నవంబర్01, ప్రభాతవార్త



మహబూబాబాద్ జిల్లాకేంద్రంలోని అంబేద్కర్ భవన్‌లో ఈ నెల 4న జరుగనున్న విశ్వరూప మహాసభకు సంబందించిన గోడపత్రికలను బుధవారం మండలంలోని తాళ్లఊకల్ గ్రామంలో ఇరుగు రవిఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ సభకు మంద కృష్ణ మాదిగహాజరవుతున్నారని మాదిగలు పెద్దసంఖ్యలో హాజరై సభను విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో శాగంటి రమేష్, తప్పెట్ల ఉపేందర్, సురేష్, మట్టె ఉపేందర్, వీరబాబు, వెంకన్న,బాబు, యాసిన్, శివరామకృష్ణ, గణేష్, పార్దు, శ్రీను, మధు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరిక

మహబూబాబాద్, నవంబర్01, ప్రభాతవార్త: మున్సిపాలిటి పరిధిలోని జమాండ్లపల్లి గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ



నుండి భారీ ఎత్తున కాంగ్రెస్‌లోచేరగా బుధవారం డిసిసి అధ్యక్షుడు జెన్నారెడ్డి భరత్‌చందర్‌రెడ్డి, టిపిసిసి ప్రధాన కార్యదర్శి వెన్నంశ్రీకాంత్‌రెడ్డిల సమక్షంలో కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు. బిఆర్ఎస్ పాలనపై విసుగుచెందిన మేము కాంగ్రెస్‌లో చేరుతున్నట్లు చెప్పారు. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపుకైకృషిచేస్తామన్నారు. ఈ కాంగ్రెస్‌లో చేరిన వారిలో మాజీ సర్పంచ్ చిట్టోజు రవీంద్రచారి, నిమ్మ నర్సమ్మ,నర్సింహారెడ్డి, సహదేవ్, మహేందర్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, సమ్మయ్య, కృష్ణ, యాదగిరి, సురేష్, ఐలు,అశోక్, శివ, చందు, ఉపేందర్, బాలాజీ, రాంకోటి, రాము, బాలు, మను, కిషన్, సాగర్‌లు ఉన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సుదర్శనచారి, రామ్మోహన్‌రెడ్డి, లింగస్వామి, రవి, పాపాచారి, కార్తీక్, శరత్, అశోక్, శ్రీను, ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్, బిజేపిల నుండి కాంగ్రెస్‌లోకి బారీ వలసలు

ఇనుగుర్తి, నవంబర్ 1, ప్రభాతవార్త

మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన బిఆర్ఎస్,బిజేపి పార్టీలను బారీ సంఖ్యలో కాంగ్రెస్‌లో చేరినట్లు మండల పార్టీ అధ్యక్షులు కూరెల్లి సతీష్ తెలిపారు.బుధవారం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు భరత్‌చందర్‌రెడ్డి,కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ మురళినాయక్ చేతుల మీదుగా మండల పార్టీ ఆధ్వర్యంలో వేర్వేరు పార్టీల నుండి కాంగ్రేస్ పార్టీలోకి చేరిన వారికి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు.పార్టిలో చేరిన వారిలో తెలంగాణ ఉద్యమకారుడు,విద్యావేత్త, ఇనుగుర్తి మండల సాదనకమిటీ కన్వీనర్ చిన్నాల కట్టయ్య,బిజేపి జిల్లా ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు గుజ్జునూరి ఎల్లయ్యతో పాటు ఇరుపార్టీలకు చెందిన దాదాపు వందమంది కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు.ఈ సందర్బంగా పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ..కాంగ్రేస్ పార్టీ యువనేత



రాహుల్‌గాంధీ ప్రకటించిన 6గ్యారెంటీ పథకాలు ప్రజలకు దగ్గరగా ఉన్నాయని,రాబోవు రోజుల్లో తెలంగాణ అభివృద్ది కాంగ్రేస్‌తోనే సాధ్యమని భావించిన తాము కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు తెలిపారు. గ్రామశాఖ అధ్యక్షులు రాజేందర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి వల్లముల మురళీ, ఉపాధ్యక్షులు దేవులపల్లి వెంకన్న,మండల అధికార ప్రతినిధి శ్యాం,జిల్లా కిసాన్‌సెల్ అధ్యక్షులు కొట్టం మహేందర్,సోసైటి సముద్రం మండల అధ్యక్షులు అల్లం నాగేశ్వర్‌రావు, బ్లాక్ ఉపాధ్యక్షులు ఇస్లావత్ చందులతోపాటు పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# తొర్రూరు వార్త

## కాంగ్రెస్ పార్టీలో చేరికలు

నెల్లికుదురు, నవంబర్ 1, ప్రభాతవార్త



మండలంలోని రత్తిరాంతండ,నల్లగుట్ట తండ గ్రామపంచాయతీల నుండి దాదాపు వందలాది మంది బిఆర్ఎస్ పార్టీకి రాజీనామ చేసి కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు గుగులోతు బాలాజీ నాయక్ తెలిపారు.ఈ సందర్బంగా విలేకరులతో మాట్లాడు తూ.... కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన 6గ్యారెంటీ పథకాలు ఆకర్షితులై నేడు తండాల్లోని ప్రజలు స్వచ్ఛందంగా తరలివచ్చి కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకోవడం శుభపరిమాణం అన్నారు. రాబోవు అసెంబ్లీ ఎన్నికల్లో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు భరత్‌చందర్‌రెడ్డి నాయకత్వంలో కాంగ్రేస్ పార్టీ బలపరిచిన ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ మురళినాయక్‌ను అఖండ మెజారిటీతో గెలిపించుకోవడానికి ప్రజలు ఉవ్విల్లుగుతున్నారన్నారు.

## బిజేపికి అవకాశం ఇవ్వండి అభివృద్ధి చూపిస్తాం : బిజేపి

నర్సింహులపేట,నవంబర్ 1, ప్రభాతవార్త



రాబోవు అసెంబ్లీ ఎన్నికల్లో బిజేపి పార్టీ తరపున ఎమ్మెల్యే అభ్యర్థిగా బరిలో ఉన్న సంగీత,బిజేపి జిల్లా పార్టీ అధ్యక్షులు వద్దిరాజు రామచందర్‌రావు అన్నారు. బుధవారం మండల కేంద్రంలో ఇంటింటా ఎన్నికల ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్బంగా మాట్లాడుతూ.... బిజేపి పార్టీ అభ్యర్థిని ఎమ్మెల్యేగా గెలిపించి ఒక్కసారి అవకాశం కల్పిస్తే అభివృద్ధిలో డోర్నకల్ నియోజకవర్గం రూపు రేఖలను మారుస్తామన్నారు. బిజేపి పార్టీ అధికారంలోకి వస్తే అన్ని వర్గాల ప్రజలకు మేలు జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మైదం సురేష్,మండల నాయకులు సూరబోయిన సందీఫ్, సంజయ్,జంపయ్య తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ సంక్షేమ పథకాలతో ప్రజలకు ఎంతో మేలు

### - నాయిని రాజేందర్‌రెడ్డి

ప్రభాతవార్త- సుబేదారి:



కాంగ్రెస్ పార్టీ అందిస్తున్న సంక్షేమ పథకాలతో ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్యే అభ్యర్థి నాయిని రాజేందర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం ఆయన మార్నింగ్ వాకర్స్‌తో ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజీలో కలిసి ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన మేనిఫేస్టో పథకాలతో ప్రజలకు ఎంతో లబ్ది చేకూరుతుందన్నారు. ప్రతి ఒక్కరు హస్తం గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అన్నారు. అవకాశం ఇస్తే అభివృద్ధి పథంలో పశ్చిమను ముందుకు తీసుకెళతానని ఆయన హమి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో రాబోయేది ఇందిరమ్మ రాజ్యం

### ఇతర పార్టీ నాయకులకు పార్టీ కండువ కప్పి ఆహ్వానం

### ప్రతీ కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటా

### వర్ధన్నపేట కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి కె.ఆర్ నాగరాజు

హసన్‌పర్తి నవంబర్ 1 ప్రభాతవార్త:



తెలంగాణాలో రాబోయేది ఇందిరమ్మ రాజ్యమేనని ఆరు గ్యారెంటీ పథకాలను ప్రజలకు అందనున్నాయని వర్ధన్న పేట కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి కె.ఆర్ నాగరాజు అన్నారు. బుధవారం ఇంటింట ప్రచారంలో భాగంగా టిఆర్ఎస్ నుండి కాంగ్రెస్ లో చేరిన ముఖ్య నాయకులనను కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్బంగా అయన మాట్లాడుతూ అధికార పార్టీ ఆగడాలు అక్రమ కేసుల సంగతి తెలుసని అన్నారు. నెల కష్టపడితే రాబోయేది ఇందిరమ్మ రాజ్యం అని అందరికి అండగా ఉంటానని అన్ని విధాలుగా ఆదుకుంటానని బరోసా ఇచ్చారు. నవంబర్ 30న జరగనున్న సాధారణ ఎన్నికలలో లక్ష ఓట్ల మెజారిటీయే లక్ష్యంగా ప్రతీ ఒక్కరూ పని చేయాలనీ కాంగ్రెస్ పార్టీని వర్ధన్నపేట నియోజకవర్గం లో గెలుపుంచాలని పిలుపునిచ్చారు. కంటెస్టెడ్ కార్పొరేటర్ నన్నెంశెట్టి స్వామి, మాజీ జెడ్పిటిసి వెంకన్న, కనపర్తి కొరణ్ ఆధ్వర్యంలలో వేల్పుల సాంబయ్య యాదవ్, మేకల బాబు, జన్ను భద్రయ్య పావుశెట్టి రాము ఉప్పల కనకయ్య తాళ్ల సారంగం ఉన్నారు. ఈ కార్యక్రమంలో మండలానికి సంబంధించిన స్థానిక కాంగ్రెస్ నాయకులు మాజీ జెడ్పిటిసి వెంకటేశ్వర్లు, నన్నెంశెట్టి స్వామి, జన్ను రవీందర్, బల్సుకోరి శ్రీనివాస్, దూడల ప్రకాష్, ఆరెల్లి వెంకటస్వామి, గొర్రె కిరణ్, కనపర్తి కిరణ్, సిద్దు, రామరాజు తదితరులు పాల్గొన్నారు.

## వాకర్స్ అండ్ స్విమ్మర్స్ అసోసియేషన్ సభ్యులను కలిసిన కొండేటి

### ఎన్నికల్లో అధిక మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి

హసన్‌పర్తి నవంబర్ 1 ప్రభాతవార్త:



వర్ధన్నపేట నియోజకవర్గంలోని హసన్‌పర్తి మండలం పెద్ద చెరువు కట్టవద్ద హసన్‌పర్తి వాకర్స్, స్విమ్మర్స్ అసోసియేషనన సభ్యులను కలిసి బిజెపి అభ్యర్థి కొండేటి శ్రీధర్ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య నేతలను, ఓటర్లను కార్యకర్తలను, నాయకులను, కలిసి బిజెపిని అధిక మెజారిటీతో గెలిపించేలా ప్రతీ ఒక్కరూ కృషి చేయాలనీ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో 66వ డివిజన్ అధ్యక్షులు మేకల హరి శంకర్, పర్శ సతీష్, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్‌కు అమ్ముడుపోయిన వ్యక్తికి కాంగ్రెస్ టిక్కెట్ ఇవ్వడం హాస్యస్పదం: జంగా

ప్రభాతవార్త- సుబేదారి:



బిఆర్ఎస్‌కు అమ్ముడుపోయిన నాయకుడికి కాంగ్రెస్ టికెట్ ఇవ్వడం హాస్యస్పదంగా ఉందని జంగా రాఘవరెడ్డి అన్నారు. బుధవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ముప్పై ఏళ్లుగా కాంగ్రెస్ పార్టీలో పనిచేస్తున్నానని కాంగ్రెస్ టిక్కెట్ ఇచ్చిన వ్యక్తి బిఆర్ఎస్, బిజెపిల తొత్తు అన్నారు. కాంగ్రెస్ కష్టకాలంలో ఆదుకున్న వారికి టిక్కెట్ ఇస్తామని రాహుల్‌గాంధీ చెప్పారు. కాంగ్రెస్‌కు ఓటేసేందుకు ప్రజలు సిద్దంగా ఉన్నారు. కానీ మోసం చేసిన వారికి టిక్కెట్ ఇస్తే గెలవరన్నారు. అవసరమైతే ఇండిపెండెంట్‌గా పోటిచేసి గెలిచే సత్తా నాకుందన్నారు. కాంగ్రెస్ అదిష్టానం ఇప్పటకైనా ఆలోచించాలన్నారు. లేదంటే ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ నుంచి పోటీలో ఉంటానన్నారు. ఈ ఎన్నికల్లో నన్ను మీరు గెలిపిస్తే మీకు నేను ఎల్లవేళలా అండగా ఉంటే నా సొంత 50 కోట్ల నిధులతో కార్పొరేట్ స్థాయి హస్పిటల్ కట్టిస్తా, అదేవిధంగా రవతి డివిజన్‌లో కమ్యూనిటీ హాల్ ఏర్పాటు చేస్తా అని హమి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ టౌన్ ప్రెసిడెంట్, కార్పొరేటర్లు మాజీ కార్పొరేటర్లు జంగా అభిమానులు, సీనియర్ నాయకులు, మహిళా నాయకులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## మెజారిటీయే లక్ష్యంగా ప్రతి కార్యకర్త పనిచేయాలి

### ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి

పరకాల, నవంబర్ 1, ప్రభాతవార్త

అసెంబ్లీ ఎన్నికల్లో పరకాలలో గులాబీ జెండా ఎగరడం ఖాయమని భారీ మెజారిటీయే లక్ష్యంగా ప్రతి కార్యకర్త పనిచేయాలని పరకాల నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి, ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి కార్యకర్తలకు పిలుపునిచ్చారు. బుధవారం నియోజకవర్గంలోని సొసైటి చైర్మన్లు, కమిటీ సభ్యులు, రైతుబంధు, సమితి మండల, గ్రామ కన్వీనర్లతో హనుమకొండలోని ఆయన నివాసంలో సమావేశమయ్యారు. ఈ సందర్బంగా చల్లా ధర్మారెడ్డి మాట్లాడుతూ పదేళ్లలో జరిగిన అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాలను గడప గడపకు వెళ్లి వివరించాలన్నారు. ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు, సమన్వయంతో ముందుకు సాగాలని సూచించారు. ఇప్పటికే బిఆర్ఎస్ మ్యానిఫెస్టో చూపి ప్రతిపక్షాలకు మైండ్ బ్లాక్ అయిందని అన్నారు. అందరి సంక్షేమమే కేసిఆర్ లక్ష్యమని, కాంగ్రెస్, బిజెపి పార్టలను నమ్మి ప్రజలు ఆగం కావద్దని కోరారు. ఈ కార్యక్రమంలో మండల రైతుబంధు కన్వీనర్లు, సొసైటి చైర్మన్లు, కమిటీ సభ్యులు, మండల కోఆప్షన్లు, బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఈటెల బహిరంగసభ ఏర్పాట్ల పరిశీలన



గూడూరు, నవంబర్ 1, ప్రభాతవార్త

గూడూరులో ఈనెల 2న నిర్వహిస్తున్న బిజెపి ప్రజా ఆశీర్వాద బహిరంగ సభ ఏర్పాట్లను బిజెపి మానుకోట జిల్లా ఇంచార్జి బైరెడ్డి ప్రభాకర్‌రెడ్డితో కలిసి గిరిజనమోర్చా రాష్ట్ర అధ్యక్షుడు, ఎమ్మెల్యే అభ్యర్థి జాటోతు హుసేన్‌నాయక్ బుధవారం సాయంత్రం పరిశీలించారు. గూడూరులోని కన్యకాపరమేశ్వరి ఫంక్షన్‌హాల్ ముందువైపు ఉన్న ఖాళీ స్థలంలో బహిరంగ సభ నిర్వహణకు ఏర్పాట్లు చేస్తున్న క్రమంలో వారు ప్రాంగణాన్ని సందర్శించారు. అసెంబ్లీ ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా మానుకోట జిల్లాలోని డోర్నకల్, మానుకోట అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో గూడూరు, నర్సింహులపేటల్లో ఈనెల 2న నిర్వహిస్తున్న ప్రజా ఆశీర్వాద బహిరంగ సభలకు బిజెపి ఎన్నికల కమిటీ చైర్మన్, హుజురాబాద్ ఎమ్మెల్యే ఈటెల రాజేందర్ హాజరవుతున్నారని ఈ సందర్భంగా హుసేన్‌నాయక్ తెలిపారు. ఈటెల పర్యటన షెడ్యూలు వివరాలను ఆయన వెల్లడించారు. ఈనెల 2న మధ్యాహ్నం 12 గంటలకు హెలికాప్టర్‌లో గూడూరుకు చేరుకొని వెంటనే ఇక్కడి నుండి రోడ్డు మార్గాన నర్సింహులపేట వెళతారని, అక్కడ బహిరంగసభ అనంతరం తిరిగి గూడూరుకు 4.30 గంటలకు చేరుకొని బహిరంగసభలో పాల్గొంటారని తెలిపారు. బిజెపి ప్రజా ఆశీర్వాద సభకు పార్టీ శ్రేణులు, ప్రజలు పెద్దెత్తున తరలిరావాలని హుసేన్‌నాయక్ కోరారు. ఆయన వెంట రాష్ట్ర కమిటీ సభ్యుడు అశోక్‌రెడ్డి, మాజీ జెడ్పీటీసీ ధర్మారెడ్డి, బిజెపి నాయకులు సురేందర్, రాంబాబు, పద్మ, శ్రీను, సందీప్, రేష్మా పాల్గొన్నారు.

# సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి



గూడూరు, నవంబర్ 1, ప్రభాతవార్త

ఆన్‌లైన్ పేమెంట్ యాప్‌లను ఉపయోగించే బ్యాంకు ఖాతాదారులు సైబర్ నేరగాళ్ల మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని గూడూరు యూనియన్ బ్యాంక్ మేనేజర్ బన్సీలాల్ సూచించారు. యూనియన్ బ్యాంక్ ఆధ్వర్యంలో చేపట్టిన విజిలెన్స్ అవేర్‌నెస్ వీక్ కార్యక్రమంలో భాగంగా బుధవారం గూడూరు బాలుర ఉన్నతపాఠశాలలో పదవ తరగతి విద్యార్థులతో సమావేశం నిర్వహించి సైబర్ నేరాల పట్ల అవగాహన కలిగించారు. ఆన్‌లైన్ పేమెంట్ ఉపయోగించే వారు తమ ఆండ్రాయిడ్ మొబైల్స్‌కు వచ్చే అనధికారిక, అవసరం లేని లింక్‌లను క్లిక్ చేయవద్దని సూచించారు. బ్యాంకులు ఎప్పుడు కూడా తమ ఖాతాదారులను ఫోన్ల ద్వారా ఎటిఎం వివరాలు, ఓటిపి నంబర్ల గురించి అడగవని, ఏదైనా అవసరం వస్తే బ్యాంకుకే పిలిపించి నిర్ధారణ చేసుకుంటారని తెలిపారు. సైబర్ నేరగాళ్లు వివిధ రూపాల్లో మోసాలకు పాల్పడుతున్నారని, వీటిని గుర్తెరిగి వ్యవహరించాలన్నారు. సమావేశం ద్వారా తెలుసుకున్న విషయాలను విద్యార్థులు తమ తల్లిదండ్రులకు వివరించి వారికి కూడా అవగాహన కలిగించాలని కోరారు. మొబైల్స్‌లో గేమ్స్ ఆడే విద్యార్థులు కూడా జాగ్రత్తగా ఉండాలని కోరారు. ఈ సందర్భంగా హెచ్‌ఎం భిక్షపతి ఆధ్వర్యంలో మేనేజర్ బన్సీలాల్‌ను శాలువాతో సన్మానించారు.

# ఎమ్మార్పీఎస్ రథయాత్రను విజయవంతం చేయాలి



కేసముద్రం, నవంబర్ 1, ప్రభాతవార్త

ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణమాదిగ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రథయాత్ర ఈనెల 4న మహబూబాబాద్‌కు చేరుకుంటున్న క్రమంలో ఆరోజు కేసముద్రం మండలం నుండి మాదిగలు, ఉపకులాలు, దివ్యాంగులు పెద్దెత్తున తరలివెళ్లి విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు కంటిపూడి అరుణ్‌కుమార్, విహెచ్‌పిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పొలెపాక శంకర్‌లు కోరారు. ఈమేరకు వారు కేసముద్రం మండల కేంద్రంలో బుధవారం వేరువేరుగా నిర్వహించిన కార్యక్రమాల్లో రథయాత్ర కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెలలో జరిగే పార్లమెంటు శీతాకాల సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లును ఆమోదింపజేయాలనే డిమాండ్‌తో ఈ రథయాత్ర నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అదేవిధంగా ఈనెల 18న హైదరాబాద్‌లో జరిగే ఎమ్మార్పీఎస్ విశ్వరూప మహాసభకు కూడా కేసముద్రం మండలం నుండి పెద్దెత్తున తరలివెళ్లాలని కోరారు. ఈ కార్యక్రమాల్లో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు బీర్ల యుగంధర్, నాయకులు ఏలియా, రవికుమార్, కళ్యాణ్, నాగరాజు, దండు కొమురన్న, కరుణాకర్, ప్రేమ్, చంటి, శివ, మున్న, అభినవ్, వీరలక్ష్మి, రాధిక, ఉమ తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ల నియామకం



గూడూరు, నవంబర్ 1, ప్రభాతవార్త

బిఆర్ఎస్ పార్టీ మండల, పట్టణ యూత్ కమిటీలకు వర్కింగ్ ప్రసిడెంట్ల నియామకం చేపట్టినట్లు ఆ పార్టీ మండల కమిటీ ప్రకటించింది. మండలంలో ఎమ్మెల్యే శంకర్‌నాయక్ తన ఎన్నికల పర్యటన చేపట్టిన అనంతరం పార్టీ కార్యాలయం వద్ద ఈ నియామకాలను చేపట్టినట్లు తెలిపారు. బిఆర్ఎస్ యూత్ మండల కమిటీ వర్కింగ్ ప్రసిడెంట్‌గా గూడూరుకు చెందిన పెసరి శివ, పట్టణ యూత్ వర్కింగ్ ప్రసిడెంట్‌గా చంద్రుగూడెం ప్రాంతానికి చెందిన చీదర హరీష్‌లను నియమించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా నూతనంగా నియామకమైన శివ, హరీష్‌లు మాట్లాడుతూ తమ నియామకాలకు సహకరించిన మండల పార్టీ నాయకులకు, నియమించిన ఎమ్మెల్యే శంకర్‌నాయక్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

## కాంగ్రెస్‌పార్టీలో చేరికలు

గూడూరు, నవంబర్ 1, ప్రభాతవార్త

మండలంలోని బందాలగడ్డ తండాలో బిఆర్ఎస్, బిజెపిలకు చెందిన పలువురు బుధవారం కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు పార్టీ మండల కమిటీ ప్రకటించింది. ఆయా పార్టీలకు రాజీనామా చేసి బానోతు మిట్టు, దారావత్ శ్రీను, రమేష్, రాము, వస్యాలతో పాటు 50 మంది కాంగ్రెస్‌లో చేరినట్లు తెలిపారు. కాగా బుధవారం తండాలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కాంగ్రెస్‌లో చేరిన వారికి బ్లాక్, మండల అధ్యక్షులు కత్తి స్వామి, నూనావత్ రమేష్‌నాయక్, కార్యదర్శి శ్రీపాల్‌రెడ్డిలు పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఇంకా ఈ కార్యక్రమంలో కాంగ్రెస్‌పార్టీ నాయకులు పలువురు పాల్గొన్నారు.

## బొద్దుగొండలో రైతు సదస్సు



గూడూరు, నవంబర్ 1, ప్రభాతవార్త

గ్రామీణ కృషి అనుభవ కార్యక్రమంలో భాగంగా బుధవారం మండలంలోని బొద్దుగొండ గ్రామంలో రైతు సదస్సు నిర్వహించారు. గ్రామంలోని రైతువేదిక భవనంలో మల్యాల కృషి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో ఈ రైతు సదస్సు ఏర్పాటు చేయగా ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయ విద్యార్థులు పంటల యాజమాన్య పద్ధతుల గురించి గ్రామ రైతులకు పలు ప్రదర్శనల ద్వారా వివరించారు. వానాకాలం, యాసంగిలో పండించే వరి, మక్క, ప్రత్తి, మిరప వంటి పంటల్లో రైతులు అధిక దిగుబడులు సాధించడానికి అవలంబించవలసిన విధానాలు, పాటించాల్సిన జాగ్రత్తల గురించి, చీడపీడల నివారణకు యాజమాన్య పద్ధతుల గురించి వివరించారు. యూనివర్సిటీ విద్యార్థులకు ఈ సందర్భంగా కృషి విజ్ఞాన కేంద్రం ద్వారా బహుమతులు అందజేసారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయశాఖ అధికారులు, కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు, సర్పంచ్ ముక్కా లక్ష్మణ్‌రావు పాల్గొన్నారు.

## జీసీసీ కొనుగోలు కేంద్రం ఏర్పాటు

కొత్తగూడ నవంబర్ 1 ప్రభాతవార్త

కొత్తగూడలో జీసీసీ ద్వారా ఏర్పాటు చేసిన మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని బుధవారం జిల్లా వ్యవసాయాధికారి ఛత్రునాయక్ ప్రారంభించినట్లు జీసీసీ మేనేజర్ సమ్మయ్య తెలిపారు. మొక్కజొన్న క్వింటాకు ధర రూ. 2090 ఉందని అన్నారు. రైతులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు.

# గూడూరు వార్త

గూడూరు, కొత్తగూడ, గంగారం, కేసముద్రం

## మక్కల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన తహసిల్దార్



గంగారం, నవంబర్ 1, ప్రభాతవార్త

మండలంలోని పెద్ద ఎల్లాపురం గ్రామంలో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మక్కల కొనుగోలు కేంద్రాన్ని తహసిల్దార్ రామ్ బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఈ కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయడం జరుగుతున్నదని, ఈ ప్రాంతానికి చెందిన మక్క రైతులు తమ ఉత్పత్తులను కొనుగోలు కేంద్రానికి తరలించి క్వింటాకు రూ.2090ల చొప్పున ప్రభుత్వ మద్దతు ధరను పొందాలని కోరారు. కొనుగోలు కేంద్ర నిర్వాహకులు సూచించిన మేరకు నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ తమ సరుకును తరలించాలని, కొనుగోలు కేంద్రాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐకెపి ఎపిఎం శ్రీనివాస్, సిసి శ్రీరాములు, కొనుగోలు కేంద్రం ఇంచార్జి గుండగాని శ్రీను,పాల్గొన్నారు.

## కాంగ్రెస్ మైనారిటీసెల్ కార్యదర్శిగా రసూల్



గూడూరు, నవంబర్ 1, ప్రభాతవార్త

కాంగ్రెస్‌పార్టీ మైనారిటీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా చంద్రుగూడెం ప్రాంతానికి చెందిన ఎండి రసూల్ నియామకమయ్యారు. ఈమేరకు డిసిసి అధ్యక్షుడు భరత్‌చందర్‌రెడ్డి నియామకపత్రం జారీ చేసినట్లు మండల కమిటీ ప్రకటించింది. గతంలో పార్టీ టౌన్ అధ్యక్షుడిగా మొన్నటి వరకు కొనసాగిన రసూల్‌కు మళ్లీ ఈ అవకాశం ఇచ్చారు. కాగా రసూల్‌ను స్థానిక పార్టీ కార్యాలయంలో బుధవారం మండల కమిటీ ఆధ్వర్యంలో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్లాక్, మండల అధ్యక్షులు కత్తి స్వామి, నూనావత్ రమేష్‌నాయక్, కార్యదర్శి బీరం శ్రీపాల్‌రెడ్డి పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రచార కమిటీ అధ్యక్షుడిగా శ్రీనివాస్



గూడూరు, నవంబర్ 1, ప్రభాతవార్త

కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచార కమిటీ మండల అధ్యక్షుడిగా గూడూరుకు చెందిన ఎలమందల శ్రీనివాస్‌ను నియమించినట్లు మండల పార్టీ అధ్యక్షుడు నూనావత్ రమేష్‌నాయక్ తెలిపారు. డిసిసి అధ్యక్షుడు భరత్‌చందర్‌రెడ్డి, అసెంబ్లీ అభ్యర్థి మురళీనాయక్‌ల సూచనల మేరకు ఈ నియామకం చేపట్టినట్లు తెలిపారు. కాగా తన నియామకానికి సహకరించిన కాంగ్రెస్ నాయకులకు శ్రీనివాస్ కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ కార్యాలయంలో బుధవారం నిర్వహించిన కార్యక్రమంలో శ్రీనివాస్‌ను మండల కమిటీ ఆధ్వర్యంలో సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కత్తి స్వామి, మండల కార్యదర్శి బీరం శ్రీపాల్‌రెడ్డిలతో పాటు పలువురు ఆ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## దామరవంచలో బిజెపిలో చేరికలు

గూడూరు, నవంబర్ 1, ప్రభాతవార్త

మండలంలోని దామరవంచ గ్రామంలో మాజీ జెడ్పీటీసీ సభ్యుడు నాయిని ధర్మారెడ్డి, సర్పంచ్ కొమ్మాలు ఆధ్వర్యంలో పలువురు బుధవారం బిజెపిలో చేరినట్లు గిరిజనమోర్చా జిల్లా అధ్యక్షుడు రాంబాబునాయక్ తెలిపారు. గ్రామానికి చెందిన 120 మంది బిజెపిలో చేరగా వారికి కాషాయ కండువాలు కప్పి బిజెపిలోకి ఆహ్వానించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జాటోతు మోదిన్‌తో పాటు పలువురు ఆ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# హనుమకొండ జిల్లా ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా ఏర్పాట్లు జరగాలి

**- జిల్లా ఎన్నికల అధికారి సిక్తాపట్నాయక్**

ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:

రాభోయే అసెంబ్లీ ఎన్నికలు సజావుగా జరిగేలా ఏర్పాట్లు చేసుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సిక్తపట్నాయక్ తెలిపారు. బుదవారం ఎనుమాముల మార్కెట్‌లో గల ఈవిఎంల స్ట్రాంగ్ రూమ్లు, డిస్ట్రిబ్యూషన్ సెంటర్లను, సిపి అంబర్ కిషోర్‌ఝూ, కలెక్టర్ సిక్తపట్నాయక్, వరంగల్ కలెక్టర్ ప్రావీణ్య, రిటర్నింగ్ అధికారులు రిజ్వాన్ బాషాషేక్, ఇతర ఎన్నికల అధికారులతో కలిసి సందర్శించారు. జిల్లాలోన పోలింగ్ కేంద్రాలు, పోలింగ్ మెటీరియల్, ర్యాండమైజేషన్ ప్రక్రియ తదితర వివరాల గురించి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పోలింగ్ కౌంటింగ్‌లలో ఎటువంటి సమస్యలు తలెత్తకుండా ఏర్పాట్లను ఆర్వోలు, సమీక్షించుకోవాలని, కౌంటింగ్ కొరకు ప్రవేశలం, బయటకు వెళ్లేదారి, బ్యారిగేట్లు ఎన్నికల భద్రత, విద్యుత్, విఐపి పార్కింగ్, ప్రైవేటు పార్కింగ్, ఆరేంజ్మెంట్స్, పోలింగ్ ఏజెంట్లకు కావాల్సిన నీటి టాయెట్ల సౌకర్యం, పార్కింగ్‌లలో ఎటువంటి సమస్యలు తలెత్తకుండా ఏర్పాట్లను చేసుకోవాలని తెలిపారు. కౌంటింగ్ కేంద్రంల వద్దతో పాటు పరిసర ప్రాంతాలలో భద్రత అత్యంత కట్టుదిట్టంగా అమలు చెయ్యాలని ఆదేశించారు. సీసీ కెమెరాలతో నిరంతర నిఘ ఉంచాలన్నారు. ఇంకా ఏహైనా అదనపు ఏర్పాట్లు ఉంటే త్వరితగతిన పర్తి చెయ్యాలని ఆదేశించారు. ఎలక్షన్ మెటీరియల్ రూమ్, ఈవీఎం కమీషన్ హల్, ఎక్పైడించర్ మానిటరింగ్ సెట్ అకౌంటింగ్ టీం, అసిస్టెంట్ ఎక్స్పెండిచర్ అబ్జర్వర్ వీడియో వ్యూవింగ్ టీంసెల్‌ల సిబ్బంది ఎల్లప్పుడు అప్రమత్తంగా ఉండాలన్నారు. స్ట్రాంగ్ రూమ్ ముందు చుట్టూ సీసీ కెమెరాలు ఉండాలని తెలిపారు. వైరింగ్‌కు సంబంధించి ఏమైన సమస్యలు తలెత్తితే వెనువెంటనే పరిష్కరించడానికి ఫైర్ వాహనాన్ని అందు బాటులో డిస్ట్రిబ్యూషన్ అయ్యేంత వరకు 24/7 తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు మహేందర్‌జి, అశ్వినితణజి, హనుమకొండ ట్రైని కలెక్టర్ శ్రద్ధశుక్లా, ఆర్‌డీవోలు రమేష్, శ్రీనివాస్, ఏసిపి రవీందర్, డీసీపీ తదితరులు పాల్గొన్నారు.



# ఎన్నికల నియమావళిని పాటించాలి: డీఆర్వోయు

ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:

ఎన్నికల షెడ్యూల్ విడుదలైన నేపథ్యంలో అందరు ఎన్నికల నియమావళి పాటించాలని డీఆర్వోయు గణేషన అన్నారు. బుదవారం నాడు ఆయన తన కార్యాలయంలో లోకల్ కేబుల్, ఎఫ్ఎం ఛానల్ ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాటాడుతూ ఎన్నికల సమాచారాన్ని ఎప్పటి కప్పుడు మీడియాకు వివరించాలన్న ఉద్దేశంతో జిల్లా కలెక్టర్ కార్యాలయంలో మీడియా సెంటర్ కార్యాలయాన్ని ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. ప్రతిరోజు ఎన్నికలకు సంబంధించిన అప్‌డేట్ ఈ మీడియా సెల్‌లో అందుబాటులో ఉంటాయని వివరించారు. మీడియా సంస్థలు, లోకల్‌కేబుల్, ఎస్ఎంలో ప్రసారం అయ్యే కార్యక్రమాలను తప్పకుండా ఎంసీఎంసీ కమిటీ ద్వారా సర్టిఫికేట్ తీసుకున్న తర్వాతే ప్రసారం చేయాలని స్పష్టం చేశారు. ప్రసారం చేసే ముందు ఎంసిఎంసి కమిటీ క్షుణంగ్గా పరిశీలన చేయాలని అన్నారు. సోషల్‌మీడియా ద్వారా వచ్చే పోస్టుపై కూడా ప్రత్యేక శ్రద్ద పెట్టాలన్నారు. ఎంసీఎంసీ కమిటీ, సోషల్ మీడియా సెల్ ప్రతీ రోజు సమావేశం నిర్వహించాలని రిపోర్టులను ఉన్నత అధికారులకు పారదర్శకంగా పంపాలని అన్నారు. ఈ సమావేశంలో ఎంసిఎంసీ కమిటీ సభ్యులు లక్ష్మణ్‌కుమార్, కృష్ణారెడ్డి, శ్రీధర్, భూపాల్, ఎస్ఐసీ అధికారి విజయ్‌కుమార్, అరుణ, శ్రీధర్, లోకల్‌కేబుల్, ఎంఎస్‌వోలు, ఎఫ్ఎం ఛానెల్ ప్రతినిధులు పాల్గొన్నారు.



# ఎన్నికల సామాగ్రి పంపిణి స్వీకరణ కేంద్రాల ఏర్పాట్లను పకడ్బందీగా చేపట్టాలి

మహబూబాబాద్, నవంబర్01, (ప్రభాతవార్త



ఎన్నికల సామాగ్రి పంపిణీ కేంద్రాల ఏర్పాట్లను పకడ్భందీగా చేపట్టాలని జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ శశాంక అధికారులను ఆదేశించారు. బుధవారం జిల్లాకేంద్రంలోని సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్‌స్కూల్లో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూంను జిల్లా ఎస్పి సంగ్రామ్‌సింగ్‌జి పాటిల్‌తో కలసి పరిశీలించారు.పాఠశాల విద్యార్థులకు ఆటంకం కలుగకుండా బారికెడ్‌లను ఏర్పాటు చేయాలన్నారు. ఆవరణలో విధులునిర్వహించే సిబ్బందికి ఐడి కార్డులు జారీ చేయాలని ఇతరులకు ప్రవేశం లేదన్నారు. పోలింగ్ సామాగ్రిపంపిణీకి స్వీకరణలో పాల్గొనే 2వేల మంది అధికారులు, సిబ్బందికి భోజన ఏర్పాట్లు చేయాలని, ప్రణాళికబద్ధంగా చేపట్టే కార్యక్రమాలను మ్యాపు ద్వారా రూపొందించి మార్కింగ్ ఇవ్వాలని, త్వరగా సౌకర్యాలను గుర్తించేందుకు ప్లకార్డులు ఏర్పాటు చేయాలన్నారు. కలెక్టర్ వెంట అదనపు కలెక్టర్ డేవిడ్, ఆర్డివో అలివేలు, తహశీల్దార్ భగవాన్‌రెడ్డి, అరుణ్‌కుమార్, ప్రిన్సిపల్ జయలక్ష్మి, పోలీస్ అధికారులు ఉన్నారు.

# మానుకోటలో గులాబి జెండా ఎగురడం ఖాయం

మహబూబాబాద్ రూరల్, నవంబర్01, (ప్రభాతవార్త



మహబూబాబాద్ నియోజకవర్గంలో రాబోయే ఎన్నికల్లో గులాబిజెండా ఎగురడం ఖాయం అని బిఆర్ఎస్‌ఎమ్మెల్యే అభ్యర్థి బానోత్ శంకర్‌నాయక్ అన్నారు. బుధవారం మండలంలోని హజారియాతండా,విఎస్ లక్ష్మిపురం, జంగిలిగొండ, కేవులతండా గ్రామాలలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గత పదేళ్లలో జరిగిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను గడపగడపకు వెళ్లి ప్రజలకు వివరించాలన్నారు. ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు సమన్వయంతో ముందుకుసాగాలని సూచించారు. ఇప్పటికే బిఆర్ఎసన పార్టీ మ్యానిఫెస్టో చూసిన ప్రతిపక్షాలకు మైండ్ బ్లాక్అయిందని అన్నారు. అందరి సంక్షేమమే కేసిఆర్ లక్ష్యం అని కాంగ్రెస్, బిజెపి పార్టీలను నమ్మి ప్రజలుమోసపోవద్దన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రజాప్రతినిధులు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, సర్పంచ్‌లు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

# కొండా సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరికలు

ప్రభాతవార్త ప్రతినిధి- వరంగల్ :

వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని బిఆర్ఎస్ పార్టీ 41వ డివిజన్ సీనియర్ నాయకుడు మహమ్మద్ సలావుద్దీన్, పలువురు బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు కొండా దంపతుల సమక్షంలో కాగ్రెస్ పార్టీలో చేరారు. మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించడం జరిగింది. అనంతరం కొండా మురళీధర్ రావు మాట్లాడుతూ తమ కుటుంబాన్ని నమ్మి వచ్చిన ప్రతి వ్యక్తిని కంటికి రెప్పలాగ కాపాడుకుంటామని అన్నారు. ప్రతి ఒక్కరు శక్తి వంచన లేకుండా పార్టీ కోసం కష్ట పడి తూర్పులో కాంగ్రెస్ జెండా ఏగురవేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో తూర్పు కొంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలి

ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:



కార్యకర్తలు సమన్వయంతో పనిచేసి బిఆర్ఎస్ పార్టీ జెండాను ఎగురవేయాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. బుధవారం మండలంలోని మహబూబ్‌నగర్, గణేష్‌కుంటతండా, రాగన్నగూడెం, సన్నూరు, వెంకటేశ్వరపల్లి బాలునాయక్‌తండా, బాలాజీతండా, గ్రామాల బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులతో పర్వతగిరిలోని ఆయన నివాసంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాభోయే ఎన్నికలలో సమన్వయంతో కలిపి పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల ఎన్నికల ఇంచార్జి గుడిపూడి గోపాల్‌రావు, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు మునావత్ నర్సింహానాయక్, మండల అభివృద్ధి కమిటీ చైర్మన్ బిల్లా సుధీర్‌రెడ్డి, జిల్లా మహిళా నాయకురాలు వనజరాణి, సర్పంచ్‌లు గాదె హేమలత రవీందర్‌రెడ్డి, మునవత్‌సుజాత నర్సింహానాయక్, రెంటాల గోవర్ధన్‌రెడ్డి, నలమాస సారయ్య, భూక్య జగన్‌నాయక్, వివిధ గ్రామాల సర్పంచ్‌లు తదితరులు పాల్గొన్నారు.

# మండలాన్ని సస్యశ్యామలం చేస్తా

మొదటి పేజీ తరువాయి :



కన్నాయిగూడెం మండలంలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే సీతక్క ప్రచారంలో పాల్గొన్నారు. ప్రజలను ఉద్దేశించి ఆమె మాట్లాడుతూ..మండలానికి గోదావరి ద్వారా సాగునీరు అందించి రెండుపంటలే పండే విధంగా చర్యలు తీసుకుంటామని మండలాన్ని సస్యశ్యామలం చేస్తమని ములుగు ఎమ్మెల్యే సీతక్క అన్నారు. మంగళవారం సీతక్క కన్నాయిగూడెం మండలంలో వివిధ గ్రామాల్లో పర్యటించి గ్రామాల్లో పర్యటించి హస్తం గుర్తుకే ఓటేయ్యాలని ప్రజలకు సూచించారు. భూపతిపూర్, గూరేవుల, ముప్పనపల్లి గ్రామాల బిఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. అలాగే కన్నాయిగూడెం మండల కేంద్రంలో కన్నాయిగూడెం కాంగ్రెస్ పార్టీ మండల కార్యాలయాన్ని సీతక్క చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అప్సరపాషా, మండల ఇంచార్జి జాడి రాంబాబు, జిల్లా నాయకుడు కటకం మల్లయ్య, అబ్బు రమేష్, తాటి రాజబాబు, బొల్లె భాస్కర్, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పగటి కలలు కంటుంది

**పరకాలలో బీఆర్ఎస్‌కు ప్రజల సంపూర్ణ మద్దతు**

**-బీఆర్ఎస్ అభ్యర్థి ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి**

నడికూడ,ప్రభాతవార్త:

బీఆర్ఎస్‌కు కంచుకోట పరకాల అని 60 ఏండ్లు అందకారంలో ఉంచిన కాంగ్రెస్ పార్టీ ఇపుడే అధికారంలోకి వచ్చినట్టు పగటి కలలు కంటుందని పరకాల బీఆర్ఎస్ అభ్యర్తి ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు.బీఆర్ఎస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి,సంక్షేమ పథకాలు నచ్చి ప్రజలు బీఆర్ఎస్‌కు సంపూర్ణ మద్దతు తెలుపుతున్నారని అన్నారు.నడికూడ మండలంలోని కంఠాత్మకూర్ గ్రామంలో అంబేద్కర్ యువజన సంఘం యువత, వెంకటేశ్వర్లపల్లి గ్రామం నుండి పలువురు ఎమ్మెల్యే అభ్యర్థి చల్లా ధర్మారెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి మాట్లాడుతూ సీఎం కేసీఆర్



అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా పరిపాలన కొనసాగిస్తున్నారని దళితులు జీవితాల్లో వెలుగులు నింపాలనే సంకల్పంతో దేశంలో ఎక్కగా లేని విదంగా దళితబందు పథకాన్ని ప్రవేశపెట్టారని అన్నారు.రాష్ట్ర ప్రయోజనాలు ,ప్రజా సంక్షేమం కోసం సీఎం కేసీఆర్ అహర్నిశలు కృషి చేస్తున్నారన్నారు.ప్రజలు వాస్తవ పరిస్తితులు గమనిస్తున్నారని మోసపూరిత నాయలకుల మాటలు వినే పరిస్తితుల్లో ప్రజలు లేరని అన్నారు.పార్టీ కోసం పని చేసే ప్రతి కార్యకర్తకు పార్టీ అండగా ఉంటుందని అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిదులు, బీఆర్ఎస్ నాయకులు,యూత్ నాయకులు పాల్గొన్నారు.